


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 30 | శుక్రవారం 30 - 01 -2026 | పేజీలు : 12 | వెల-3


## భక్తులతో జన సంద్రంగా మారిన జంపన్న వాగు

### వాగులో భక్తుల పుణ్య స్నానాలు



2లో



## దేశ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయాలు

### ఐరోపా సమాఖ్యతో ఒప్పందంపై మోదీ రాష్ట్రపతి ప్రసంగం ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించదని వ్యాఖ్య

2లో

పార్లమెంటు సమావేశాలు బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. గురువారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా మీడియాతో ప్రధాని మోదీ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రధాని మోదీ పార్లమెంట్

## మున్సిపల్ ఎన్నికలతో బిజీగా ఉన్నా ఇకముందు విచారణకు సహకరిస్తా

నోటీసులను ఎర్రవల్లికి పంపించండి

విచారణ కూడా ఇక్కడే చేపట్టాలి

సిట్ నోటీసులకు కెసిఆర్ సమాధానం

2లో

# నేటి విచారణకు రాలేను



సిట్ నోటీసులపై తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు స్పందించారు. ఈ మేరకు గురువారం సిట్ అధికారులకు ఆయన లేఖ రాశారు. నేటి విచారణకు హాజరు కాలేనని ఆ లేఖలో కేసీఆర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు. ఆ లేఖలో కేసీఆర్ ఇంకా ఏమన్నారంటే.. 'మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో బిజీగా ఉన్నాను. నామినేషన్ల దాఖలుకు రేపే ఆఖరి రోజు. పలువురు అభ్యర్థులకు బీఫాంలు ఇవ్వాల్సి ఉంది. మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతా' అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని సిట్ ఇచ్చిన నోటీసులకు కేసీఆర్ స్పందించారు.

## ఎవరి కోసం మళ్లీ పాదయాత్ర



గతంలో అధికారం ఇస్తే ఏం చేశావు

రుషికొండను బోడిగుండు చేశావు

మద్య నిషేధం పేరుతో ఏరులై పారించావ్

వైఎస్ జగన్ పాదయాత్ర ప్రకటనపై మండిపడ్డ షర్మిల

2లో



## అశ్రునయనాల మధ్య అజిత్ అంత్యక్రియలు

ప్రభుత్వ లాంఛనాలతో దివంగత నేతకు వీడ్కోలు

కేంద్రహోంమంత్రి అమిత్ షా తదితరుల నివాళి



2లో



2లో

## జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి

పార్లమెంట్ ముందుకు ఆర్థిక సర్వే

ఉభయ సభల్లో ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్

## ఖర్గే, రాహుల్‌తో థరూర్ భేటీ

### కేరళ అసెంబ్లీ ఎన్నికలపై నేతల చర్చ



కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ గురువారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీలతో సమావేశమయ్యారు. బుధవారం పార్లమెంటులో ఖర్గే కార్యాలయంలో కొన్ని గంటలపాటు ఈ సమావేశం జరిగింది. గతవారం కేరళలో జరిగిన కీలక సమావేశానికి థరూర్ హాజరుకాలేదు. దీంతో శశిథరూర్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారని ఊహాగానాలు వినిపించాయి. ఈ తరుణంలో ఖర్గేతో, రాహుల్‌తో శశిథరూర్ సమావేశం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశం అనంతరం థరూర్ మీడియాతో మాట్లాడుతూ.. ' మా ఇద్దరి నాయకులతో మాట్లాడాను. మా చర్చలు సానుకూలంగా జరిగాయి. అంతా బాగానే ఉంది. మేము కలిసి నడుస్తాము. ఇంకేం చెప్పగలను. నేను ఎప్పుడూ పార్టీ కోసం ప్రచారం చేశాను. నేను వ్యక్తిగతంగా ఎక్కడా ప్రచారం చేయలేదు' అని అన్నారు. మీరు ఎన్నికల్లో పోటీ చేస్తారా? సిఎం పదవి గురించి ఈ సమావేశంలో చర్చించారా అని మీడియా అడిగిన ప్రశ్నకు..

2లో

## మేడారం జాతర గిరిజనుల మహాకుంభమేళా



దేశంలోనే అతి పెద్ద గిరిజనుల పండగ

కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం కిషన్‌రెడ్డితో కలసి గద్దెల వద్ద మంత్రుల ప్రత్యేక పూజలు

2లో

## పర్యాటకంగా రాష్ట్రం అభివృద్ధి



### అనకాపల్లి ఉత్సవ్ ఏర్పాట్లు పరిశీలించిన అనిత

రాష్ట్ర పర్యాటక రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. గురువారం అనకాపల్లి జిల్లాలో అనిత పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనకాపల్లి ఉత్సవ్ నేపథ్యంలో ముత్యాలమ్మపాలెం తీరంలో..

2లో

## నేటి నుంచి గుంటూరు, కుప్పంలో సీఎం పర్యటన

### కుప్పంలో 3 రోజులపాటు కార్యక్రమాలు



సీఎం చంద్రబాబు రేపటి నుంచి గుంటూరు, కుప్పంలో పర్యటించనున్నారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మాతాశిశు ఆరోగ్య కేంద్ర భవనాన్ని సీఎం శుక్రవారం ప్రారంభిస్తారు. గుంటూరు మెడికల్ కాలేజీ అల్యూమిని ఆఫ్ నార్త్ అమెరికా(జింకానా) పేరుతో ఈ కాలేజీ పూర్వ విద్యార్థులు రూ.100 కోట్ల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఆదివారం సాయంత్రం వరకు కుప్పంలో సుమారు రూ.690 కోట్ల విలువైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటారు. తొలి రోజు.. రూ.3కోట్లతో నిర్మించిన అగస్త్య విద్యాచల్ అకాడమీని ప్రారంభిస్తారు. రూ.10 కోట్లతో నిర్మించనున్న లెర్నర్స్ అకామిడేషన్ ఫెసిలిటీ సెంటర్‌ను, రూ.2కోట్లతో చేపట్టే ఓబరాయ్ విజిటర్స్ సెంటర్‌కు శంకుస్థాపన చేస్తారు. రెండోరోజు.. 5,555 ఈ సైకిళ్ల పంపిణీలో పాల్గొంటారు. అనంతరం 7 కొత్త పరిశ్రమలతో ఎంవోయూలు కుదుర్చుకునే కార్యక్రమంలో పాల్గొంటారు. వీటి ద్వారా రూ.675.24 కోట్ల పెట్టుబడులు, 12వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. కుప్పం నియోజకవర్గాన్ని నెట్ జీరోగా మార్చే ప్రణాళికను ప్రారంభించడంతోపాటు సుర్బానా జురాంగ్ రూపొందించిన కుప్పం మాస్టర్ ప్లాన్, మోడల్ బస్‌స్టాండ్ డిజైన్లను సీఎం సమీక్షిస్తారు. చివరి రోజైన ఆదివారం..

## 'జూ'లలో జీవ వైవిధ్యం



వన్యప్రాణుల సంరక్షణలో కార్పొరేట్లు భాగస్వామ్యం కావాలి

విశాఖ జూను సందర్శించిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

జూలోని రెండు జిరాఫీలను దత్తత తీసుకున్న పవన్

2లో

## సల్లంగ చూసేందుకు సమ్మక్క వచ్చె!

చిలుకలగుట్ట నుంచి గద్దెలపైకి చేరుకున్న వనదేవత



తన భక్తుల మీద వరములు చిలకరించేందుకు చిలుకలగుట్ట నుంచి కదిలివచ్చింది సమ్మక్క తల్లి! తనను నమ్ముకున్న భక్తులకు కష్టాల చీకట్లను తరమికొట్టి, వారిని సల్లంగ చూసేందుకు చల్లని పున్నమి వెన్నెల కాంతుల నడుమ మేడారం గద్దెపై ఆసీనురాలైంది.

2లో



# అశ్రునయనాల మధ్య అజిత్ అంత్యక్రియలు



అశ్రునయనాల మధ్య దివంగత మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్యక్రియలు ముగిశాయి. గురువారం ఉదయం పుణెలోని బారామతి సమీపంలోగల విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలను నిర్వహించారు. పవార్ పెద్దకుమారుడు అంత్యక్రియలను నిర్వహించారు. అంతకముందు.. కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ చీఫ్ నితిన్ నబిన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ శ్రద్ధాంజలి ఘటించారు. తమ అభిమాన నేతకు తుది వీడ్కోలు పలికేందుకు ప్రతిష్ఠాన్ మైదానానికి ప్రజలు పోటెత్తడంతో ఆ ప్రాంతం జనసంద్రాన్ని తలపించింది. ప్రభుత్వ లాంఛనాల నడుమ తండ్రి చితికి ఆయన కుమారుడు నిప్పంటించారు. అజిత్ పవార్‌కు తుది వీడ్కోలు పలుకుతూ ఆయన భార్య సునేత్ర, ఇతర కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమయ్యారు. అజిత్ పవార్‌ను కోల్పోయినందుకు పార్టీ నేతలు, అభిమానులు శోకసంద్రంలో మునిగిపోయారు. బుధవారం ఉద్యం విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ నేత అజిత్ పవార్ అంత్యక్రియలు బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌లో ప్రభుత్వ లాంఛనాలతో చేపట్టారు. గురువారం ఉదయం ప్రారంభమైన అంతిమ యాత్రలో వేల మంది అభిమానులు పాల్గొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఎపి మంత్రి నారా లోకేష్ సహా చాలా మంది ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.బారామతి విమానాశ్రయం దగ్గర జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ (66) మరణించారు. ఈ దుర్ఘటనలో మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. అజిత్ పవార్ మృతదేహాన్ని మంగళవారం రాత్రి పుణ్యశ్లోక అహిల్యాదేవి ఆస్పత్రి నుంచి.. కాటేవాడిలోని ఇంటికి తరలించారు. ఉదయం 9 గంటలకు విద్యా ప్రతిష్ఠాన్ క్యాంపస్ నుంచి అంతిమ యాత్ర మొదలైంది. పూలతో అలంకరించిన రథంలో మృతదేహాన్ని తీసుకెళ్లారు. నగరంలోని ప్రధాన రోడ్ల గుండా ఈ యాత్ర సాగింది. 'అజిత్ దాదా అమర్ రహే' అంటూ అభిమానులు నినాదాలు చేశారు. తర్వాత భౌతికదేహాన్ని విద్యా ప్రతిష్ఠాన్ గ్రౌండ్‌కు చేర్చారు. అక్కడ రాష్ట్ర లాంఛనాలతో అంతిమ సంస్కారాలు జరిగాయి. అజిత్ పవార్ కుమారులు చివరి క్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, శరద్ పవార్, సుప్రియా సూలే సహా అన్ని పార్టీల నేతలూ పాల్గొన్నారు. అజిత్ పవార్ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోడి, ఇతర ప్రముఖులు సంతాపం ప్రకటించారు. మరోవైపు విమాన ప్రమాదంపై డీజీసీఏ, ఏఏఐబీ దర్యాప్తు మొదలైంది. బ్లాక్‌బాక్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దట్టమైన పొగమంచు, విజిబులిటీ తక్కువగా ఉండటమే ప్రమాదానికి కారణమని ప్రాథమిక సమాచారం. ఐతే.. దర్యాప్తు తర్వాత పూర్తి నివేదిక వస్తుంది. అందులో ఏం చెబుతారన్నది తేలాల్సిన అంశం. అజిత్ పవార్ మరణంతో మహారాష్ట్రలో మూడు రోజుల రాష్ట్ర సంతాప దినాలు ప్రకటించారు. ఆయనది ప్రమాద మరణమా, లేక కుట్ర పూరిత హత్యా అనే సందేహాలు ఉన్నాయి. అయితే ఈ అనుమానాలను శరద్ పవార్ తోసిపుచ్చారు.



## ఖర్గే, రాహుల్‌తో థరూర్ భేటీ

'ఈ విషయంపై మేము మాట్లాడుకోలేదు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేయడానికి నాకు ఇష్టం లేదు. ప్రస్తుతానికి నేను ఎంపిని. తిరువనంతపురం నుండి నా ఓటర్ల విశ్వాసం నాకు ఉంది. పార్లమెంటులో వారి ప్రయోజనాలను నేను చూసుకోవాలి. అది నా పని' అని ఆయన అన్నారు. ఈరోజు ఖర్గేతో, రాహుల్‌గాంధీతో చర్చలు సజావుగా సాగినందుకు వారికి శశిథరూర్ కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి విచారణకు రాలేను

సిట్ నోటీసులకు కేసీఆర్ ప్రత్యుత్తరం పంపారు. శుక్రవారం విచారణ రాలేనని పోలీసులకు తెలిపారు. తనను ఎర్రవల్లిలో విచారణ చేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లకు రేపే చివరి తేదీ అయినందున విచారణకు రాలేనని వివరించారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తిగా సహకరిస్తానని కేసీఆర్ వెల్లడించారు. 160 సీఆర్‌పీసీ కింద విచారణను ఒకే ప్రాంతంలో చేయాలన్న నిబంధనలు లేవని పేర్కొన్నారు. భవిష్యత్తులో నోటీసులన్నింటిని ఎర్రవల్లికే పంపాలని ప్రత్యుత్తరంలో కేసీఆర్ కోరారు. సిట్ అధికారులు గురువారం తనకు నోటీసులు జారీ చేయడంపై కేసీఆర్ సానుకూలంగా స్పందించారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు నందినగర్‌లోని నివాసంలో అందుబాటులో ఉండాలని వారు కోరారు. అయితే.. మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు శుక్రవారమే ఆఖరు తేదీ కావడంతో.. అభ్యర్థులను ఖరారు చేయడంతో తాను బిజీగా ఉన్నానని విచారణను మరోరోజు జరపాల్సిందిగా కేసీఆర్ పోలీసులకు తెలిపారు. జూబ్లిహిల్స్ ఏసీపీ పి.వెంకటగిరికి శుక్రవారం తాను హాజరు కాలేకపోవడానికి గల కారణాలను వివరిస్తూ రెండు పేజీల లేఖ రాశారు. సెక్షన్ 160 సీఆర్పీసీ ప్రకారం మరో రోజున తనను ఎర్రవల్లిలోని నివాసంలో విచారించాలి. అంతేకాదు ఈ సెక్షన్‌లోని నిబంధనల మేరకు నాకు మీరు ముందస్తు నోటీసులు పంపించి ఆ తర్వాతే విచారించాలి. మరో విషయం 65 ఏళ్లు పైబడిన పురుషులను వారు విచారణ కోసం పోలీస్ స్టేషన్ వెళ్లనవసరం లేదు. పోలీసులే వారి ఇంటివద్దకు వెళ్లి విచారణ చేపట్టాలి. ఇకపై నాకు పంపాల్సిన నోటీసులను నేను నివసిస్తున్న ప్రాంతానికి అంటే.. ఎర్రవల్లికే పంపాలి. మాజీ ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా, బాధ్యతగల పౌరుడిగా సిట్ విచారణకు పూర్తిగా సహకరిస్తాను అని కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు.

## మేడారం జాతర గిరిజనుల మహాకుంభమేళా

మేడారం సమ్మక్క-సారక్క జాతర సందర్భంగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రత్యేకంగా గద్దెలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆలయ ప్రధాన ద్వారం వద్ద కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం పలికారు. గిరిజన సంప్రదాయ డోలు,డప్పుల నడుమ ఆలయంలోకి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించారు. తదనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం మాట్లాడుతూ, సమ్మక్కసారక్క జాతర దేశంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఇది గిరిజనుల మహాకుంభంగా నిలుస్తోంది. సుమారు 20 ఏళ్ల క్రితం నేను ఇక్కడికి వచ్చాను. ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు మళ్లీ ఈ పవిత్ర జాతరకు రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు అందిస్తోందని తెలిపారు. జాతర నిర్వహణకు సహకరిస్తూనే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు పాత మిత్రులని, పార్లమెంటులో కలిసి పనిచేసిన అనుభవం ఉందని గుర్తు చేశారు. గిరిజన సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ధర్తీ ఆబా గిరిజన గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద 1 లక్ష కోట్లుపీఎం జన్-మన్ యోజన కింద 24,000 కోట్లు, తెలంగాణకు 23 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో గిరిజన వ్యవహారాల ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటై, తొలి క్యాబినెట్ మంత్రిగా తాను బాధ్యతలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. భగవాన్ బిర్సా ముండా వంటి గిరిజన వీరుల త్యాగాలను దేశం గౌరవిస్తోందని అన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ జాతర గిరిజన ప్రజల అతిపెద్ద పండుగ. నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు ఇక్కడికి వస్తారని తెలిపారు. జాతర ఏర్పాట్లలో భాగస్వాములైన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ములుగు, లక్నవరం, మేడవరం, తాడ్వాయి, బొగత జలపాతం ప్రాంతాల పర్యాటక అభివృద్ధికి 80 కోట్లు, రామప్ప దేవాలయ అభివృద్ధికి 140 కోట్లు, ఈ ఏడాది జాతర నిర్వహణకు 3.70 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సమ్మక్క-సారక్క పేరుతో 890 కోట్లతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కానుందని, పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. త్వరలో ప్రధాని చేతుల మీదుగా ప్రారంబించు కుంటామని వెల్లడించారు. లక్షలాది మంది వచ్చే ఈ మహాజాతరలో భక్తులకు కనీస వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ, అంకితభావంతో పనిచేస్తున్న అధికారులు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

## 'జూ'లలో జీవ వైవిధ్యం

జీవ వైవిధ్యాన్ని కాపాడడంలో జంతు ప్రదర్శన శాలలు కీలకపాత్ర పోషిస్తాయని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు. గురువారం ఆయన నగరంలోని జంతుప్రదర్శశాలను సందర్శించారు. ఏనుగులు, ఎలుగుబంట్లు, పులులు, సింహాల ఎన్‌క్లోజర్ల వద్దకు వెళ్లి వాటి పేర్లు, ఆహార అలవాట్లు అడిగి తెలుసుకున్నారు. జిరాఫీలకు అరటిపండ్లు, రావి ఆకులు తినిపించారు. తన తల్లి అంజనాదేవి జన్మదినం సందర్భంగా రెండు జిరాఫీలను దత్తత తీసుకుంటున్నట్లు పవన్ ప్రకటించారు. సంవత్సరంపాటు వాటి ఖర్చు, సంరక్షణ బాధ్యత తీసుకుంటున్నట్టు చెప్పారు. 650 ఎకరాల్లో గల విశాఖ జూలో వందలాది వన్యప్రాణులు, పక్షులు జీవిస్తున్నాయని, వాటి సంరక్షణలో కార్పొరేట్ సంస్థలు భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. తమకు నచ్చిన జంతువును ఎంచుకుని, వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. తొలుత ఆయన సీతాకోక చిలుకల పార్కును సందర్శించారు. టైగర్ రకానికి చెందిన సీతాకోక చిలుక తనచేతిపై వాలగా సున్నితంగా పట్టుకుని పూలమొక్కలపై విడిచిపెట్టారు. అనంతరం నీటి ఏనుగులను పరిశీలించారు. వాటికి ఇచ్చే ఆహారం, సంరక్షణకు తీసుకునే జాగ్రత్తల గురించి అడిగి తెలుసుకున్నారు. జూలో నూతనంగా ఎలుగుబంట్ల కోసం ఏర్పాటుచేసిన ఎన్‌క్లోజర్‌ను పవన్‌కల్యాణ్ ప్రారంభించారు. ఏనుగుల వద్దకు వెళ్లి వాటికి ఆహారాన్ని అందించారు. అనంతరం కంబాలకొండ ఎకోపార్కును సందర్శించారు. అక్కడ 50 ఎకరాల్లో ఏర్పాటు చేసిన నగర వనాలను ప్రారంభించారు. ఎకోపార్కులోని శాంతివనంలో మహాగణి మొక్కలు నాటారు. పీసీసీఎఫ్ పీవీ చలపతిరావు, ఏపీసీసీఎఫ్ శాంతిప్రియ పాండే, ఫారెస్ట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ జ్యోతి, జేసీ విద్యాధరి పాల్గొన్నారు.

## సల్లంగ చూసేందుకు సమ్మక్క వచ్చె!

ఈ అపూర్వ ఘట్టాన్ని వీక్షించిన భక్త జనులు ఆనందపారవశ్యంతో 'జై సమ్మక్క.. జైజై సమ్మక్క' అంటూ జయజయధ్వానాలు చేశారు. ఇలా రెండోరోజైన గురువారం మేడారంలో అత్యంత కీలక ఘట్టం పూర్తవ్వడంతో మహాజాతర పతాకస్థాయికి చేరింది. డోలూ సన్నాయి వాయిద్యాలు, శివసత్తుల పూనకాల నడుమ సరిగ్గా రాత్రి 9:47 గంటలకు సమ్మక్క గద్దెపైకి చేరుకుంది. సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు బుధవారమే గద్దెలపైకి చేరుకున్నారు. సమ్మక్క రాకతో నలుగురు దేవతలు ప్రభుత్వం ఆధునికీకరించిన గద్దెలపై కొలువుదీరడంతో జాతర పరిపూర్ణతను సంతరించుకుంది. సమ్మక్కను గద్దెపైకి చేర్చే కార్యక్రమంలో గిరిజన పూజారులు తెల్లవారుజాము నుంచే నిమగ్నమయ్యారు. తెలతెలవారుతుండగానే మేడారంలోని సమ్మక్క గుడికి చేరుకొని ప్రాంగణాన్ని శుభ్రం చేశారు. పేడతో చక్కగా అలికి.. తోరణాలు కట్టి.. ముగ్గులు వేశారు. అడవికి వెళ్లి వనాన్ని తీసుకొచ్చారు. ఉదయం 9 గంటలకు డప్పుచప్పుళ్ల మధ్య వనాన్ని తీసుకొస్తుండగా సమ్మక్క గుడి సమీపంలో బొడ్రాయి వద్ద మహిళలు నీళ్ల బిందెలతో ఎదురొచ్చి పూజారుల కాళ్లు కడిగారు. మంగళహారతులు పట్టారు. వనం తీసుకువచ్చే కార్యక్రమంలో మంత్రి సీతక్క పాల్గొన్నారు. మధ్యాహ్నం పూజారి సిద్దబోయిన మునేందర్ ఇంట్లో ఆడేరాలను (పసిడి కుండలు) సిద్ధం చేశారు. డోలు వాయిద్యాల మధ్య వాటిని సమ్మక్క గుడికి తరలించారు. గుడిలో తల్లికి సంబంధించిన మిగతా పూజా సామగ్రిని శుద్ధి చేశారు. పూజల అనంతరం మేకలు, కోళ్లను బలిచ్చారు. అనంతరం సాయంత్రం ఐదింటికి ప్రధాన పూజారి అయిన కొక్కెర కృష్ణయ్య, మరో ఆరుగురు పూజారులు మాల్యాల సత్యం, సిద్దబోయిన మునీందర్, సిద్దబోయిన బొక్కన్న, కొమ్ము స్వామి, కొమ్ము జనార్దన్.. చిలుకల గుట్టకు బయలుదేరారు. గుట్టపైకి కొంత దూరం వెళ్లాక ప్రధాన పూజారి మిగతా వారు ఆగిపోగా.. కృష్ణయ్య ఒక్కరే గుట్ట పైభాగాన తల్లి స్థావరం వద్దకు వెళ్లారు. అక్కడ సుమారు రెండు, మూడు గంటల పాటు ఆయన రహస్య పూజలు నిర్వహించారు. ఆ తర్వాత తల్లి రూపమైన కుంకుమ భరిణను తీసుకొని బయలుదేరారు. మార్గమధ్యలో వేచివున్న మిగతా పూజారులతో కలిసి కిందకు బయలుదేరారు. మంత్రులు సీతక్క, పొంగులేటి, అడ్లూరి లక్ష్మణ్, ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర, ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్‌తో పాటు వేలసంఖ్యలో భక్తులు ఎదురుచూస్తుండగా భరిణ రూపంలో ఉన్న సమక్కతో పూజారులు వచ్చారు. సమ్మక్కతల్లి రాకను పురస్కరించుకొని, ఆ తల్లికి గౌరవ సూచకంగా ములుగు ఎస్పీ సుధీర్ ఏకే 47తో గాల్లోకి నాలుగు రౌండ్లు పేల్చి వందనం సమర్పించారు. అనంతరం చిలుకల గుట్ట ప్రధాన ద్వారం వద్ద మరోదఫా మూడు రౌండ్లు గాల్లోకి పేల్చి తల్లి వస్తున్నట్టుగా భక్తులకు సంకేతాలు పంపారు. సమ్మక్కను పూజారులు మార్గమధ్యలో మేడారంలోని ఆమె గుడికి తీసుకువెళ్లారు. అక్కడ ఆదివాసీ సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత సమ్మక్కను అక్కడి నుంచి తరలివస్తుండగా తల్లిని దర్శించుకునేందుకు దారి పొడవునా వేలాది మంది భక్తులు బారులు తీరి నిల్చున్నారు. పూజారులతో పాటు గద్దెల వరకు వెంటనడిచారు. సమ్మక్క రాక సందర్భంగా శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. తల్లి నామస్మరణతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. పూజారులు తల్లిని గద్దెపై ప్రతిష్టించే సమయంలో భక్తుల దర్శనాలను కొద్దిసేపు నిలిపివేశారు. కరెంట్ సరఫరాను కూడా బంద్ చేశారు. సమ్మక్కను గద్దెపై నిలిపిన తర్వాత పది నిముషాల పాటు రహస్య పూజలు నిర్వహించి వెనుదిరిగిన తర్వాత తల్లి దర్శనానికి అనుమతిచ్చారు.



## దేశ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయాలు

వద్ద మీడియాతో మాట్లాడారు. దేశ అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఏ నిర్ణయమైనా తీసుకుంటుందని అన్నారు. ప్రజల అభివృద్ధి సౌభాగ్యాలే లక్ష్యంగా పథకాలు, నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఆధునిక సాంకేతికతలో మార్పులకు అనుగుణంగా తామూ మారతామని చెప్పారు. అయితే, ప్రజలకు మేలు చేకూర్చే విధంగా తమ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటూ సాంకేతికతను జోడించి ముందుకు సాగుతామని అన్నారు. ప్రజల స్థానాన్ని సాంకేతికత భర్తీ చేయజాలదని కూడా ప్రధాని స్పష్టం చేశారు. ÷ాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించిందని అన్నారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణమని చెప్పారు. ఇక ఈయూతో వాణిజ్య ఒప్పందంతో కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ప్రధాని తెలిపారు. ఈ ఒప్పందం నుంచి భారత పారిశ్రామిక వర్గాలు లబ్దిపొందాలని సూచించారు. నాణ్యమైన ఉత్పత్తులను ఈయూ దేశాలకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఐరోపా సమాఖ్యతో కుదిరిన స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించారు. అది శుభసూచికమన్నారు. రీఫార్మ్-పెర్ఫామ్- ట్రాన్స్‌ఫామ్ అంటూ బ్జడెట్ టోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం భారత్ రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌లో ముందుకెళ్తోందని, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోందని చెప్పారు. అలాగే సాంకేతికత మనుషులకు ప్రత్యామ్నాయం కాదని మోదీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించింది. ప్రపంచానికి భారత్ ఆశాకిరణం. అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా భారత్ దూసుకెళ్తోంది. వికసిత్ భారత్ కోసం ఎంపీలు కృషి చేయాలి. పెండింగ్ సమస్యలకు పరిష్కారాలు లభిస్తుండటంతో భారత్‌ను సుస్థిరదేశంగా ప్రపంచం చూస్తోంది. ట్రేడ్‌డీల్‌తో కొత్త మార్కెట్ అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. వాటినుంచి తయారీదారులు లబ్ది పొందాలని కోరుతున్నాను. ఈయూలోని 27 దేశాలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని పేర్కొన్నారు. మనం టెక్నాలజీతో పోటీపడతాం. దానిని అందిపుచ్చుకుంటాం. దాని సామర్థ్యాన్ని అంగీకరిస్తాం. అయితే అది మనుషులను భర్తీ చేయలేదని అన్నారు.

## పర్యాటకంగా రాష్ట్రం అభివృద్ధి

విద్యుత్ దీపాలు, బీచ్ స్పోర్ట్స్, వాటర్ స్పోర్ట్స్, లైవ్ బ్యాండ్, ఫుడ్ స్టాల్స్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హా ఉన్నారు. అనకాపల్లి ఉత్సవ్‌ను ఈనెల 30, 31 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహిం చేందుకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయని హోం మంత్రి తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల ఆధ్వర్యంలో ఏపీలో పర్యాటక శాఖ అభివృద్ధి చెందుతోందని చెప్పుకొచ్చారు. గతంలోనూ విశాఖపట్నం ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించామని ఆమె గుర్తు చేశారు. మళ్లీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక కళాకారులకు ఈ ఉత్సవాల్లో అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని హోం మంత్రి తెలిపారు. ఈ మేరకు ముత్యాలమ్మపాలెం తీరంలో అనేక కార్యక్రమాలు జరగనున్నాయని తెలిపారు. కొండకర్లలోనూ వివిధ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని వివరించారు. అనకాపల్లిలో ఫ్లవర్ షో, క్రాకర్స్ షో, సంగీత విభావరి సహా కార్నివాల్‌నూ ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. గజ ఈతగాళ్లను కూడా తీరంలో సిద్ధంగా ఉంచుతున్నామన్నారు.

## ఎవరి కోసం మళ్లీ పాదయాత్ర

జగన్ పాదయాత్ర ఇప్పుడు ఎందుకు... అధికారం కోసమే కదా అని కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. అధికారం ఇస్తే.. జగన్ ఏం చేశారని ప్రశ్నించారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర ప్రకటనపై వైఎస్ షర్మిల స్పందించారు. వైఎస్సార్ జలయజ్ఞం పేరుతో చేపట్టిన ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదని నిలదీశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన జగన్... ఆ తర్వాత వాటిని ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మాట్లాడారు. మద్యం మాఫీ అన్న వ్యక్తి... మద్యాన్ని ఏరులై పారించి, నకిలీ మద్యంతో రూ.కోట్లు గడించారని వైఎస్ షర్మిల ఎద్దేవా చేశారు. 'రిషికొండ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత బోడి గుండు అయ్యింది. జగన్‌కు అధికారం ఇస్తే.. ప్రజలకు ఏం చేశారు. ప్రజల్లో ఉన్నారా, కనీసం వారి నాయకులకు కూడా అపాయింట్‌మెంట్ ఇచ్చారా..?. సీఎంగా అసలు జనాల్లోకి ఆయన ఎప్పుడు వచ్చారు. ఎన్నికలకు ముందు సిద్ధం సభలతో హడావుడి చేశారు. ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వస్తే జగన్ ఏం చేద్దామని అనుకుంటున్నారు. ఒక మనిషి నిజమైన నైజం తెలియాలంటే.. ఆయనకు అధికారం ఇచ్చి చూడండి అని అబ్రహం లింకన్ అన్నారు. అధికారంలో ఉన్న జగన్ పని తీరు మనమంతా చూశాం' అని వైఎస్ షర్మిల విమర్శించారు. జగన్‌కు అధికారం సూట్ కాలేదు.. ఆయన నైజం మారాలి.. ఆయనలో మార్పు రావాలని షర్మిల అన్నారు. 'జగన్‌లో స్వార్థం తగ్గి ప్రజలకు సేవ చేసే గుణం రావాలి. అప్పటి వరకు దేవుడు కరుణించడు.. ప్రజలు కూడా ఆదరించరు. 2027 జూలైలో జగన్ పాదయాత్ర చేస్తే.. ఇప్పుడు ఎందుకు ప్రకటన చేయడం. మేము ఇప్పుడు యాత్ర చేస్తున్నాం కాబట్టి ప్రకటించాం. జగన్ ఉపాధి హామీ పథకం కోసం, కూలీల కోసం యాత్ర ఎందుకు చేయడం లేదు. మంద్రేగా కోసం మేము కూలీలకు అండగా నిలిచాం. జగన్ పాదయాత్ర ఎందుకోసం, ఎవరి కోసం.. ప్రయోజనం ఏంటో చెప్పాలి' అని వైఎస్ షర్మిల ప్రశ్నల వర్షం కురిపించారు.

## జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి

దేశ ఆర్థిక గమనానికి దిక్సూచిగా నిలిచే ఆర్థిక సర్వేను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2025-26 ఆర్థికసర్వే ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. తర్వాత రాజ్యసభలో కూడా మంత్రి సర్వేను ప్రవేశపెట్టారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది.గత ఆర్థిక సంవత్సరంలో భారత్ సాధించిన అభివృద్ధి, ఎదురైన సవాళ్లు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలు తదితర కీలక విషయాలను ఆర్థిక సర్వేలో ప్రస్తావిస్తారన్న విషయం తెలిసిందే. 2026-27 ఆర్థిక సంవత్సరంలో భారత దేశ రియల్ జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి చెందే అవకాశం ఉందని ఆర్థిక సర్వే తేల్చింది. సుస్థిర దేశీయ డిమాండ్, స్థూల ఆర్థిక అంశాలు సానుకూలంగా ఉండటంతో భారత ఆర్థిక ప్రగతికి ఢోకా లేదని ఆర్థిక సర్వే తేల్చింది. ఈ సర్వే ప్రకారం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పరిస్థితి కాస్త ఆందోళనకరంగానే ఉంది. ప్రతికూల అంశాల ప్రాబల్యం కొనసాగు తోంది. ఫలితంగా ప్రపంచ ఆర్థిక ప్రగతి ఓ మోస్తరు స్థాయిలోనే కొనసాగుతుంది. స్థూలంగా చూస్తే వస్తువుల ధరలు ఈ ఏడాదిలో స్థిరంగా కొనసాగే అవకాశం ఉంది. కృత్రిమ మేధతో ఆశించిన మేర ఆర్థిక ఫలాలు అందకపోతే ఆస్తుల విలువ తరిగి ఆర్థికరంగంపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. భౌగోళిక అనిశ్చితుల కారణంగా పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరింత నెమ్మదించవచ్చు. ప్రస్తుత పరిస్థితి నిలకడగా ఉన్నా రాబోయే రోజుల్లో ప్రతికూలతలు పెరిగి పరిస్థితి వికటించే అవకాశం ఉందని కూడా ఆర్థిక సర్వే అంచనా వేసింది.అమెరికా సుంకాల భారం ఉన్నా భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు తీసిందని ఆర్థిక సర్వే తేల్చింది. సుంకాల విధింపు తరువాత జీడీపీ వృద్ధి అంచనాలు తగ్గినా వాస్తవంలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం చేపట్టిన వ్యవస్థాగత మార్పులు, విధానపరమైన నిర్ణయాల కారణంగా సుంకాల భారాన్ని భారత్ తట్టుకోగలిగిందని ఆర్థిక సర్వే అభిప్రాయపడింది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనామిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ ఇ్గ÷ర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనామిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్ తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బ్జడెట్‌కు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ.. దేశ జీడీపీ 6.8-7.2 శాతంగా ఉండొచ్చు. గతేడాదితో పోలిస్తే అంచనాలను పెంచింది. 2025-2026కు జీడీపీ అంచనాలను 7.4 శాతం నుంచి తగ్గించింది. ఇటీవల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.4? వృద్ధి రేటు నమోదుకావొచ్చని గణాంకాలు, పథకాల అమలు మంత్రిత్వశాఖ అంచనా వేసిన సంగతి తెలిసిందే. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు 4.8శాతం. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో అది 4.4 శాతంగా ఉంటుందని సర్వే అంచనా వేసింది. అంతర్జాతీయంగా అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ.. 2026-2027కు భారత్‌లో స్థిరమైన వృద్ధి నమోదవు తుందని అంచనా వేసింది.వికసిత్ భారత్‌ను సాధించడంలో వ్యవసాయరంగం కీలకపాత్ర పోషిస్తుంది. దేశీయంగా తయారీ, ఎగుమతులు ఎలక్ట్రానిక్ రంగం వృద్ధికి దోహదం చేస్తున్నాయి. ఇందులో మొబైల్ తయారీ కీలకం. పదేళ్లలో ఉత్పత్తి విలువ 30 రెట్లు పెరిగి.. రూ.18వేల కోట్ల నుంచి రూ.5.45 లక్షల కోట్లకు చేరింది. డిజిటల్ సేవల విషయంలో గ్రామాలు, పట్టణాల మధ్య అంతరం తగ్గుతోంది. ఇటీవల భారత్-ఈయూ మధ్య కుదిరిన ట్రేడ్ డీల్ గురించి ప్రస్తావించింది.

# నంద్యాల క్రీడాకారిణి పల్లవికి జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పతకం

**హర్యానాలో జరిగిన 34వ జాతీయస్థాయి పోటీలలో రజత పతక విజేత**

**సత్కరించిన నంద్యాల లయన్స్ క్లబ్.**





**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 29 ( నంది పత్రిక )** నంద్యాల కు చెందిన క్రీడాకారిణి పల్లవి హర్యానా రాష్ట్రంలోని ఫరీదాబాద్ లో ఇటీవల అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్ కు అనుబంధంగా ఉన్న పవర్ లిఫ్టింగ్ ఇండియా నిర్వహణలో జరిగిన 34వ జాతీయ క్లాసిక్ బెంచ్ ప్రెస్ చాంపియన్ షిప్ పోటీలలో జూనియర్ విభాగంలో 43 కేజీల కేటగిరీలో ద్వితీయ స్థానం సాధించి రజత పతకం అందుకుంది. ఈ సందర్భంగా నంద్యాల క్రీడా సమాఖ్య కార్యాలయంలో జరిగిన అభినందన కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ తరపున పల్లవిని ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ ఒలింపిక్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కోశాధికారి అమిదేల జనార్ధన్ శాలువా, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ పల్లవి గతంలో కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలలో పవర్ లిఫ్టింగ్ పోటీలలో ప్రతిభ కనబరచి పతకాలు సాధించిందని ఇప్పుడు మరొకసారి జాతీయస్థాయిలో బెంచ్ ప్రెస్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో విజయం సాధించడం నంద్యాలకు గర్వకారణం అన్నారు. నిరంతర సాధన ద్వారా భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు,కోశాధికారి అమిదేల జనార్ధన్, పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మహేష్ పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారిని కలిసిన బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ

**పోరుమామిళ్లలో ఉప మార్కెట్ యార్డ్ పనులు వేగవంతం చేయాలని వినతి**



**బద్వేల్ జనవరి 29 (నంది పత్రిక )**కడపలో వ్యవసాయ ఉప మార్కెటింగ్ సంచాలకురాలు లావణ్య ను బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పోరుమామిళ్లలో నిర్మాణంలో ఉన్న ఉప మార్కెట్ యార్డ్‌ను త్వరగా పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. దీనికి లావణ్య సానుకూలంగా స్పందిస్తూ, పనులు వేగవంతం చేసి ఉప మార్కెట్ యార్డ్‌ను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే పోరుమామిళ్ల కేంద్రంగా రైతు బజార్ ఏర్పాటు చేసే అవకాశాలపై సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని కూడా సుప్రజ విజ్ఞప్తి చేశారు. రైతులకు నేరుగా మార్కెటింగ్ సదుపాయం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని లావణ్య పేర్కొన్నారు. ఈ సమావేశంతో పోరుమామిళ్ల ప్రాంత రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

# రహదారి భద్రతా నియమాలను పాటించాలి

**37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో**

**భాగంగా నగరంలో వాక్‌థాన్ నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.**




**కర్నూలు నంది పత్రిక......**ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించి, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు.37వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా గురువారం స కలెక్టరేట్ ప్రాంగణం నుండి రాజ్ విహార్ వరకు నిర్వహించిన వాక్‌థాన్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, జిల్లా పోలీసు అధికారి ఎస్పీ విక్రాంత్ పాటిల్ కలిసి జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ ధరించకపోవడం వంటి నిర్లక్ష్య ధోరణులే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని అన్నారు. జాగ్రత్తలు పాటించి విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, రహదారి భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. యువత రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకుని ఇతరులకు కూడా సందేశం ఇవ్వాలని కోరారు.ఈ వాక్‌థాన్ ర్యాలీలో జిల్లా అధికారులు, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు, విద్యార్థులు, పాల్గొని రహదారి భద్రతపై నినాదాలు చేసి ప్రజల్లో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి శాంత కుమారి, ఆర్ అండ్ బి ఎస్.ఈ మహేశ్వర్ రెడ్డి, ఆర్టీవో భరత్ చావన్, కార్పొరేటర్ పద్మలత, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది, వివిధ శాఖల ఉద్యోగులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# కర్నూలు ఎంపీపై నిందలు వేయడం సబబు కాదు., (గడివేముల మండల కురువ సంఘం.)..



**నంది పత్రిక గడివేముల** కర్నూలు జిల్లా ఎంపీ బస్తీపాటి నాగరాజు పై కొంతమంది వాల్మీకులు నిందలు వేయడం సబబు కాదని గడివేముల మండలం కురువ సంఘం నాయకులు, ఉమ్మడి కర్నూలు జిల్లా కురవ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే పాపారాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి రామకృష్ణ, బిలకల గూడూరు గొర్రెల పెంపకం దారుల సహకార సంఘం జిల్లా డైరెక్టర్ యుగంధర్ ప్రసాద్, మరియు గడివేముల మండల కురువ సంఘం అధ్యక్షుడు,& బిలకల గూడూర్ ఎంపీటీసీ రామస్వామి, వైస్ ప్రెసిడెంట్ కత్తి శ్రీనివాసులు, గురువారం నాడు బిలకల గూడూరు గ్రామంలోని కురువ సంఘం మరియు గొర్రెల పెంపకం దారుల కమిటీ కార్యాలయం దగ్గర తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గూడూరు మండలం పొన్నకల్ గ్రామానికి చెందిన వాల్మీకి యువకులపై పెట్టిన ఫోక్స్ కేసు విషయంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజుకు ఎలాంటి సంబంధం లేదని గడివేముల మండల కురువ సంఘం నాయకులు గురువారం నాడు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. గూడూరు మండలం పొన్నకల్ గ్రామానికి చెందిన కురువ మైనర్ బాలికకు జరిగిన అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై చట్టం ప్రకారం పోలీసులు ఫోక్స్ కేసు నమోదు చేశారు. ఈ విషయంలో పోలీసులు తమ పని తాము చేసుకొని పోగా కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పెట్టించినట్లు కొంతమంది వాల్మీకులు చెప్పడం సమంజసం కాదని ఈ కేసు కు ఎంపీ నాగరాజు కు ఎలాంటి సంబంధం లేదని కేసును పక్కదారి పట్టించడానికి కొంతమంది వ్యక్తులు ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. పొన్నకల్ గ్రామంలో రెండు కుటుంబాల మధ్య జరిగిన గొడవలకు కర్నూలు ఎంపీ బస్తి పార్టీ నాగరాజుకు ఎలాంటి సంబంధం లేదని గడివేముల మండల కురవ సంఘం తీవ్రంగా ఖండిస్తూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా కురవ సంఘం జిల్లా కార్యవర్గ సభ్యుడు పాపారాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి రామకృష్ణ ,జిల్లా గొర్రెల పెంపకం దారుల డైరెక్టర్ యుగంధర్ ప్రసాద్, మండల కురవ సంఘం ప్రెసిడెంట్ రామస్వామి, వైస్ ప్రెసిడెంట్ కత్తి శ్రీనివాసులు ,నాయకులు ఎం.వి వెంకట శ్రీనివాసులు, కే వెంకటరాముడు, పోతురాజు వెంకటస్వామి, కే వెంకటేశ్వర్లు , పాల్గొన్నారు.

# విద్యే ఆయుధం

# పేదరికంపై పోరాటం







**విద్యా సేవకుడు ఖాసీం వల్లి**

**పేదరికం నుంచి ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా ఎదిగిన ప్రయాణం**

**పేద విద్యార్థుల భవిష్యత్తుకు వెలుగు దీపం**

**అవార్డులతో గుర్తింపు పొందిన సేవలు**

**రోజుకో అక్షరం'తో మహిళా అక్షరాస్యతకు బాట**

**కాశినాయన జనవరి 29( నంది పత్రిక)**అందరిలాగే ఓ సాధారణ ఉపాధ్యాయుడే అయినప్పటికీ తన సేవా తపనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు ఖాసీం వల్లి. "పేదరికంతో యుద్ధం చేయాలంటే బ్రహ్మాస్త్రం చదువే" అనే నమ్మకంతో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఆయన కాశీనాయన మండలంలోని బాలాయపల్లె ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా విధులు నిర్వహిస్తున్నారు. రిక్షా తొక్కే తండ్రి ఖాసిం సాహెబ్ సంపాదనతో చదువుకుని, 2008 డీఎస్సీ ద్వారా ఎంపికై 2011లో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సేవలు ప్రారంభించారు.ఉమ్మడి కడప జిల్లా రాజంపేట మండలం చెంచురాజుపల్లె పాఠశాలలో పదేళ్లపాటు పనిచేసి విద్యార్థులు, గ్రామస్తుల మన్ననలు పొందారు. అక్కడి నుంచి ముగ్గురు విద్యార్థులు నవోదయ పాఠశాలకు ఎంపిక కావడం ఆయన బోధనకు నిదర్శనం. దాతలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో పేద విద్యార్థులకు నోట్‌బుక్స్, బోధనా సామగ్రి పంపిణీ చేసి విద్యాభివృద్ధికి తోడ్పడ్డారు. పిట్టిగుంట పాఠశాలలో పని చేస్తున్న సమయంలో యూనిఫాం కుట్టించుకోలేని ఎరుకల విద్యార్థులకు తన సొంత డబ్బుతో యూనిఫాంలు కుట్టించి మానవత్వానికి మారుపేరుగా నిలిచారు. ప్రస్తుతం బాలాయపల్లె పాఠశాలలో గ్రామస్తుల సహకారంతో బడి తోట ఏర్పాటు చేసి, మొక్కలు నాటించి పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తున్నారు. జన విజ్ఞాన వేదిక సభ్యుడిగా మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ, చెకుముకి సైన్స్, టాలెంట్ టెస్టుల ద్వారా విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని తొలగించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ప్రతి వేసవి సెలవుల్లో విద్యార్థులను గ్రంథాలయానికి తీసుకువెళ్లి కథలు, పద్యాలు చెప్పిస్తూ పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెంచుతున్నారు. విజేతలకు తన సొంత ఖర్చుతో బహుమతులు అందజేస్తున్నారు.

**సాధించిన అవార్డులు** 2023 జిల్లా పౌర గ్రంథాలయ సంస్థ "బెస్ట్ టీచర్ అవార్డు" – 2024 అర్పిత ఫౌండేషన్ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ అవార్డు – 2024 ఎఫ్.ఎల్.ఎన్ శిక్షణలో కవితల పోటీలో "గోల్డ్ మెడల్"

**2025 జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపిక** ఖాసీం వల్లి మాటల్లో పేదరికం వల్ల తాను ఎన్నో ఇబ్బందులు పడ్డానని, అదే కారణంగా ఏ విద్యార్థి చదువుకు దూరం కాకూడదనే లక్ష్యంతో పనిచేస్తున్నానన్నారు. ప్రతి పేద విద్యార్థి ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

**మహిళా అక్షరాస్యతకు సేవ** ప్రస్తుతం బాలాయపల్లె పాఠశాలలో ఆయమ్మగా పనిచేస్తున్న యంబడి బాల నాగమ్మకు "రోజుకో అక్షరం" నినాదంతో అక్షర జ్ఞానం కలిగిస్తున్నారు. ఒక మహిళ విద్యావంతురాలైతే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందనే నమ్మకంతో ఆమెకు అక్షరాలు నేర్పుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.



# జిల్లాలో టూరిజం అభివృద్ధి కి కృషి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి**



**కర్నూలు నంది పత్రిక....**జిల్లాలో టూరిజం అభివృద్ధికి అన్ని విధాల కృషి చేయాలని జిల్లా టూరిజం డెవలప్మెంట్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు.గురువారం కలెక్టరేట్ లో జరిగిన జిల్లా టూరిజం అభివృద్ధి కమిటీ సమావేశాన్ని చైర్మన్ హోదా లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఉన్న ప్రముఖ ప్రదేశాలు మంత్రాలయం, ఉరుకుంద , పెద్ద తుంబళం , కోటేకల్ , ఆదోని , కర్నూలు , కాల్వబుగ్గ , రాక్ గార్డెన్స్ , బ్రహ్మగుండం , కేతవరం తదితర ప్రదేశాలను అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లాలో ఉన్న ఇతర ప్రదేశాలను ప్రజలు సందర్శించేలాగా అవగాహన కల్పించాలని సూచించారు. అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకొని, అదనంగా చేయవలసిన ఏర్పాట్లు చేస్తూ టూరిజంకు ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. ఇందుకు సంబంధించి ప్రాజెక్టు రిపోర్ట్స్ తయారు చేసి నివేదిక సమర్పించాలన్నారు. ఓర్వకల్లు రాక్ గార్డెన్స్ ఉత్సవాలు నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా టూరిజం శాఖ అధికారి లక్ష్మీనారాయణ, సీఈవో సెట్కూర్ వేణుగోపాల్ ను ఆదేశించారు.గాజులదిన్నె ప్రాజెక్ట్ , సుంకేసుల ప్రాజెక్ట్, ఆదోని రాంజల వాటర్ ట్యాంక్ లో బోటింగ్ , రెస్టారెంట్స్, మౌలిక సదుపాయాల ఏర్పాటు కు ప్రాజెక్ట్ రిపోర్ట్ లు తయారు చేయాలన్నారు. మంత్రాలయం వరకు వచ్చిన భక్తులను , ప్రజలను జిల్లాలోని ఇతర ప్రదేశాలు , జాతరలు , పండుగల సందర్భంగా జరిగే ఉత్సవాలను సందర్శించేలాగా ఆకర్షించే చర్యలు చేయాలన్నారు. ఎమ్మిగనూరు వస్త్రాలు విక్రయించుకోవడానికి సరైన మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కర్నూలు జిల్లా, ఇతర జిల్లాలలో ఉన్న దేవాలయాల సందర్శనకు టెంపుల్ టూరిజం ప్రాజెక్టు రిపోర్ట్ కూడా సమర్పించ వలసిందిగా అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా టూరిజం అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ...రూ 14 కోట్లతో జిల్లాలో టూరిజం అభివృద్ధికి 5 నివేదికలు రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించామన్నారు. టూరిజం కమిటీ సభ్యులు పత్తి ఓబులయ్య మాట్లాడుతూ... జిల్లాలో చారిత్రాత్మకమైన ప్రదేశాలు చాలా ఉన్నాయని, వాటి చారిత్రక వైభవాన్ని చాటి చెప్పే విధంగా కందనవోలు ఉత్సవాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.సమావేశంలో సెట్కూర్ సి.ఈ.ఓ. వేణుగోపాల్ , దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్ రెడ్డి , ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్వి , ఇన్చార్జి డ్వామా పీడి మాధవి లత , కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పత్తి ఓబులయ్య , టూర్స్ అండ్ ట్రావెల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నారాయణ , సిపిఓ భారతి , ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ బాలచంద్రారెడ్డి ఫోన్ ద్వారా పాల్గొన్నారు.

# లెప్రసీ అవగాహన ప్రచార కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలి

## కుష్టు వ్యాధి నిర్మూలనకు సమిష్టి కృషి అవసరం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి



కర్నూలు, నంది పత్రిక... .జిల్లాలో కుష్టు వ్యాధి నిర్మూలన లక్ష్యంగా చేపట్టనున్న కార్యక్రమంలో భాగంగా "స్పర్శ" లెప్రసీ అవగాహన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో వైద్య శాఖ వారి ఆధ్వర్యంలో "స్పర్శ" లెప్రసీ అవగాహన కార్యక్రమం సంబంధించిన కరపత్రాన్ని సంబంధిత వైద్యాధికారులతో కలిసి కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కుష్టు వ్యాధిగ్రస్తులకు మహాత్మా గాంధీ చేసిన సేవలకు గౌరవ సూచకంగా ఆయన వర్ధంతి అయిన జనవరి 30ను ప్రతి సంవత్సరం "యాంటి లెప్రసీ డే"గా నిర్వహించబడుతున్నదని తెలిపారు. ఈ రోజున అన్ని ఆరోగ్య సంస్థల్లో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ సంవత్సరం "వివక్షతను అంతం చేయడం – గౌరవాన్ని కాపాడుదాం " అని థీమ్ తో జనవరి 30 నుండి ఫిబ్రవరి 13, వరకు 15 రోజుల పాటు జిల్లావ్యాప్తంగా "స్పర్శ" లెప్రసీ అవగాహన ప్రచార వారోత్సవాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కాలంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గ్రామాలు, వార్డులు, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు కుష్టు వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలు, చికిత్స విధానాలపై సంపూర్ణ అవగాహన కల్పించాలని ఆదేశించారు. కుష్టు వ్యాధిపై ఉన్న అపోహలు, వివక్షతను తొలగిస్తూ బాధితులకు గౌరవభావంతో సేవలు అందించాలని, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి పూర్తి చికిత్స అందించడం ద్వారా నిర్మూలన సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డా. భాస్కర్, డా. జి. మల్లికార్జున రెడ్డి, డా. జఫ్రులా, టి. చంద్రశేఖర్ రెడ్డి, వై. సుబ్రహ్మణ్యం తదితర వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రోగి ప్రాణ రక్షణనే వైద్య వృత్తి యొక్క ప్రధాన ధర్మం...

## అడిషనల్ డి.యం.ఇ లు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, హాస్పటల్ సూపరిండెంట్ డా.కె.చిట్టి నరసమ్మ, డా వెంకటేశ్వర్లు ..



కర్నూలు నంది పత్రిక..... వైద్య వృత్తిలో రోగి ప్రాణ రక్షణయే ప్రధాన ధర్మమని అందుకు గుడ్ క్లినికల్ ప్రాక్టీసెస్ తప్పని సరిగా పాటించాలని అడిషనల్ డియంఇ లు కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ హాస్పటల్ సూపర్డెంట్ లు డా. కే. చిట్టి నరసమ్మ, డా. వెంకటేశ్వర్లు లు అన్నారు. వైద్యులు తన కుటుంబ సభ్యులకు ఎంత జాగ్రత్తగా వైద్యం చేస్తామో అది ప్రతి రోగి విషయంలో కూడా చూపాలని ప్రతి రోగికి వైద్య సమాచారం తెలపాలని అన్నారు. గురువారం కర్నూలు వైద్య కళాశాలలో న్యూ లెక్చర్ గ్యాలరీలో పీజీ,సూపర్ స్పెషాలిటీ వైద్య విద్యార్థులకు ఏం.సి.ఐ నిబంధనల మేరకు మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ అద్వర్యం లో "గుడ్ క్లినికల్ & లేబరేటరీ ప్రాక్టీసెస్,ఎథిక్స్" గురించి నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణా కార్యక్రమము లో పాల్గొన్న వారు మాట్లాడుతూ వైద్య సేవల విషయం లో రోగికి సరి అయిన సమాచారం ఇవ్వడం, వారి అనుమతి తీసుకోవడం, శాస్త్రీయ ఆధారాల ఆధారంగా చికిత్స నిర్వహించడం మరియు చికిత్స యొక్క పూర్తి వివరాలను మెడికల్ రికార్డులలో భద్రపరచడం తప్పనిసరి అని తెలిపారు. లేబరేటరీ పరీక్షలు కచితత్వం అన్నది అందలి పరికరాలలో ఉపయోగిస్తున్న నాణ్యమైన రీఏజంట్స్,సాంకేతిక సిబ్బంది పై ఆధారపడి ఉంటుందని వీటిని ఎప్పటికప్పుడు సరిచూసుకోవాలన్నారు. ఇలాంటి శిక్షణల ద్వారా వైద్యులు తమ వృత్తి పరమైన బాధ్యతలను మరింత నిబద్ధతతో పాటించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఎపి మెడికల్ కౌన్సిల్ ప్రతినిధి, సిటివిఎస్ విభాగాధిపతి డాక్టర్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వైద్య వృత్తి అన్నది సేవతో కూడిన బాధ్యత అని అన్నారు. రోగి ప్రాణాలు కాపాడటం, నిజాయితీగా వ్యవహరించడం లాభనష్టాల ప్రభావం లేకుండా రోగికి ఏది మంచిదో ఉపయోగపడే నిర్ణయాలు తీసుకోవడం అన్నది మెడికల్ ఎథిక్స్ యొక్క మూల సూత్రం అని తెలిపారు.



ఈ శిక్షణ కార్యక్రమము యంఏయు కో ఆర్డినేటర్,కమ్యూనిటీ మెడిషన్ విభాగాదిపతి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సింధియా శుభప్రద ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో ఫార్మకాలజీ విభాగాధిపతి డాక్టర్ రాజేష్,కమ్యూనిటీ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ కార్యకర్త మృతదేహానికి నివాళి



మంత్రాలయం , జనవరి 29, మంత్రాలయ మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో వైఎస్సార్ సీపీ కార్యకర్త గడ్ల చిన్నారెడ్డి అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కర్నూలు జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షులు వై.ప్రదీప్ రెడ్డి గ్రామానికి వెళ్లి చిన్నారెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియలకు రూ. 10 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఆయన పాటు జిల్లా కార్యదర్శి విశ్వనాథ్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ రఘునాథ్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు.

# శ్రీ మఠంలో టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు వై. సీతారామిరెడ్డి



మంత్రాలయం , జనవరి 29, మంత్రాలయం రాఘవేంద్ర స్వామిని దర్శించుకుని పెద్దాయన టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు / వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు వై. సీతారామిరెడ్డి గురువారం వచ్చారు. వీరు ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు.అనంతరం రాఘవేంద్రస్వామి నిజ బృందావనాన్ని దర్శించుకున్నారు. మఠం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారి తో ఆశీస్సులు పొందారు. ఈయనతో పాటు శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహ మూర్తి స్వామి వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, మాజీ ఎంపీటీసీ వీరేష్, వార్డు సభ్యులు రామాంజనేయులు ఉన్నారు.



# చకచకా సిమెంటురోడ్లు, డ్రైన్ల నిర్మాణపు పనులు





బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 29: బండి ఆత్మకూరులో అశ్వర్థ నారాయణ అరుగు వద్ద ( ఆంజనేయ స్వామి గుడి ) రోడ్డు నిర్మాణపు పనులు చక చకా సాగుతూ ఉన్నాయి. రావి చెట్టు నుండి కుందునది వరకు సిమెంటు రోడ్డు వేసేందుకుగాను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి 5 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. గతంలో ఇక్కడ సిమెంట్ రోడ్డు వేసేందుకు విధులు మంజూరైనప్పటికీ కొందరు స్థానికుల ప్రతిఘటనతో రోడ్డు పనులు నిలిచిపోతూ వస్తున్నాయి. దాదాపు 30 సంవత్సరాల కాలం నుండి ఈ రోడ్డు దుర్భరంగా ఉండటంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడే పరిస్థితిలు నెలకొని ఉండేవి. ఈసారి మాత్రం ఈ రోడ్డు వేసే విషయంలో స్థానిక తెలుగుదేశం మాజీ అధ్యక్షుడు నందిపాటి నరసింహారెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్థానికులను నచ్చజెప్పి సిమెంటు రోడ్డు వేయించేందుకుగాను శ్రీకారం చుట్టారు. గత నాలుగు రోజుల నుండి ప్రొక్ లైనరు తెప్పించి రోడ్డును చదును చేసే పనులకు పూనుకుంటున్నారు. రోడ్డు నిర్మాణానికి విద్యుత్ స్తంభాలు అడ్డురావడంతో వాటిని కూడా తొలగించి నూతనంగా స్తంభాలు ఏర్పాటు చేసే చర్యలు చేపడుతున్నారు. విద్యుత్ ట్రాన్స్కో కంబగిరి, సిబ్బంది వెంకటయ్య వెంకట శేషయ్య స్తంభాల ను ఏర్పాటు చేసే దిశగా పనులను పర్యవేక్షిస్తున్నారు. మరోవైపు మురుగునీళ్లు వెళ్ళిపోయేందుకు వీలుగా, డ్రైనేజీ నిర్మాణాలను కూడా చేపడుతున్నారు. ఈ ప్రాంతం నుండి ఆదర్శ పాఠశాలకు ఆర్టీసీ బస్సులు వెళ్లేందుకు ఆక్రమణలు కూడా అడ్డు రావడంతో ఆక్రమణలను స్వల్పంగా తీసివేసి రోడ్డును వెడల్పు చేసి బస్సులు సులభతరంగా పాఠశాలకు వెళ్లేలా చర్యలు తీసుకుంటూ ఉన్నారు. బండి ఆత్మకూరు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు బైరెడ్డి లక్ష్మిరెడ్డి, సిద్దయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాలుపంచు కుంటున్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ చైతన్య ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. రోడ్డు చదును చేసే విషయంలో కులాయి పైపులకు లీకులు ఏర్పడుతూ ఉండటంతో గ్రామపంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ అక్బర్ లీకులకు మరమ్మత్తు పనులను చేయిస్తున్నారు. మరో వారం రోజుల్లో సిమెంటు రోడ్డు నిర్మాణం పూర్తి అయ్యే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు

# అలస్యంగా మొదలైన మండల సర్వసభ్య సమావేశం







**సమయపాలన పాటించని అధికారులపై మండిపడ్డ ఎంపీడీవో**

**ప్రజా ప్రతినిధులు అంటే అధికారుకు చులకన**

**ప్రజా సమస్యలపై గలమెత్తిన జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ**

కొత్తపల్లి – నంది పత్రిక : అలస్యంగా మొదలైన మండల సర్వసభ్య సమావేశం ఉదయం 10 :30లకు మొదలు కావలసి వుండగా 11 : 50 గంటలకు మొదలు కావడంతో సమయపాలన పాటించని అధికారులపై ఎంపీడీవో మేరీ మండిపడ్డారు గురువారం స్థానిక ఎంపీడీఓ సమావేశ భవనం నందు ఎంపీపీ కుసుమలత అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఆలస్యంగా మొదలైనప్పటికీ ప్రజా ప్రతినిధులు అధికారుల మధ్య ఈ సమావేశం వాడివేడిగా జరిగింది అనంతరం శాఖల వారీగా ప్రగతి నివేదికలలు వివరించారు ఈ సమావేశంలో ప్రజా సమస్యలపై జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సింగారం వెంకటరమణ (రంగ) గలమెత్తారు మండలంలోని ప్రజా ప్రతినిదులంటే అధికారులకు అంతచులకనేంటీ అని జెడ్పీటీసీ సోమల సుధాకర్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు కేవలం శాసన సభ్యులకు మాత్రమే ప్రోటోకాల్ వర్తిస్తుందా...?తమకు వర్తించదా ప్రభుత్వ కార్యక్రమాలకు తమను విస్మరించడం అధికారులకు తగదన్నారు. ఎంపీడీఓ, తహసీల్దార్లు కేవలం టీడీపీ నాయకులే ప్రజాప్రతినిధుల్లా భావిస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధుల సమన్వయంతో అధికారులు పనిచేయకపోతే మండలాభివృద్ధి కుంటుపడుతుందని మండిపడ్డారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలకు 20 నెలల వేతనలు ఇవ్వలేదన్నారు.ఆదేవీదంగా గువ్వలకుంట్ల గ్రామ పంచాయతీలోని మజారా గ్రామం పాలెంచెరువు గూడెంలో అంగన్వాడీ కేంద్రం చాలా ఇరుగ్గా ఉందని అందులోనే చిన్నారులు, వంటసామాను, వంటకూడా ఆక్కడే చేస్తున్నారన్నారు. ఏమైనా ప్రమాదం సంబవిస్తే బాధ్య ఎవరని వెంటనే అక్కడ అన్ని వసతులతో కొత్త భవనం ఏర్పాటుకు అధికారులు కృషిచేయాల కోరారు. చెందులకు స్మశాన వాటిక లేక ఎవరైన మరణిస్తే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యలను పరిష్కారం చేయాలన్నారు. మండలంలో ఏఏ గ్రామంలో స్మశాన వాటికలు ఆవసరమో అక్కడ ఏర్పాటు చేయాలన్నారు. మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కొలనుభారతి దేవి ఆలయాన్ని శ్రీశైలం దేవస్థానంకు దత్తతను స్థానిక ప్రజాప్రతినిధుల అభిప్రాయం. ప్రజల అభిప్రాయం పురోహితులు సిబ్బంది అభిప్రాయం లేకుండా కేవలం రాజకీయ లబ్ధికోసం మాత్రమే చేశారన్నారు. స్థానిక అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి కొలసుభారతి దేవి క్షేత్ర అభివృద్ధికి పాటుపడాలన్నారు. గువ్వలకుంట్ల ఎంపీటీసీ స్రవంతి ఎన్ని సమావేశాల్లో గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరినా కల్పించకపోవడంపై అసంతృప్తితో సమావేశానికి హాజరు కాలేదన్నారు. సమావేశంలో తెలిపిన వాటికి పరిస్కారం లేకపోతే ఎందుకు సమావేశాలకు రావాలని ప్రశ్నించారు. యూరియా పంపిణీ టీడీపీ నాయకుల కనుసన్నల్లోనే అధికారులు చేశారు.మండలంలో సుమారు 10 వేల మందికి రైతులు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని. అసలైన రైతులకు ఖరీఫ్ సీజన్లో వ్యవసాయాధికారులు యూరియాను పంపిణీ చేయలేదని కేవలం టీడీపీ నాయకులు చెప్పినవారికే ఇచ్చారని, వారి కనుసన్నల్లోనే అధికారులు పంపిణీ చేశారని వైస్ ఎంపీపీ సింగారం వెంకటరమణ (రంగ) మండిపడ్డారు.

చాల మంది రైతులు బ్లాక్లో రూ.800 చెల్లించి యూరియా కొనుగోలు చేసుకొని పంటలు పండిచారన్నారు. రబీ సీజనకైనా అధికారులు నిజమైన రైతులకు యూరియా పంపిణీ చేయాలని కోరారు. అదేవిధంగా కొక్కరంచ గ్రామంలో బీసీ కులాల వారికి స్మశాన వాటికకు రహదారి, ప్రహరీ, నీటి సదుపాయం, ఒక గది ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించారు. అదేవిధంగా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు చేసిన అభివృద్ధి పనులకు అధికారులు వెంటనే బిల్లు చేయాలని తెలిపారు. అధికారులు సమన్వంతో పనిచేసి మండాలాభివృద్ధికి తోడ్పాటు నివ్వాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మేరి, తహసీల్దార్ ఉమారాణి, వివిధ శాఖల అధికారులు. పంచాయతీ కార్యదర్శిలు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమమే "కూటమి" ధ్యేయం

## బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్ష

అమరావతి . జనవరి 29 . (నంది పత్రిక ):రాష్ట్రంలోని మైనారిటీ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, మైనారిటీ సంక్షేమ శాఖ వివిధ విభాగాల ఉన్నతాధికారులతో ప్రస్తుత బడ్జెట్ వినియోగం, వచ్చే ఆర్థిక సంవత్సరంకు సంబంధించి బడ్జెట్ రూపకల్పన, పీఎంజేవికే,పియం వికాస్ తదితర విషయాలపై మంత్రి సమీక్ష చేశారు.గురువారం తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష జరిగింది.2025-2026 ఆర్థిక సంవత్సరంలో మైనారిటీల సంక్షేమానికి కేటాయించిన బడ్జెట్, వినియోగంలో చేపట్టిన వివిధ అంశాలకు సంబంధించిన ప్రస్తుత పరిస్థితిపై మంత్రి ఆరా తీశారు. కేటాయించిన బడ్జెట్ను సంబంధిత ప్రయోజనాలకు పూర్తిగా వినియోగించాలని ఆదేశించారు. వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వం బడ్జెట్ ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మైనారిటీల సంక్షేమానికి ఉద్దేశించి ప్రాధాన్యత అంశాల వారీగా బడ్జెట్ ప్రతిపాదన రూపొందించాలని మంత్రి ఆదేశించారు. కేంద్రం నుంచి వివిధ పథకాల ద్వారా వస్తున్న నిధులను మైనారిటీ వర్గాల సంక్షేమానికి రాబట్టుకోవడం తోపాటు, కేంద్ర నిధులను వినియోగించుకోవడంలో ప్రణాళికాబద్ధంగా, కార్యాచరణ సిద్ధం చేసుకుని ముందుకు నడవాలని హెచ్ఓడీ లను మంత్రి ఆదేశించారు.వచ్చే ఆర్థిక సంవత్సరంలో మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా చేపట్టాల్సిన వివిధ సంక్షేమ , అభివృద్ధి పనుల కార్యాచరణను కూడా సిద్ధం చేయాలన్నారు . ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని మంత్రి కి మైనారిటీ సంక్షేమ అనుబంధ విభాగాల అధిపతులు వివరించారు.ప్రధాన మంత్రి విరాసత్ క సంవర్ధన్ ( పీఎం వికాస్ ), ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం ( పీఎంజేవీకే ), జాతీయ మైనారిటీల అభివృద్ధి ఆర్థిక సంస్థ ( ఎన్ఎండి ఎఫ్ సి ) పథకాల ద్వారా రాష్ట్రానికి వచ్చే నిధుల వినియోగం పక్కాగా చేయాలని మంత్రి ఆదేశించారు.2026-2027 ఆర్థిక సంవత్సరంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాల పంపిణీ, నూర్ భాషా/ దూదేకుల కార్పొరేషన్, షేక్ కార్పొరేషన్ లకు నిధులు కేటాయింపు తో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యత క్రమం లో షాది ఖానాల, క్రిస్టియన్ భవనాల నిర్మాణం, వివిధ అభివృద్ధి పనులు,హజ్ యాత్ర-2026 కు ముందస్తు ఏర్పాట్లు,వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, అభివృద్ధి తదితర అంశాలపై మైనారిటీ సంక్షేమ శాఖ విభాగాలు ఏ విధంగా ముందుకు సాగుతున్నాయన్న విషయాలపై మంత్రి ఫరూక్ ఆయా విభాగాల ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్ర స్థాయి అధికారులందరూ జిల్లాలలో విస్తృతంగా పర్యటించి డిపార్ట్మెంట్



ఆస్తులు, షాదీఖానాలు, కమ్యూనిటీ హాల్స్, కంప్యూటర్ శిక్షణ కేంద్రాలు , లైబ్రరీలు, పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్లు తనిఖీలు చేసి సమస్యలేమైనా ఉంటే సరిదిద్ది సక్రమంగా పనిచేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి, వక్ఫ్ బోర్డు సీఈవో యాకుబ్ భాష, క్రిస్టియన్ కార్పొరేషన్ ఎండి ఏ.శేఖర్, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, మైనారిటీ కమిషన్ కార్యదర్శి నిజాముద్దీన్, కమీషనర్ కార్యాలయ డీడీ సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

# బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో ఐబొమ్మ రవి పిటిషన్

సినిమా పైరసీ వెబ్సైట్ ఐబొమ్మ నిర్వాహకుడు రవి తెలంగాణ హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశాడు. నాంపల్లి కోర్టులో పలుమార్లు బెయిల్ పిటిషన్ దాఖలు చేసినప్పటికీ చుక్కెదురైంది. దీంతో తాజాగా హైకోర్టును ఆశ్రయించాడు. రవి పిటిషన్పై విచారణ చేపట్టిన న్యాయస్థానం కౌంటర్ దాఖలు చేయాలంటూ పోలీసులకు నోటీసులు జారీ చేసింది. సైబర్ క్రైమ్ పోలీసులు బెయిల్ ఇవ్వకూడదని మంగళవారం కౌంటర్ దాఖలు చేయనున్నారు.

చిత్ర పరిశ్రమకు పైరసీ ద్వారా భారీ నష్టం చేకూర్చారనే ఆరోపణలపై సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. సైబర్ క్రైమ్ పోలీసులు అతడిపై నాలుగు కేసులు నమోదు చేశారు. ప్రస్తుతం చంచల్గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. కేసు తీవ్రత దృష్ట్యా నాంపల్లి కోర్టు పలుమార్లు రవి బెయిల్ పిటిషన్లను కొట్టివేసింది.



# జిల్లా స్థాయి కెరీర్ ఫెస్ట్‌లో రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

## ద్వితీయ బహుమతి కైవసం




**రుద్రవరం ప్రతినిధి జనవరి 29 (నంది పత్రిక):** నంద్యాల జిల్లా విద్యాశాఖ మరియు సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కెరీర్ ఫెస్ట్ & ఎక్స్‌పో కార్యక్రమంలో రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌరవ జిల్లా అధికారి ఏపీసి నిత్యానంద రాజు, జి.సీ.డీ.ఓ సువర్చల చేతుల మీదుగా విద్యార్థులు బహుమతి అందుకున్నారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు కృప వర్ధన్, చరణ్ కుమార్, సలీం, భార్గవ, సంతోష్ మరియు అభిషేక్ తమ నవీన ఆలోచనలు, అద్భుత సృజనాత్మకత మరియు నైపుణ్యాలను ప్రదర్శించి జడ్జీల ప్రశంసలు అందుకున్నారు. ఈ ఘన విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ సంగెపు నాగేశ్వర రావు మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభకు ఈ విజయం ఒక నిదర్శనమని, దీని వెనుక ఉపాధ్యాయుల అంకితభావంతో పాటు జే.డీ. తెహారా సుల్తానా మేడం, విద్యాశాఖ అధికారులు, తల్లిదండ్రులు మరియు స్థానిక నాయకుల సహకారం ఎంతో ఉందని కొనియాడారు. ముఖ్యంగా విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించిన అగ్రికల్చర్ ట్రైనర్ శ్రీమతి జ్యోతి ప్రియ, ఐటీ ట్రైనర్ హరిల కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రజినీ, నాజియా మున్నిస బేగం, ఉపాధ్యాయ బృందం మరియు సిబ్బంది పాల్గొని విజేతలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



# అవార్డు గ్రహీతలకు శాలువాలతో సన్మానించిన టిడిపి నాయకులు.

## అవార్డు గ్రహీతలకు శాలువాలతో సన్మానించిన టిడిపి నాయకులు.





**వెలుగోడు, జనవరి 29 (నంది పత్రిక):** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను వెలుగోడులో ఘనంగా సన్మానించారు. వెలుగోడు పట్టణ గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లి నరేంద్ర గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బెస్ట్ అవార్డు అందుకోవడంతో, వెలుగోడు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్ ఆయనను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అదేవిధంగా, గణతంత్ర వెలుగోడు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ (ఏఓ) స్వాతి కు బెస్ట్ అవార్డు రావడంతో, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ఖలీల్ ఖాన్ , సొసైటీ చైర్మన్ మండ్ల శంకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి , అలాగే బాల సుబ్బయ్య, గ్రామ ఆర్గనైజింగ్ సెక్రటరీ రఫీ, ఆమెను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ విధుల్లో నిబద్ధతతో పనిచేసే అధికారులకు ఇలాంటి పురస్కారాలు మరింత ప్రోత్సాహాన్ని అందజేస్తాయి అన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను లబ్ది దారులకు పంపిణి.

## డోన్ ఎంఎల్ఏ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి.



**బేతంచెర్ల జనవరి 29 ( నంది పత్రిక ).** బేతంచర్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన మొత్తం రూ.10,14,500/- ( పది లక్షల పద్నాలుగు వేల అయిదు వందల రూపాయలు) విలువైన చెక్కులను లబ్ధిదారులకు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మరియు డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ గురువారం నాడు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి, వారికి అవసరమైన సహాయం అందించడం మన ప్రభుత్వ బాధ్యత అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఊరట కలిగించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోంది అని ,ప్రతీ అర్హులైన పౌరుడు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందేలా మా కృషి కొనసాగుతుందన్నారు. ప్రజల సౌఖ్యం, ఆరోగ్యం, అభివృద్ధి మా ప్రభుత్వ ప్రాధాన్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమలో డోన్ మాజీ ఎంఎల్ఏ కోట్ల సుజాతమ్మ, బేతంచెర్ల మండల టిడిపి కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య బేతంచెర్ల పట్టణ టిడిపి కన్వీనర్ బుగ్గన ప్రసన్న లక్ష్మి,భీమేశ్వర రెడ్డి,బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ డి. హరిప్రసాద్, ఇంజనీర్ మహేష్, మండల అధికారులు, టిడిపి నాయకులు మేకల నాగరాజు సయ్యద్ ఫయ్యాజ్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో బాల్య వివాహాలు నిరోధానికి కట్టుదిట్టమైన చర్యలకు కృషి చేస్తున్నాం







## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 29 నందిపత్రిక** బాల్య వివాహ ముక్తభారత్ వంద రోజులు కార్యక్రమంలో భాగంగా జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల సంరక్షణ విభాగం మరియు చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా రూపొందించిన "బాల్య వివాహ విముక్తి రథం" ను గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాను బాల్యవివాహరహిత జిల్లాగా తీర్చిదిద్దే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాల్యవివాహాన్ని అరికడదాం – ఆడపిల్లను చదివిద్దాం అనే స్లోగన్ తో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు ఎట్టి పరిస్థితుల్లో జరగడానికి వీల్లేదని, అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సిబ్బందితో సమాచార వ్యవస్థను రూపొందించుకొని బాల్య వివాహాల నిరోధకానికి కృషి చేయాలన్నారు. జిల్లాలో జనవరి 29 నుండి ఫిబ్రవరి 11వ తేదీ వరకు జిల్లా అంతటా ప్రచార రథం ప్రతి గ్రామం, ప్రతి వార్డులో విస్తృతంగా పర్యటించి ప్రజల్లో అవగాహన, చైతన్యం తీసుకురావడం ద్వారా బాల్యవివాహాల నిర్మూలనా లక్ష్యమే దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే పిల్లల భవిష్యత్తు నాశనం చేయడమే కాకుండా వారి ఆరోగ్యం విద్య సామాజిక అభివృద్ధిపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. 21 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అబ్బాయికి, 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న అమ్మాయికి బాల్య వివాహం చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. బాల్య వివాహం చేసినందుకు తల్లిదండ్రులు, వివాహానికి హాజరైన బంధు, మిత్రులకు 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా లేదా రెండూ విధించవచ్చుఅని హెచ్చరించారు. బాల్య వివాహాలు చేసే పండితులు, మౌల్వీలు, పూజారులను కూడా శిక్షలు ఉంటాయన్నారు. బాల్య వివాహాలకు సేవలు అందించే వ్యక్తికి, బేకరి, మిఠాయి తయారీదారు, బ్యాండ్, టెంట్ యజమాని లేదా ఇందులో పాల్గొన్న ఎవరైనా 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు రూ.ఒక లక్ష వరకు జరిమానా లేదా రెండూ విధించడం జరుగుతుందన్నారు. బాల్యవివాహం చేసిన వ్యక్తికి 2 సంవత్సరాల వరకు జైలు శిక్ష, లక్ష రూపాయల వరకు జరిమానా లేదా రెండూ విధించవచ్చు అని తెలిపారు. ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.శ్రీలక్ష్మీ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, ఆశా వర్కర్లు, మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాలు, విద్యాశాఖ, పోలీసు శాఖ, గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శులు, సమన్వయంతో ఈ ప్రచారాన్ని ప్రభావంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్ మాట్లాడుతూ ఈ ప్రచార రథం జిల్లాలోని అన్ని దేవాలయాలు, చర్చిలు, మసీదులు, పెళ్లిళ్లు చేసే ప్రదేశాలలో పర్యటిస్తుందని తెలిపారు. చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్ మాట్లాడుతూ బాల్యవివాహాలు జరిగితే హెల్ప్ లైన్ 1098కు లేదా 112కు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పి.డి డి.శ్రీలక్ష్మి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఆర్.రాజేష్, చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్, డిసిసియు సిబ్బంది, క్రాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మేలైన సౌకర్యాలు కల్పనలో భాగంగా బీవి రాజు ఫౌండేషన్ సహకారంతో నూతన బస్టాండ్ నిర్మాణం...








## బీవి రాజు సర్కిల్ నందు నూతన బస్ స్టాప్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో: జనవరి 29, నంది పత్రిక** భీమవరం పట్టణ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.

భీమవరం పట్టణంలోని బివి రాజు సర్కిల్ నందు బివి రాజు ఫౌండేషన్ దాతృత్వంతో

రూ.8 లక్షల వ్యయంతో నిర్మాణం చేసిన నూతన బస్ స్టాప్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, బివి రాజు కళాశాల స్టూడెంట్స్ ఎఫైర్స్ డైరెక్టర్ పి.శ్రీనివాసరాజు, కళాశాల విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు. బస్ స్టాప్ ప్రారంభించిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే దాతల సహకారంతో పట్టణంలో అనేక మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి ప్రారంభించుకోవడం జరిగిందని, మరిన్ని నిర్మాణ దశలో ఉన్నాయన్నారు.

జిల్లా ప్రధాన కేంద్రాన్ని సుందర పట్టణంగా తీర్చిదిద్దేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరాయంగా కృషి చేస్తుందన్నారు.

ఇప్పటికే బివి రాజు ఫౌండేషన్ దాతృత్వంతో పట్టణంలో పలు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. .

# రానున్న ఉగాది నాటికి జిల్లాలో 9,135 గృహాలను లబ్ధిదారులకు అప్పగించేందుకు యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులను పూర్తి చేయాలి.

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 29 నంది పత్రిక** జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం జిల్లాలో గృహ నిర్మాణాల ప్రగతిపై సంబంధిత శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఇంజనీరింగ్ అధికారులతో మండలాల వారీగా గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్దేశించిన లక్ష్యాల మేరకు వచ్చే ఉగాది నాటికి లబ్ధిదారులకు అందించేందుకు 9,135 గృహ నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు పూర్తి చేసిన గృహ నిర్మాణాల ప్రగతిపై మండలాలు, మున్సిపాలిటీలు వారిగా ఇళ్ల నిర్మాణాలపై సమీక్షించారు. ఆప్షన్ -3 కాంట్రాక్టర్లు 5,075 ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. వీక్లీ టార్గెట్స్ నిర్ధారించుకొని పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. గృహ నిర్మాణాల ప్రగతిపై ప్రతివారం సమీక్షించాలన్నారు. క్షేత్రస్థాయిలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గృహ నిర్మాణాలను మన జిల్లా రాష్ట్రస్థాయిలో 5 వ స్థానంలో ఉందని, మొదటి స్థానంలో ఉండే విధంగా అధికారులందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధికారులను ఆదేశించారు.

ఈ గూగుల్ మీట్ లో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి



జి.పిచ్చయ్య, జిల్లా స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు అధికారి వై.దోసిరెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు, తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు కుష్టు వ్యాధి నివారణ పక్షోత్సవాలు నిర్వహణ..

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో: జనవరి 29, నంది పత్రిక** మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఈనెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు కుష్టు వ్యాధి నివారణ పక్షోత్సవాలలో భాగంగా "స్పర్శ" లెప్రసీ అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎంలు ఆరోగ్య కార్యకర్తలు అంగన్వాడి వర్కర్లు ప్రతిజ్ఞ చేయాలన్నారు. ప్రజలకు పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల సామాజిక వివక్షతను తొలగించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కోరారు. స్పర్శ లేని మచ్చలు కుష్టు కావచ్చు, అశ్రద్ధ చేస్తే అంగవైకల్యం వస్తుందన్నారు. కుష్టు వ్యాధి పూర్తిగా నయం చేయగల వ్యాధి అని సమయానికి గుర్తించి చికిత్స తీసుకుంటే వికలాంగత్వాన్ని నివారించవచ్చు అన్నారు. ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి చికిత్స పొందాలన్నారు. అవగాహన కార్యక్రమాలలో కుష్టు వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలు, ఉచిత చికిత్స సదుపాయాలపై తెలియజేయాలన్నారు. అలాగే అవగాహన ర్యాలీ, పోస్టర్ ప్రదర్శన ఆరోగ్య శిబిరం ద్వారా ప్రజలకు సమాచారం అందించాలని సంబంధిత వైద్యాధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందజేయాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 29 నంది పత్రిక** ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రతి పట్టాదారు పాసుపుస్తకంను రైతుకు అందజేసే ముందుగానే క్షుణ్ణంగా పరిశీలించి అందజేయాలని, ఒకసారి అందజేసిన తర్వాత తప్పులు ఎట్టి పరిస్థితుల్లో పునరావతం కాకూడదని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధింత అధికారులు ఆదేశించారు. ఇరగవరం మండలం కశీతేరు గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటుచేసిన గ్రామ సభలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడారు. ఎటువంటి తప్పులు ఆస్కారం లేకుండా పట్టాదారు పాస్ పుస్తకాలను రాజముద్రతో రైతులకు అందజేయడం ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈకేవైసీ పట్టాదారు పాస్ పుస్తకాల్లో మార్పులు పొరపాటుగా ముద్రించినవి ఏమైనా ఉంటే రైతులు పరిశీలించుకోవాలని అన్నారు. ఏమైనా పొరపాటులు ఉంటే వాటి వివరాలతో దరఖాస్తు చేస్తే వెంటనే వాటిని సరిచేసి రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకం రైతులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఒకసారి ఇచ్చిన పట్టాదారు పాసు పుస్తకంలో మరల తప్పులు పునరావృతం కాకుండా బాధ్యతగా వ్యవహరించి రైతులకు కావయాపన లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఇరగవరం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆర్డీవో కతీబ్ కౌసర్ భానో, తహసిల్దార్ ఎం.సుందర్ రాజు, గ్రామ సర్పంచ్ గుడిమెట్ల ఆదిలక్ష్మి, ఎంపీటీసీ గుడిమెట్ల దుర్గ, ప్రజా ప్రతినిధులు గుడిమెట్ల సత్యనారాయణరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్వహణ అద్భుతం, దేశానికే ఆదర్శనీయం..!








## కృష్ణా, బాపట్ల జిల్లాల కలెక్టర్ల ప్రశంసలు జిల్లాలోని కడప, సి.కె.దిన్నె జెడ్పీ హైస్కూళ్లలో నిర్వహణలో ఉన్న స్మార్ట్ కిచెన్ షెడ్ల పరిశీలన

**కడప, చీఫ్ బ్యూరో జనవరి 29 : నంది పత్రిక** సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్వహణ అద్భుతంగా ఉంది. పైలెట్ ప్రాజెక్టుగా తీసుకువచ్చి విజయవంతంగా అమలు చేస్తున్న జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆలోచన ప్రశంసనీయం, దేశానికే ఆదర్శనీయం అని.. కృష్ణా, బాపట్ల జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, డా. వి. వినోద్ కుమార్ లు అభినదించారు. రాష్ట్రానికే ఆదర్శవంతంగా జిల్లాలో అమలు చేస్తున్న సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ల నిర్వహణ తీరును పరిశీలించేందుకు గురువారం జిల్లాకు వచ్చిన కృష్ణా, బాపట్ల జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, డా. వి. వినోద్ కుమార్ లు.. స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ.. సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్స్ నిర్వహణ అద్భుతంగా ఉందని, జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకువచ్చి విజయవంతంగా అమలు చేస్తున్న జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆలోచన ప్రశంసనీయం, దేశానికే ఆదర్శనీయంగా స్మార్ట్ కిచన్ వ్యవస్థను నడిపిస్తున్న జిల్లా కలెక్టర్ కు అభినందనలు తెలియజేస్తూ.. చక్కటి టీమ్ వర్కుతో ముందుకు వెళుతున్న జిల్లా అధికారులను ప్రశంసించారు. ఈ సందర్భంగా.. ఎడిపి, స్మార్ట్ కిచెన్ల నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, స్మార్ట్ కిచేన్ల నిర్వహణను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కృష్ణా, బాపట్ల జిల్లా కలెక్టర్లకు క్షుణ్ణంగా వివరించారు. 2024లో కడప నగరపాలక ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీట్ కు హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. శుచికరమైన, రుచికరమైన మధ్యాహ్న భోజనాన్ని అందించే ఆలోచనతో పాఠశాలకు తన వంతు ఆర్థిక సాయాన్ని అందించారని... అదే స్ఫూర్తితో జిల్లా కలెక్టర్. డా. శ్రీధర్ చెరుకూరి గారి నూతన ఆలోచనలతో జిల్లా వ్యాప్తంగా స్మార్ట్ కిచెన్ వ్యవస్థ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలో ప్రస్తుతం సికే దిన్నె 2, జమ్మలమడుగు 2, కడపలో 1 స్మార్ట్ కిచెన్ ల ద్వారా డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజన పథకం కింద 132 పాఠశాలలకు చెందిన 10,512 మంది విద్యార్థులకు 13 ప్రత్యేక వాహనాల్లో ఆహారాన్ని అందిస్తున్నామన్నారు. న్యూట్రిషనిస్ట్ పర్యవేక్షణలో సోలార్ పవర్ తో పనిచేసే ఈ స్మార్ట్ కిచెన్ లో అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలను పాటిస్తున్నామన్నారు. మెరుగైన నాణ్యత కోసం ఇక్కడ ప్రత్యేక ఏర్పాటు చేసిన ఆర్ఓ ప్లాంటు నీటినే వంటకు ఉపయోగించడం జరుగుతోందన్నారు. త్వరలో జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ స్మార్ట్ కిచెన్లు అందుబాటులోకి రానున్నాయనని వివరించారు. గతంలో సాధారణ వంట నిర్వాహకుల ద్వారా వంట వండడం, ప్రస్తుతం స్మార్ట్ కిచన్ల ద్వారా వంట తయారీకి గల వ్యత్యాసాలను, విద్యార్థులు, తల్లిదండ్రుల నుండి అందుతున్న అశేష ఆదరణ వంటి వివరాలను తెలియజేశారు.

**స్మార్ట్ కిచెన్ షెడ్ల పరిశీలన...** అంతకు మునుపు గురువారం ఉదయం ఆకాంక్ష జిల్లా, ఆకాంక్ష బ్లాకుల అభివృద్ధిలో భాగంగా.. జిల్లా కలెక్టర్ వినూత్న ఆలోచనతో పైలెట్ ప్రాజెక్టుగా అమలులోకి తీసుకొచ్చిన సెంట్రలైజ్డ్ స్మార్ట్ కిచెన్ షెడ్ నిర్వహణ తీరును కృష్ణా, బాపట్ల జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, డా. వి. వినోద్ కుమార్ క్షుణ్ణంగా పరిశీలించారు. వంటకు సంబంధించిన అన్ని ప్రక్రియలను, సరుకుల నాణ్యత, భోజనం తయారీ విధానాన్ని, ఆర్ఓ ప్లాంటు, ఆహార పంపిణీ వాహనాలను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. వంట నిర్వాహకులను ఆయన పలకరించగా.. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం శుచి, రుచితో కూడిన భోజనాన్ని నిర్ణీత సమయానికి తాము అందించగలుగుతున్నామని, అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా సులభంగా.. వంటను పూర్తి చేయగలుగుతున్నామని వంట సిబ్బంది తెలపడంతో... జిల్లాలో స్మార్ట్ కిచన్ల ద్వారా సమర్థవంతంగా అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం పథకం తీరుపై ఆనందం వ్యక్తం చేశారు. స్మార్ట్ కిచెన్ పనితీరు అబ్బుతంగా ఉందని, రాష్ట్రానికే కాదు.. దేశానికే ఆదర్శంగా స్మార్ట్ కిచెన్ షెడ్లను రూపొందించారని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరిని వారు అభినందించారు. వారి జిల్లాల్లో కూడా స్మార్ట్ కిచెన్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమంలో కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, కడప ఆర్డఓ జాన్ ఇర్విన్, డీఈవో శంశుద్దిన్, డిఆర్డీఏ ఎపిడి ప్రసాద్, సంబందిత శాఖల అధికారులు, ఎస్ఎస్ఏ ఇంజినీరింగ్ అధికారులు, ఎడిపి యంగ్ ప్రొఫెషనల్స్ శ్రీకాంత్, జ్యోతిక, అమర మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రకాల జబ్బులకు హోమియోపతిలో మెరుగైన వైద్యం

## ఎస్. రఘు రాముడు యాదవ్.



**వెలుగోడు, జనవరి 29 (నంది పత్రిక):** అన్ని రకాల అనారోగ్య సమస్యలకు హోమియోపతి ద్వారా మెరుగైన వైద్యం అందించ బడుతుందని డా. సులోచన ఎమర్జెన్సీ హోమియో హాస్పిటల్ కన్సల్టెంట్ ఎస్. రఘు రాముడు యాదవ్ అన్నారు.గురువారం వెలుగోడు మండలం గుంత కందాల గ్రామంలో "అన్ని అనారోగ్య సమస్యలకు హోమియోపతి చికిత్సతో శాశ్వత పరిష్కారం" అనే కరపత్రికను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నంద్యాల పట్టణంలోని సంజీవనగర్ రామాలయం సమీపంలో ఉన్న డా. సులోచన హోమియో హాస్పిటల్లో అనుభవజ్ఞులైన వైద్యులు డా. బండారు నాగేశ్వర రావు యాదవ్, డా. ముత్యాల రాగ సులోచన యాదవ్ లు సేవలు అందించారని తెలిపారు.కిళ్ల నొప్పులు, స్త్రీలలో గర్భాశయ సంబంధిత వ్యాధులు, గ్యాస్ ట్రబుల్, కిడ్నీ సమస్యలు, థైరాయిడ్, చర్మ వ్యాధులు ఇతర అనేక రుగ్మతలకు ఇక్కడ సమర్థవంతమైన హోమియోపతి చికిత్స అందుబాటులో ఉందని తెలిపారు. ప్రజలు ఈ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం విజయవంతం

## - బండి పరిమళ జ్యోతి




**కాశినాయన జనవరి 29 (నంది పత్రిక):** విద్యాప్రదాత మార్గదర్శి దార్శినికుడు ముఖ్య వక్త ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ ఫణి రాజ కుమార్ స్థాపించిన హరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం ను మై వాయిస్ కోఆర్డినేటర్ పరిమళ జ్యోతి కాశి నాయన ,కలసపాడు మండల మై వాయిస్ స్కూల్ లెవెల్ విన్నర్స్ కు కాశినాయన మండలం రెడ్డి కొట్టాల ఉన్నత పాఠశాల నందు కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగం మీద రౌండ్ టేబుల్ డిస్కషన్ జరిగింది.భారత రాజ్యాంగం లోని అంశాలు గురించి వకృత్వ పోటీని నిర్వహించారు. ఈ పోటీలో ప్రతిభ చూపిన విద్యార్థులకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరిమళ జ్యోతి హరిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఫణి రాజకుమార్ సహకారంతో ఎం.ఈ.ఓ నిర్మల, మహిమ షఫీ చేతుల మీదుగా మొదటి ,రెండవ, మూడవ మరియు కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ వకృత్వ పోటీలో మొదటి బహుమతి కలసపాడు మండలంలోని జడ్పీహెచ్ఎస్ తెల్లపాడు పాఠశాలలోని గురు జైష్ణవి, రెండవ బహుమతి కాశి నాయన మండలంలోని జడ్పీహెచ్ఎస్ వంకమర్రి పాఠశాలలోని తేజిత, మూడవ బహుమతి కాశి నాయన మండలంలోని జడ్పీహెచ్ఎస్ నర్సాపురం పాఠశాలలోని హర్షిత్, జడ్పీహెచ్ఎస్ రెడ్డి కొట్టాల పాఠశాలలోని రషీదా కు బహుమతులను, హరిత ఫౌండేషన్ సర్టిఫికెట్స్ ను అందజేశారు మరియు ఐదుగురికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఇంకా చెట్లను నాటే కార్యక్రమాన్ని చెట్లను విద్యార్థులకు దత్తత ఇవ్వడం జరిగింది. కాశి నాయన మండలం ఎంఈఓ నిర్మల, షఫీ కాసినాయన, కలసపాడు మండల ఉపాధ్యాయులు, జడ్పీహెచ్ఎస్ రెడ్డి కొట్టాల ప్రధానోపాధ్యాయుడు వాకా చంద్రశేఖర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్ యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాం విజయవంతం కావడానికి కృషి చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు హరిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ ఫణి రాజ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# డిప్యూటీ తాసిల్దారుగా వెంకట భరత్



**శిరివెళ్ల :(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామ యువకుడు పాశం వెంకట భరత్ డిప్యూటీ తాసిల్దార్ ఉద్యోగం సాధించారు.ఏపీపీఎస్సీ గ్రూపు2 ఫలితాల్లో విజయం సాధించి డిప్యూటీ తహశీల్దార్ ఉద్యోగం సాధించడం పట్ల బంధుమిత్రులు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. కోటపాడు గ్రామానికి చెందిన పాశం రామగోపాల్ పాశం ప్రమీల దంపతులకు మారుడు గతంలో వీఆర్వోగా ఉద్యోగం సాధించి ఉద్యోగ విధులు నచ్చక రిజైన్ చేసి కృషి పట్టుదలతో గ్రూపు 2 సాధించి డిప్యూటీ తాసిల్దారుగా ఎంపిక అయినట్లు పేర్కొన్నారు. డీటీగా ఎంపిక అయిన వెంకట భరత్ సోదరుడు చిత్తూరు జిల్లా కుప్పం రూరల్ సర్కిల్లో సబ్ ఇన్స్పెక్టర్గా విధులు నిర్వహిస్తున్నట్లు పాశం రామగోపాల్ పేర్కొన్నారు నేడు వెంకట భరత్ డిటిగా ఉద్యోగం సాధించడం వెనుక తల్లి తండ్రి అన్న వెంకట మోహన్ వదిన మౌనికల ప్రోత్సాహం ఎంతగానో ఉన్నదని వెంకట భరత్ తెలియజేశారు. వీరారెడ్డిపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి వరకు చదివి ఇంటర్ మరియు బీటెక్ నంద్యాలలో పూర్తి చేసినట్లు గ్రామీణ స్థాయి విద్యార్థి ఉన్నత ఉద్యోగాలు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు భవిష్యత్తులో ఐఏఎస్ సాధించడమే తన లక్ష్యంగా పెట్టుకున్నట్టు డిప్యూటీ తాసిల్దార్ వెంకట భరత్ పేర్కొన్నారు.

# పశు వైద్య శిబిరాల్లో మెరుగైన వైద్య సేవలు అందించండి

**శిరివెళ్ల :(నంది పత్రిక)** ఆయా గ్రామాలలో జరుగుతున్నటువంటి పశు వైద్య శిబిరాలలో మూగజీవాలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆదేశించారు. మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో జరుగుతున్నటువంటి పశు వైద్య శిబిరాలను పాడి పరిశ్రమ రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయం చేసే రైతన్నలు అదనపు ఆదాయంగా పాడి పరిశ్రమను కొనసాగించడం జరుగుతున్నదని గతంలో మూగజీవాలకు సంభవించే వ్యాధులను రైతులు నిర్ధారించుకోలేక మృత్యువాత పడుతూ తీవ్రంగా నష్టపోయే వారిని అన్నారు నేటి సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందిన నేపథ్యంలో మూగజీవాలకు వచ్చే ప్రతి వ్యాధికి అధునాతన చికిత్సలు ఉన్నాయని తద్వారా వాటిని సద్వినియోగం చేసుకొని పాడి పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతూ పాల ఉత్పత్తి గణనీయంగా పెంచి ఆర్థిక అభివృద్ధి సాధించాలని కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు పశు వైద్యులు ప్రతాప్ శ్రీనివాసులు సిబ్బంది మూగజీవాలకు వైద్య సేవలు అందించారు.



# అనారోగ్యంతో బాధపడుతున్న లక్ష్మిని పరామర్శించిన :జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి



**ఇరగవరం చీఫ్ బ్యూరో: జనవరి 29, నంది పత్రిక** ఇరగవరం మండలం కంతేరు గ్రామంలో పట్టాదారు పాసు పుస్తకములకు సంబంధించి గురువారం రైతులతో జరిగిన గ్రామ సభకు హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కి కంతేరు గ్రామంలో రెండు సంవత్సరముల నుండి తీవ్ర అనారోగ్యముతో మంచానికే పరిమితమై బాధపడుతున్న కొవ్వూరి లక్ష్మి 40 సంవత్సరాలు పరిస్థితిని గ్రామ సర్పంచ్ గుడిమెట్ల ఆదిలక్ష్మి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన జాయింట్ కలెక్టర్ బాధితురాలు ఇంటి వద్దకు వెళ్లి ఆమె పరిస్థితిని స్వయంగా పరిశీలించి, కుటుంబ సభ్యులను ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి అవసరమైన వైద్య సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పథకాలు ద్వారా అందవలసిన పెన్షన్ అందేలా చూడాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. పేదరికంలో అనారోగ్యంతో బాధపడే వారికి ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంలో ఆర్డీవో ఖతీబ్ కౌసర్ భానో తహసిల్దార్ ఎం.సుందర్ రాజు, గ్రామ సర్పంచ్ గుడిమెట్ల ఆదిలక్ష్మి, ఎంపీటీసీ గుడిమెట్ల దుర్గ, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# రాష్ట్రాన్ని కలుషజతం చేస్తునన జగన్

జగన్ బెంగళూరులో ఉంటూ.. అప్పుడప్పుడు తాడేపల్లి ప్యాలెస్కు వచ్చి రాష్ట్ర సంబంధిత అంశాలను కలుషితం చేస్తున్నారనిటీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మండిపడ్డారు. కనీసం 19 నెలల్లో 10 రోజులైనా ఆంధ్రప్రదేశ్లో నివాసమున్నారా? అని జగన్ను ప్రశ్నించారు. కనీసం ఈ రాష్ట్రం గురించి వైసీపీ అధినేతకు తెలుసా అని నిలదీశారు. ఈ మేరకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ మేరకు ఢిల్లీలో ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో జగన్ పాలనను ప్రజలు తిరస్కరించి బుద్ధి చెప్పారని అన్నారు. ప్రస్తుత సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని ఎంపీ తెలిపారు. జగన్ పాలనలో చేసిన అప్పులను తీర్చేందుకు.. చంద్రబాబు అనుభవం, వ్యూహాలతో రాష్ట్రాన్ని గాడినపెట్టారని అప్పలనాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి జరగొద్దని, పారిశ్రామిక వేత్తలు రావొద్దని జగన్ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. పెట్టుబడుల కోసం దావోస్కు ఎక్కువసార్లు వెళ్లిన సీఎంలు ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు మాత్రమేనని.. పారిశ్రామిక అభివృద్ధి జరిగితే రాష్ట్ర పురోగతి సాధ్యమవుతుందని ఆయనకు తెలుసన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు చేసిన అభివృద్ధికి నాంది పలుకుతున్న పరిస్థితి ఉందని చెప్పారు. జగన్ ముఠా సభ్యులు మాట్లాడుతున్న తీరుపై ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యి జరిగిందని ఆరోపణలు చేసి దొరికిపోయిన సందర్భాలు చూశామని, ఏదీ జరగలేదని వారు మీడియా, సోషల్ మీడియాల ద్వారా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కల్తీ నెయ్యి విషయంలో సిట్ ఆధారాలతో సహా నిరూపించిందన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీశారని.. వారికి వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లలో తిరుమలను ఆదాయంగా మార్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీశారని ఆరోపించారు. జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఎంపీ డిమాండ్ చేశారు.దేశం, రాష్ట్ర అభివృద్ధిలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోందని అప్పలనాయుడు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్లు.. నాలుగు పిల్లర్లుగా రాష్ట్రాన్ని దేశంలో ఉన్నతస్థానానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. అమరావతిలో బ్రహ్మాండంగా, ప్రపంచ స్థాయిలో ఉండే విధంగా నిర్మాణం జరుగుతోందన్నారు. పోలవరం, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్, రాయలసీమ అభివృద్ధి చూసి ఓర్వలేక జగన్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారంటూ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జిల్లా ఆస్పత్రికి దశలవారీగా అన్ని వైద్య సదుపాయాలు కల్పిస్తాం

## శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ

**తణుకు చీఫ్ బ్యూరో: జనవరి 29, నంది పత్రిక** జిల్లా ఆసుపత్రి తణుకులో దశలవారీగా అన్ని వైద్య సదుపాయాలు కల్పించేందుకు నిరంతరాయంగా కృషి చేస్తున్నట్లు తణుకు నియోజవర్గం శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు.జిల్లా ఆసుపత్రి, తణుకు నందు బ్లడ్ సెంటర్, హీమోఫీలియా ట్రీట్మెంట్ సెంటర్, ఫిజియోథెరపీ విభాగములనుతణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధ కృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి గురువారం సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా.పగడాల సూర్యనారాయణ , ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధ కృష్ణ మాట్లాడుతూ ఎంతో ఖర్చుతో కూడుకున్న హీమోఫీలియా వైద్యాన్ని కూటమి ప్రభుత్వంలో పూర్తిగా ఉచితంగా అందించుటకు మన జిల్లా ఆసుపత్రి, తణుకు నందు ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అలాగే బ్లడ్ సెంటర్ ఏర్పాటుకు లైసెన్స్ ప్రతిపాదనలు పంపినప్పటినుంచి జిల్లా కలెక్టర్ మార్గదర్శకంలో జాయింట్ కలెక్టర్ సహాయ సహకారాలతో త్వరిగతిన లైసెన్స్ రావటం హర్షించదగిన విషయం అన్నారు. అన్నిహంగులతో ఫిజియోథెరపీ సెంటర్ ని ఏర్పాటు చేయడం ప్రజలు అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు ఎంతోమంది ప్రజలు జిల్లా ఆసుపత్రికి వస్తూ ఉంటారని, రోజులో సరాసరి 150 మంది వరకు జిల్లా ఆస్పత్రిలో ఆపరేషన్లు జరుగుతూ ఉంటాయని అన్నారు. తణుకు జిల్లా ఆస్పత్రిని మరింత అభివృద్ధి చేయడానికి సర్వీస్ లు పెరగటానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. రక్త కోర్స్ యాప్ ద్వారా ఏ బ్లడ్ బ్యాంకులో ఏ రకం బ్లడ్ యూనిట్లు ఉన్నవి తెలుసుకోవచ్చని అన్నారు. ప్రతిరోజు ఉదయం 11 గంటలలోపు జిల్లా ఆసుపత్రిలో ఈ యాప్ లో బ్లడ్ యూనిట్లు వివరాలను పొందుపరిస్తారని ఏ గ్రూపు బ్లడ్ కావాలన్నా ఈ యాప్ ద్వారా సమాచారం తెలుసుకొని బ్లడ్ బ్యాంక్ ద్వారా పొందవచ్చునని అన్నారు. వాట్సప్ సమాచారం ద్వారా ఎక్కువమంది బ్లడ్ డోనర్స్ వచ్చేలా చేయాలని అన్నారు. జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ ద్వారా 2025 సంవత్సరంలో బ్లడ్ ను సేకరించి డిస్ట్రిబ్యూషన్ చేయటం జరిగిందని అన్నారు. ఈసారి 2 వేల యూనిట్ల వరకు బ్లడ్ సేకరించి వాటిలో 30% జిల్లా ఆసుపత్రికి పంపడం జరుగుతుందని అన్నారు. రానున్న రోజులలో తణుకు జిల్లా ఆస్పత్రి ఒక మేజర్ హబ్ గా ఏర్పడి ప్రజలందరికీ ఇబ్బంది లేకుండా సేవలు అందించడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి .రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. తణుకు చుట్టూ ప్రక్కల పరిసర ప్రాంతాల వారు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్.డి.ఓ కతీబ్ కౌసర్ బానో, పశ్చిమ గోదావరి జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయాధికారి డా.పి.సూర్య నారాయణ, తణుకు జిల్లా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా.కె.సాయి కిరణ్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వల్లూరి గంగారావ్, సుంకర ప్రసాద్, డా.ఆయేషా ఖాన్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్యానల్ న్యాయవాదులు నియామకం పట్ల హర్షం





**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 29 నంది పత్రిక** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణం లోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయవాదులుగా పనిచేస్తున్న 5 మంది న్యాయవాదులను లీగల్ సర్వీస్ కమిటీ ప్యానల్ అడ్వకేట్స్ గా నియామకం చేస్తూ జిల్లా కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ప్యానెల్ న్యాయవాదులుగా షేక్ షాహినా బేగం, షేక్ బాబా ఫక్రుద్దీన్, రమాదేవి, సుదర్శన్, నరేంద్ర నియామకం అయ్యారు. ఈ సందర్భంగా బార అసోసియేషన్ న్యాయవాదులు వారికి అభినందనలు తెలిపారు.

## హ్యూమన్ రైట్స్ కుప్పం ఇన్చార్జిగా మణికంఠ



**చిత్తూరు జిల్లా బ్యూరో, (నంది పత్రిక ) జనవరి 29 కుప్పం :** కుప్పం నియోజకవర్గం లోని హ్యూమన్ రైట్స్ అవినీతి నిరోధక అసోసియేషన్ కుప్పం ఇన్చార్జిగా మణికంఠ ను జాతీయ అధ్యక్షులు మల్లారెడ్డి ఎన్నుకొన్నారు. మణికంఠ మాట్లాడుతూ... హ్యూమన్ రైట్స్ అవినీతికి నిరోధక అసోసియేషన్ లో నియోజకవర్గ పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కుప్పం నియోజకవర్గ స్థానిక ప్రజలకు ఏ సమస్య వచ్చినా హ్యూమన్ రైట్స్ అవినీతి నిరోధక సంస్థ తరఫున పోరాడుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నియోజక వర్గ స్థానిక ప్రజలు ఆశ వ్యక్తం చేసి మణికంఠకు శుభాకాంక్షలు తెలిపారు.

## కేంద్ర మంత్రిని కలిసిన డాక్టర్ సునీల్ రాజ్



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) జనవరి 29 :** కుప్పం ఇంజినీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డా. ఎన్. సునీల్ రాజ్ కేంద్ర నైపుణ్యాభివృద్ధి & ఉపాధి శాఖ మంత్రి, విద్యా శాఖ సహాయ మంత్రి శ్రీ జయంత్ చౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించడంపై దృష్టి సారించిన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల పై విస్తృతంగా చర్చించారు.విద్యారంగంలో 25 సంవత్సరాల సేవలు పూర్తి చేసుకున్నందుకు కుప్పం ఇంజినీరింగ్ కళాశాలను మంత్రి అభినందించారు. అలాగే పిఎంకెవై దశ1, దశ2లను విజయవంతంగా అమలు చేసినందుకు కళాశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. దేశంలో నైపుణ్యాధారిత విద్యను మరింత బలోపేతం చేయడం, యువతను ప్రోత్సహించడం దిశగా ఈ భేటీ కీలకంగా నిలిచిందని కుప్పం ఇంజినీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ డా. ఎన్. సునీల్ రాజ్ తెలియచేశారు

## కోటపాడు లో దోమలపై దండయాత్ర



**శిరివెళ్ల : (నంది పత్రిక)** మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో వాడవాడలా ఫాగింగ్ మిషన్ తో దోమలపై దండయాత్ర నిర్వహించినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి మనోహర్ పేర్కొన్నారు.గ్రామ సమీపంలో సాగునీరు ఉండడం గ్రామం చుట్టూ మాగాని పంటలు ఉండడం వల్ల దోమలు గ్రామంలోకి ప్రవేశిస్తున్నాయని గ్రామస్తులు తెలిపారు. వెంటనే స్పందించిన కార్యదర్శి దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలియజేశారు. పెరుగుతున్న దోమల ఉధృతిని తగ్గించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.కోటపాడు గ్రామంలో జరుగుతున్న ఫాగింగ్ పనులను స్వయంగా పాల్గొని పర్యవేక్షించారు. గ్రామంలోని ప్రతి వీధిలో ప్రతి మురుగు నీటి కాలువల వద్ద ఫాగింగ్ చేపించినట్లు తెలిపారు. గ్రామంలోని ప్రజలు నివాస పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పారిశుధ్య నిర్వహణలో సహకరించాలని కోరారు.కోటపాడు గ్రామ ప్రజలు తీసుకున్న ఫాగింగ్ చర్య పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

## చిరుత వస్తూనే ఉంది



**బండి ఆత్మకూరు నంది పత్రిక జనవరి 29 :** నల్లమల అడవి ప్రాంతానికి సమీపంలో ఉన్న నాయుడు చెరువు చెంచుగూడెం లోకి చిరుత వస్తూనే ఉంది. బుధవారం రాత్రి చిరుత పులి గూడెంలోకి ప్రవేశించి కుక్కలను ఎత్తుకొని పోయింది. గూడెంలో చిరుత పులి వస్తుందన్న సమాచారంతో అటవీ శాఖ అధికారులు రెండు రోజుల క్రితం అత్యంత ఆధునీకరణమైన రెండు కెమెరాలు గూడెం పరిసరాల్లో ఏర్పాటు చేశారు. కెమెరాలు ఏర్పాటు చేసిన పరిసరాల్లో చిరుత పులి సంచరిస్తే ఈ కెమెరాలు క్లిక్కుమనిపిస్తాయి. అటవీ అధికారులు ఏర్పాటుచేసిన కెమెరా పరిసరాల్లో కాకుండా ఇతర ప్రాంతంలో చిరుత ప్రవేశించి కుక్కలను ఎత్తుకెళ్లినట్లుగా సమాచారం. ఈ విషయాన్ని గుర్తించిన అటవీ సిబ్బంది కెమెరాలను మరో ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు

## ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన విజయవంతం చేయండి

### రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక )** జనవరి 29 కుప్పం నియోజకవర్గం, చెక్కు నత్తం పంచాయతీ పరిధిలో రాష్ట్ర మొదటిసారి కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి పంచాయితీ నాయకులు కార్యకర్తలకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ సందర్భంగా మణి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం కుప్పం పర్యటించిన నేపథ్యంలో చెక్కునత్తం పంచాయతీ పరిధిలోగల నాయకులు, కార్యకర్తలు ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలో విజయవంతం చేయాలని పేర్కొన్నారు. కుప్పం పర్యటనలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారని తెలిపారు.

# శ్రీశైలం దేవస్థానంలో ధర్మకర్తల మండలి సమావేశం




**శ్రీశైలం జనవరి 29 (నంది పత్రిక)** దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడుగారి అధ్యక్షన ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించబడింది. దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈనాటి సమావేశంలో మొత్తం 42 అంశాలు చర్చించబడ్డాయి. వీటిలో 39 అంశాలు ఆమోదించబడగా, 2 అంశాలను వాయిదా వేయడం జరిగింది. ఒక అంశం తిరస్కరించబడింది. సమావేశంలో తీసుకోబడిన ముఖ్యమైన నిర్ణయాల గురించి ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు వివరించారు. సామాన్య భక్తులకు సౌకర్యార్థం తిరుమలలోని పి.ఎ.సి - 5 తరహాలో పబ్లిక్ అమినిటీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి తీర్మానం. సామాన్య భక్తులకు మరింత సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు శని, ఆది, సోమవారాలు మరియు ప్రభుత్వ సెలవురోజులలో శ్రీస్వామివారి స్పర్శదర్శనాన్ని నిర్దిష్టవేళలో కేవలం ఉదయం మరియు రాత్రి మాత్రమే కల్పించేదుకు నిర్ణయం. మిగిలిన సమయమంతా కూడా అలంకార దర్శనానికి అవకాశం కల్పించడం దాత చేత శ్రీమల్లికార్జునస్వామివారి గర్భాలయంలో బంగారు తాపడంతో నూతనంగా రుద్రాక్ష మండపం ఏర్పాటుకు నిర్ణయం. శ్రీశైలంలో పర్యాటక మరియు రవాణా సౌకర్యాల అభివృద్ధి దృష్ట్యా సీప్లేన్ కార్యకలాపాల మౌలిక సదుపాయాల అభివృద్ధికగాను ఏరోడ్రమ్ టెర్మినల్ భవన నిర్మాణానికిగాను 1.06 సెంట్ల స్థలమును కేటాయించుటకు ఆమోదము. దేవస్థానములో వివిధ అభివృద్ధి పనులకు మరియు మౌలిక సదుపాయాల కల్పనకు అంచనాలు రూపొందించి తదుపరి సమావేశంలో చర్చించేందుకు నిర్ణయం ఆలయప్రాంగణములోని శ్రీస్వామివారి పాకశాలను ఆలయ సంప్రదాయరీతిలో కళాత్మకగా తీర్చిదిద్దేందుకు ఆర్నమెంటల్ పనులకు ఆమోదం. ఆలయప్రాంగణములోని శ్రీ అమ్మవారి పాకశాలను ఆలయ సంప్రదాయరీతిలో కళాత్మకగా తీర్చిదిద్దేందుకు ఆర్నమెంటల్ పనులకు ఆమోదం. క్షేత్రాన్ని దర్శించే భక్తుల సౌకర్యార్థం భక్తులరద్దీకనుగుణంగా బి.ఓ.టి ( బిల్ట్ ఆపరేట్ - ట్రాన్సఫర్ ) పద్ధతిలో పబ్లిక్ టాయిలెట్స్ మరియు స్నానపు గదుల నిర్మాణానికి నిర్ణయం శ్రీశైలదేవస్థానం క్షేత్రపరిధిలోని శౌచాలయాలను మరియు స్నానపుగదులను రెండు సంవత్సరాల కాలపరిమితితో సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వారిచే నిర్వహింపజేయాలని తీర్మానించడం ఘంటామఠ పునరుద్ధరణ సమయంలో లభించిన నూతన తామ్రశాసనాల వివరణ మరియు విశ్లేషణలను గ్రంథరూపములో ముద్రించేందుకు ఆమోదం.




## రబీలో సాగు పంటల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయండి.



**నంద్యాల సిటీ బ్యూరో జనవరి 29 ( నంది పత్రిక )** రైతులు రబీ సీజన్లో సాగు చేసే పంటల వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని నంద్యాల వ్యవసాయ అధికారి ప్రసాద రావు పేర్కొన్నారు. నంద్యాల మండలములోని కానాల, పుసులూరు గ్రామములలో జరుగుచున్న పంట నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ నంద్యాల మండలంలోని అన్ని గ్రామాల్లో పంట నమోదు కార్యక్రమం జరుగుచున్నదని, కావున మండలంలోని రైతులు వారి రైతుసేవ కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించి వారు రబీ కాలంలో సాగు చేసిన పంటలను తప్పనిసరిగా ఆన్లైన్లో (వ - పంటలో ) నమోదు చేసుకోవాలని సూచించారు. పంట నమోదు వలన ప్రకృతి వైపరీత్యాల వలన పంట నష్టపోయిన, ప్రభుత్వం ద్వారా పంట కొనుగోలుకు ఉపయోగ పడుతుందని తెలిపారు. అలాగే రైతులు వారు వేసిన పంట ఆన్లైన్లో నమోదు చేయబడినది లేనిది తెలుసుకొనే విధంగా రైతుల మొబైల్ ఫోను కు మూడు సార్లు సంక్షిప్త సమాచారం పంపబడుతుందని , ఆ విధంగా వారి పంట నమోదు వివరాలు ధృవీకరించగలరని తెలిజేశారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



**శ్రీశైలం జనవరి 29 (నంది పత్రిక)**లోకకల్యాణంకోసం దేవస్థానం ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది.ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయుల వారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు.వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు.

కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

## చౌడేశ్వరి అమ్మవా రిదేవస్థానంకు చందా

నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంకు నంద్యాల జిల్లా, నంద్యాల వాస్తవ్యులు ఎం. రితేష్ రెడ్డి ( నవోదయ కాంట్రాక్టర్) వారి కుటుంబ సభ్యులు గురువారం ఆలయ అభివృద్ధి కొరకు 25,000/- రూ చందాను ఆలయ కమిటీ చైర్మన్ పి.వి.నాగార్జున రెడ్డి,డెవలప్ మెంట్ కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షంలో ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు.



## వైసీపీ నాయకుని మృతి కి కాటసాని నివాళి

**బనగానపల్లె జనవరి 29నందిపత్రిక** బనగానపల్లె మండలం గోవిందిన్నె గ్రామానికి చెందిన శంకర్ రెడ్డి (వయసు 65 సంవత్సరాలు) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి విషయాన్ని తెలుసుకుని గురువారం వారి స్వగృహానికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. జిల్లా వైఎస్ఆర్పిపి యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి, సురా కిషోర్ కుమార్, రమేష్, బండికారి వెంకటయ్య, సుధాకర్ తదితరులు అయన వెంట ఉన్నారు.



# గ్రూప్ 2 పరీక్ష ఫలితాలలో సత్తా చాటిన జలకనూరు వాసి మనోహర్ బాబు.

## ఎక్సైజ్ విభాగంలో మనోహర్ బాబు ఎస్సైగా ఎంపిక. విజయం ఒక వ్యక్తికి కాదు.. సమాజానికి స్ఫూర్తి. అభినందనలు తెలిపిన వాల్మీకి బోయ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు.



**నందికొట్కూరు జనవరి 29( నంది పత్రిక)** గ్రూప్ 2 పరీక్ష ఫలితాలలో నందికొట్కూరు నియోజకవర్గం, మిడుతూరు మండలం జలకనూరు గ్రామ నివాసి అయిన బోయ చిన్న బాలన్న కుమారుడు మనోహర్ బాబు ఇటీవల విడుదలైన పరీక్ష ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎక్సైజ్ విభాగంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎస్సైగా ఎంపికయ్యారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా కఠోర శ్రమ, క్రమశిక్షణ లక్ష్యంపై అచంచలమైన విశ్వాసంతో అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చునని గ్రామీణ ప్రాంతానికి చెందిన మనోహర్ బాబు గ్రూప్ 2లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎక్సైజ్ ఎస్సై పోస్ట్ కు ఎంపికై రుజువు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలిచారు. ఈ సమాచారం తెలియడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామం నుంచి గవర్నమెంట్ ఉద్యోగం వరకు యువతకు మనోహర్ బాబు స్ఫూర్తి. : గుజ్జుల గౌరీశ్వర్ నాయుడు వాల్మీకి బోయ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. గ్రూప్ 2 ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎక్సైజ్ విభాగంలో ఎస్సై పోస్ట్ ఎంపిక కావడం జాతి బిడ్డగా గర్వకారణం, బోయ సమాజానికి గర్వకారణంగా నిలిచారని వాల్మీకి బోయల తరఫున వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. అనుకున్న లక్ష్యాలను సాధించాలి అంటే పేదరికం అడ్డు కాదని కఠోర శ్రమ క్రమశిక్షణ తో ప్రతిదీ సాధ్యమని మనోహర్ బాబు గ్రూపు2 ఫలితాల్లో సాధించిన ప్రతిభనే ఉదాహరణ అన్నారు. కొడుకు సాధించిన ప్రతిభతో తల్లిదండ్రులకు ఎంతో ఉత్సాహాన్ని నింపే విజయమని ప్రతి, చదువుకున్న యువత విజయం సాధించిన వారిని స్ఫూర్తిగా తీసుకొని తల్లిదండ్రులు సమాజం గర్వపడేలా ముందుకెళ్లాలని ఆయన సూచించారు.

# నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చెయ్యాలని ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె





## -సీఐటీయు

**నంద్యాల ప్రతినిధి. జనవరి 29 . (నంది పత్రిక ):** కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను అమలు చెయ్యాలని, మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం యధావిధిగా అమలు చేసి 200రోజులు పని కల్పించి, 600 రూపాయలు కూలి వేతనం ఇవ్వాలని,జి.రాం.జీ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 12న జరిగే సమ్మె ను జయప్రదం చేయడం కోసం సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని మున్సిపల్ కార్మికుల ను రెగ్యులర్ చేయాలని కోరుతూ సమ్మెలో పాల్గొంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ బండి శేషన్నకు అదేవిధంగా సివిల్ సప్లై స్టాక్ పాయింట్ ఇంచార్జి ప్రసాద్ గారికి సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కే మహమ్మద్ గౌస్, పి వెంకట లింగం, సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, వీరితో పాటు మున్సిపల్ యూనియన్ నాయకులు రంగనాథ్, బాలదుర్గన్న, రామాంజనేయులు, సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు గోపాల్ లతోపాటు కార్మికులు పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు, కార్పొరేట్ సంస్థలకు 10 లక్షల కోట్లకు పైగా రాయితీలను ఇచ్చి పేద ప్రజలకు అందించాల్సిన సంక్షేమ పథకాలను పూర్తిగా విస్మరించిందని ముఖ్యంగా బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా కుదింపు చేసి పరిశ్రమల యాజమాన్లకు కార్మికులను నయా బానిసలుగా చేసే విధంగా నాలుగు లేబర్ కోర్స్ ఉన్నాయని వాటి వలన కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేదని ముఖ్యంగా సమ్మె చేసే హక్కు కోల్పోవడం జరుగుతుందని యాజమాన్లు ఇచ్చింది తీసుకోవాలి అదనంగా పని గంటలు పెంచేలా వేతనాలను యాజమాన్ల కు నచ్చే రీతిలో ఇచ్చే పద్ధతిని అవలంబిస్తుందని యాజమాన్లకు నచ్చకపోతే కార్మికులను ఉద్యోగం నుండి తొలగించవచ్చని కార్మిక శాఖ కూడా ఏమి చేయలేదని వారికి ఎలాంటి అధికారాలు లేకుండా చేసిందని కార్మికులను రోబోలుగా చిత్రించే ప్రయత్నం చేస్తుందని ప్రపంచ దేశాలు సైతం ఎనిమిది గంటల పని విధానాన్ని అనుసరిస్తుంటే మన దేశంలోని కార్మికులు మాత్రం 13 గంటలు పాటు పనిచేయాలని చట్టాన్ని తీసుకురావడం చాలా దుర్మార్గమని

ఈ చట్టం ద్వారా కార్మికులు మరింతగా నష్టపోయి జీవచ్ఛవాలుగా మిగిలే అవకాశం ఉందని అన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ & ఔట్సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని, కనీస వేతనాలను అమలు చేయాలని,గత ప్రభుత్వ హయంలో చేసిన సమ్మె కాల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లై హమాలీ కార్మికులకు పెండింగ్లో జూట కోర్టు కేసులను

వెంటనే పరిష్కారం చెయ్యాలని,ప్రతి సంవత్సరం రెగ్యులర్గా ధరల కు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనడం జరుగుతుందని వెంటనే ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు.

# గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ వైద్యులు యొక్క సేవలు చాలా విలువైనవి.( డాక్టర్ కేజీ గోవిందరెడ్డి.

## ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ లో తాలూకా గ్రామీణ వైద్యుల సమీక్ష సమావేశం.



**నందికొట్కూరు జనవరి 29 ( నంది పత్రిక )** గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు వైద్య సేవలను అందించడంలో గ్రామీణ వైద్యులు చూపిస్తున్న చొరవ ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంటున్నాయని, అత్యవసర సమయంలో వారిచే సూచనలు ప్రజలకు ఎంతో దోహదపడుతున్నాయని డాక్టర్ కేజీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్ నందు గ్రామీణ వైద్యుల నందికొట్కూర్ తాలూకా అధ్యక్షుడు వెంకటరమణ ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కేజీ గోవిందరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు టి రాధాకృష్ణ, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు రొక్కం నాగేశ్వర్రెడ్డి, జి శ్రీనివాస యాదవ్, వర్క్ ఇన్ కమిటీ కార్యదర్శి, దీ దస్తగిరి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర అధ్యక్షుడు టీ రాధాకృష్ణ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులు కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఉండాలని , గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ వైద్యుల యొక్క సేవలు. గ్రామీణ వైద్యులకు గుర్తింపు కోసం సీఎం చంద్రబాబు నాయుడు తో కలవడం జరిగిందని, అందుకు తగిన విధంగా ఆయన కచ్చితంగా గుర్తింపు వచ్చేలా చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు వారు వెల్లడించారు. గ్రామీణ వైద్యులు తమ పరిధిలో మాత్రమే వైద్యం అందించాలని పలు సూచనలు ఆయన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు, కోశాధికారి సురేంద్ర, నందికొట్కూర్ గ్రామీణ వైద్య లు తాలూకా నాయకులు వనజ, మధు కుమార్, సలీం, ఎర్రన్న, ఏం ఏం భాష, రమణారెడ్డి, మల్లయ్య, వివిధ గ్రామీణ ప్రాంతాలకు చెందిన వైద్యులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ



**ఆళ్లగడ్డ ప్రతినిధి జనవరి 29, నంది పత్రిక** ఆళ్లగడ్డ ఆవోపా మహిళా విభాగం సేవానిది కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. గురువారం సేవాసదన్ లో స్వర్గీయ టంగుటూరు సుబ్బయ్య జ్ఞాపకార్థము ఆయన కుటుంబ సభ్యులు సునంద, సత్యనారాయణ 120 మంది మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు సుమారు 30 వేల విలువ గల దుప్పట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్ టి సి డి ఎం సుబ్రహ్మణ్యం, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి లుహాజరై దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పేదలకు సేవలు అందించడం ఆదర్శమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవోపా అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, సెక్రటరీ గోవిందరాజు, సభ్యులు పాల్గొన్నారు.



# బేతంచెర్ల పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు.

## వాడిన యెడల తగు చర్యలు తప్పవన్న కమీషనర్



**బేతంచెర్ల జనవరి 29 ( నంది పత్రిక ).** బేతంచెర్ల నగర పంచాయితి కమీ షనర్ డి. హరిప్రసాద్ గురువారం ఉదయం బేతంచెర్ల టౌన్ లో ప్లాస్టిక్ కవర్లు వాడే వారికి గట్టి హెచ్చరికలు చేశారు. చాలా సార్లు పట్టణంలో ప్లాస్టిక్ కవర్లు వాడరాదని నగర పంచాయితి కార్యాలయంలో ట్రేడర్స్ కు, కూరగాయల వ్యాపారస్థులకు, మాంస విక్రయదారులకు సమావేశాలు జరిపి, వివిధ రకాల వ్యాపారస్థుల కందరికి తెలియ జేయడం జరిగింది. ప్లాస్టిక్ రహిత పట్టణంగా బేతంచెర్ల టౌన్ ను తీర్చి దిద్దాలని,ఎన్నో విధాలుగా కమీషనర్ తోపాటు, నగర పంచాయితి చైర్మన్ సిహెచ్. చలం రెడ్డి,నగర పంచాయితీ సిబ్బంది కూడా ప్లాస్టిక్ కవర్లు వాడొద్దు అని ప్రచారాలతో పాటు,సమావేశాలు నిర్వహించి చెప్పడమైనది.కనుక గురువారం ఉదయాన్నే పరిశీలించిన కమీషర్ ప్లాస్టిక్ కవర్లు వాడే వారిని గుర్తించి, ఇక మీదట చర్యలు తప్పవని, చట్ట ప్రకారం జరిమానాలు వేయడం జరునని వ్యాపారస్థులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.

# ప్రజలు సంతృప్తి చెందేలా ప్రభుత్వ సేవలు అందించాలి..!!

## జిల్లా జేసీ డా. నిధి మీనా



**కడప, చీఫ్ బ్యూరో జనవరి 29 : నంది పత్రిక** ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని కార్యక్రమాలపై ప్రజల నుండి సంతృని వ్యక్తం చేసేలా.. ప్రభుత్వ సేవలను పారదర్శకంగా, బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా జేసీ డా. నిధి మీనా అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి సానుకూల ప్రజా దృక్పథం, పీఆర్&ఆర్డి, పంచాయతీ సేవలు, సివిల్ సప్లైస్, ఆర్&బి - ఏపీఎస్ఆర్టీసీ, రెవెన్యూ - రిజిస్ట్రేషన్ సేవలు, నీటిపారుదల - నీటిపారుదల నీటి సరఫరా, జీఎస్డబ్ల్యూఎస్ - జీఎస్డబ్ల్యూఎస్ సేవలు తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా జేసీ డా. నిధి మీనా హాజరయ్యారు. సిఎస్ వీసీ ముగిసిన అనంతరం సంబందిత అధికారులతో జేసీ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సూచనల మేరకు జిల్లాలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, ప్రత్యేక అమలు కార్యక్రమాలతో పాటు.. ప్రధానంగా పారదర్శకంగా పిజిఆర్ఎస్ అమలు, సజావుగా గ్యాస్ సరఫరా చర్యలు, ప్రజా రవాణా వ్యవస్థలో ప్రయాణీకులకు సంతృప్తికరమైన సేవలు అందించడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే.. ప్రజారోగ్యం, పారిశుద్ధ్యం, సీజనల్ వ్యాధులపై దృష్టి, మాధకద్రవ్యాల నిరోధం, గ్రామవార్డు సచివాలయాల్లో సేవల మెరుగు.. తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై క్రమం తప్పకుండా మీటింగ్స్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సీపీవో హజరతయ్య, సంబందిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పట్టణ, గ్రామీణ వైద్య సేవలు భేష్.. రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానం...



## యూరియా అందుబాటు, ధర, రవాణా శాఖ పన్నులు వసూలు, రెవిన్యూ సర్వీస్ లలో మొదటి మూడు స్థానాలు .. ప్రజా స్పందన నివేదికలో వెల్లడి... జిల్లా అధికారులు ప్రతి అంశంలో జిల్లాను ముందంజలో ఉండేలా కృషి చేయాలి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం: చీఫ్ బ్యూరో జనవరి 29, నంది పత్రిక** రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్ రానున్న 2027 జనాభా లెక్కల సేకరణ,175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు, డిస్పెన్సరీలు, ఐఎంఎస్ ఆసుపత్రుల నిర్మాణానికి భూమి కేటాయింపు, పాజిటివ్ పబ్లిక్ పెరసెప్షన్ అంశాలపై జిల్లా కలక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గీతా బాయి, డి సి హెచ్ ఎస్ పి.సూర్య నారాయణ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, వివిధ శాఖలు జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా ఆనంద్ మాట్లాడుతూ ముందుగా 2027 జనాభా లెక్కల సేకరణ సన్నాహక ఏర్పాట్లపై మాట్లాడుతూ జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ సక్రమంగా సజావుగా నిర్వహించేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆదిశగా కలక్టర్లు తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర సెన్సస్ డైరెక్టర్ తగిన మార్గదర్శకాలను జారీ చేయడం జరిగిందని వాటిని తుచ తప్పక పాటించి రానున్న జనాభా లెక్కల సేకరణ ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని కలక్టర్లకు స్పష్టం చేశారు. అంతకు ముందు రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 175 ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు ప్రక్రియ ప్రగతిని సిఎస్ విజయానంద్ కలక్టర్లతో సమీక్షించారు. తదుపరి డిస్పెన్సరీలు, ఐఎంఎస్ ఆసుపత్రుల నిర్మాణానికి భూమి కేటాయింపు తదితర అంశాలపై సమీక్షించారు. తొలుత 2025 డిసెంబర్ 25 నుండి జనవరి 26 వరకు జిల్లాలు వారీగా వివిధ అంశాలపై పాజిటివ్ పబ్లిక్ పెరసెప్షన్ సంతృప్తి స్థాయిలను ముఖ్య కార్యదర్శి వెల్లడించారు. దీనిలో వైద్య సేవలు అందుబాటు, యూరియా అందుబాటు, రవాణా శాఖ టాక్సు, అగ్నిమాపక శాఖ ఎన్ఓసి జారి, రెవెన్యూ శాఖ ఆర్ఓఆర్ లు, పట్టణ ప్రాంతాల్లో వీధిలైట్లు వెలగడం, మంచినీటి సరఫరా తదితర అంశాల్లో పశ్చిమగోదావరి జిల్లా మెరుగైన స్థానాలలో ఉంది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని దీనిపై మరింత ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. అదేవిధంగా ఈ పి టి ఎస్ ఫైల్స్ అప్లోడింగ్ పై అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నామని ఇకపై మరింత శ్రద్ధ తీసుకొని మంచి ప్రగతి చూపిస్తామన్నారు. జిల్లాలో ఎంఎస్ఎంఇ పార్కుల అంశంపై మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ భూములు అందుబాటులో లేనందున ప్రైవేటు డెవలపర్స్ తో నియోజకవర్గాల వారిగా ప్రజా ప్రతినిధులుతో కలిసి ఎస్ఎస్ఎల్ఈ పార్కుల స్థాపనకు అవగాహన కల్పిస్తున్నామని, ఈ సమావేశాల ద్వారా ప్రైవేటు డెవలపర్స్ నుండి మంచి స్పందన లభిస్తుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు.





# భీష్మ ఏకాదశి - గంగ పుత్రుల సంఘం సహకారంతో అన్న ప్రసాద వితరణ.



**బేతంచెర్ల జనవరి 29 ( నంది పత్రిక ).** భీష్మ ఏకాదశి పర్వదినం ను పురస్కరించుకొనిబేతంచెర్ల మండల గంగపుత్రుల సంఘము సభ్యుల సహకారంతోలయన్స్ క్లబ్ ఆఫ్ బేతంచెర్ల వారి ఆధ్వర్యంలో గురువారం నాడు స్థానిక శేషారెడ్డి సామాజిక ఆరోగ్య కేంద్రం ( ప్రభుత్వ ఆసుపత్రి ) నందు లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల గంగపుత్ర సంఘ సభ్యులు. వైద్యాధికారిణి డాక్టర్ వి. సాగరిక మరియు గంగపుత్ర సంఘ సభ్యులు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఏపీ హైకోర్టు కీలక నిర్ణయం

## ముగ్గురికి బెయిల్ మంజూరు..మరో ఇద్దరికి రద్దు

ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ఈ కేసులో నిందితులుగా ఉన్న సజ్జల శ్రీధర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడులకు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. అయితే.. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న రాజ్ కసిరెడ్డి, ముప్పిడి అవినాశ్ రెడ్డి బెయిల్ పిటిషన్లను మాత్రమం న్యాయస్థానం కొట్టివేసింది. బెయిల్ వచ్చిన ముగ్గురికి కోర్టు పలు షరతులను విధించింది. ప్రధానంగా పాస్‌పోర్టులను మేజిస్ట్రేట్ కోర్టులో సమర్పించాలని, న్యాయమూర్తి అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని ఆదేశించింది. అదే విధంగా బ్యాంక్ అకౌంట్లకు సంబంధించి కూడా పలు కీలక ఆదేశాలు జారీ చేసింది హైకోర్టు. ఈ షరతులకు సంబంధించి పూర్తి వివరాలు అందాల్సి ఉంది. ఇక ఈ కేసులో ఇప్పటికే ఐదుగురికి బెయిల్ మంజూరు అయిన విషయం తెలిసిందే. ఇందులో మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఓఎస్డీగా ఉన్న కృష్ణమోహన్ రెడ్డి, జగన్ సెక్రెటరీగా ఉన్న ధనుంజయ్ రెడ్డితో పాటు భారతీ సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్ప, రాజంపేట ఎంపీ అవినాశ్ రెడ్డి సహా మరొకరికి బెయిల్ వచ్చింది. తాజాగా మరో ముగ్గురికి కూడా బెయిల్ లభించింది. దీంతో ఈ కేసులో మొత్తం ఎనిమిది మందికి హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాదాపు వంద రోజుల తర్వాత సజ్జల శ్రీధర్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్ నాయుడులకు బెయిల్ ఇవ్వడంతో పాటు పలు షరతులను హైకోర్టు విధించింది.

## జనవరి 31న నిర్వహించనున్న డి.ఆర్.సి సమావేశానికి అన్ని అంశాలతో సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలి...

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**భీమవరం చీఫ్ బ్యూరో జనవరి 29 నంది పత్రిక** కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమై జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం (డీఆర్సీ) ఏర్పాట్లపై సమీక్షించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. డిఆర్సి సమావేశాన్ని జిల్లా ఇన్చార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని కేంద్ర, రాష్ట్ర మంత్రులు, రాజ్యసభ సభ్యులు, శాసనసభ్యులు, శాసన మండల సభ్యులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు హాజరు కానున్నట్లు తెలిపారు. సమావేశానికి హాజరయ్యే ముఖ్య అతిథులకు ప్రోటోకాల్ ఏర్పాటు, సమావేశంలో జిల్లా అధికారులతో చర్చించే అంశాలపై సన్నద్ధత, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, తదితర అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అందరి సమన్వయంతో డిఆర్సి సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో తిరుమల కల్తీ లడ్డు ఘటనకు నిరసనగా దేవాలయం శుద్ధి చేసిన టీడీపీ నాయకులు



**నందికొట్కూరు జనవరి 29 ( నంది పత్రిక)** గత వైసిపి ప్రభుత్వం లో తిరుమల తిరుపతి దేవస్థాన ప్రసాద లడ్డు తయారి లో జరిగిన ఘోర అవకతవకలకు నిరసనగా గురువారం నందికొట్కూరు పట్టణంలోని శ్రీశ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం నందు టిడిపి సీనియర్ నాయకులు మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. గత వైసిపి పాలకులు చేసిన తప్పిదాల వల్ల పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం నందు లభించే లడ్డు ప్రసాదం కల్తీ కావడంపై సుప్రీంకోర్టు సిట్ దర్యాప్తు ద్వారా నిజాన్ని నెగ్గు తేల్చడం జరిగిందనీ వారికి భగవంతుడు తగిన రీతిలో బుద్ధి చెబుతాడని, కూటమి ప్రభుత్వ పాలన తీరుపై వక్రబుద్ధి ఆరోపణలు మానుకోవాలని టిడిపి సీనియర్ నాయకులు మండ్రా సురేంద్రనాథ్ రెడ్డి హితవు పలికారు. కోట్లాది మంది భక్తాది ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా కుట్రపూరితంగా దోచుకోవాలన్న తపనతో పవిత్రంగా భావించే ప్రసాదమైన లడ్డు ను కల్తి చేయడం సిగ్గుచేటని , అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ కన్వీనర్ భాస్కర్ రెడ్డి, బిజెపి నాయకులు దామోదర్ రెడ్డి, జనసేన నాయకులు నల్లమల్ల రవికుమార్, రాష్ట్ర యాదవ సంఘం డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు షకీల్ అహ్మద్, సొసైటీ చైర్మన్ ముర్తు జావలి, కౌన్సిలర్స్ రబ్బాని జాకీర్, ధర్మారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మద్దిలేటి, జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రసన్న లక్ష్మి, పట్టణ మహిళా అధ్యక్షురాలు మీనాక్షి దేవి, డాక్టర్ వనజ, అనురాధ, రూబియా, టిడిపి నాయకులు రజిని కుమార్ రెడ్డి, శేఖర్, ఆర్ట్ శ్రీను,అబ్దుల్లా, కళాకర్, షాలిబాషా, గోవర్ధనగిరి, శ్రీకాంత్ గౌడ్,హుస్సేన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతే లక్ష్యం

**విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న కర్నూలు పోలీసులు.**

**మహిళల భద్రత కు పటిష్ఠ చర్యలు చేపట్టిన కర్నూలు పోలీసులు.**



**కర్నూలు నంది పత్రిక....** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు , సచివాలయ మహిళా పోలీసులతో కలిసి సమావేశాలు నిర్వహించారు.ఆయా పోలీసుస్టేషన్ ల పరిధులలోని గ్రామాలను , పాఠశాలలను, కళాశాలలను సందర్శించారు. మహిళల భద్రత , రక్షణ కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినులకు సైబర్ నేరాలు, శక్తి యాప్,సోషల్ మీడియా పై అవగాహన కల్పించారు. ఎక్కడైనా ఏమైనా సమస్యలు ఉంటే వారి భద్రత కోసం డయల్ 100, 112, 1930 వంటి హెల్ప్‌లైన్ నంబర్లుకు గాని, స్థానిక పోలీసులకు గాని సమాచారం అందించాలని వివరించారు.ఎమైనా సమస్యలు ఉంటే మహిళలు, బాలికలు భయపడకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలన్నారు.పోలీస్ సేవల గురించి వివరించారు. వాటికి ఏ విధంగా స్పందించాలో తెలియజేశారు. నేర నివారణ చర్యల పైఅవగాహనకల్పించారు.విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, అనుమానాస్పద ఘటనలు ఎదురైనప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు




# పీఎం ఆవాస్ యోజన.. ఎన్టీఆర్ గృహ లబ్ధిదారులకు తక్షణమే పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలి.

**పిక్కిలి వెంకటేశ్వర్లు.**

**సిపిఐ ఎమ్. ఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర నాయకులు.**



**నందికొట్కూరు జనవరి 29( నంది పత్రిక )** ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఎన్టీఆర్ గృహ లబ్ధిదారులకు తక్షణమే పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరుతూ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ గురువారం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలు అందుకోవాలి అంటే అధికారులే అడ్డంకిగా మారారని పట్టణంలో ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ ఓసి వర్గాలకు చెందిన పేద ప్రజలకు సుమారుగా 400 గృహాలు మంది అయినప్పటికీ, హౌసింగ్ అధికారులు వర్క్ ఆర్డర్లు ఇచ్చిన, స్థల ధ్రువీకరణ పొజిషన్ సర్టిఫికెట్ లబ్ధిదారులకు ఇవ్వడంలో రెవిన్యూ అధికారులు నిర్లక్ష్యం వహించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్న గృహ నిర్మాణ లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్ జారీ చేయబడలేదని రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం తగదని వారు హెచ్చరించారు. ఈ విషయంలో జిల్లా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని, పేద ప్రజలకు తన సొంత స్థలంలోనే గృహాలు నిర్మించుకొనుటకు కల్పించిన అవకాశం ప్రజలు అందుకోలేకపోతున్నారని అందుకు ప్రభుత్వ అధికారులే అడ్డంకి గా మారడం చాలా బాధాకరమన్నారు. ఇప్పటికే గృహాలు మంజూరైన లబ్ధిదారులు పునాదులు వేసి బేస్ మట్టం పూర్తి చేశారని, రెండు లక్షల వరకు ఖర్చు చేసినప్పటికీ అవసరమైన పొజిషన్స్ సర్టిఫికేట్ రాకపోవడంతో మంజూరైన ఇల్లు రద్దు అవుతాయమోనన్న భయాందోళనలో ఉన్నారని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వారు తహసిల్దార్ శ్రీనివాసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ తాలూకా నాయకులు లింగాల శ్రీనివాసులు, కాటే పోగు సోమన్న, వేల్పుల ఏసన్న, ఎం నారాయణ, షికారి మధు, ఏబీయం పాలెం రాజేష్, అఖిలభారత ప్రగతిశీల మహిళా నాయకురాలు ఎస్ బేబీ, మూర్తి జాబి, నాగేంద్రమ్మ, మణి కుమారి, మరియు గృహ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డును కల్తీ చేసి వైసిపి మహా పాపం చేసింది







**వైసీపీ హయాంలో పాలు లేకుండా నెయ్యి తయారుచేసారు**

**కోయిలకుంట్ల లో కూటమి నేతల మీడియా సమావేశం**

**కోయిలకుంట్ల జనవరి 29నందిపత్రిక** తిరుమల లడ్డును కల్తీ చేసి వైసీపీ మహా పాపం చేసిందని కూటమి నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు కూటమి నాయకులు మంత్రి బీసి జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం కోయిలకుంట్ల లో కల్తీ నెయ్యి పై పోస్టర్న్ ప్రదర్శించారు.మీడియా సమావేశంలో మాట్లాడారు సిట్ దర్యాప్తు సంస్థ తిరుమల లడ్డులో కల్తీ జరిగిందని నివేదిక ఇచ్చిందని కూటమి నాయకులు అన్నారు. అంతకు ముందు వారు ముందుగా ఆలయ చైర్మన్ గుద్దేటి చిన్న వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో శ్రీ పాండురంగ స్వామిని దర్శించుకున్న అనంతరం బనగానపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ కాట్రెడ్డి మల్లికార్జున రెడ్డి, గడ్డం నాగేశ్వర్రెడ్డి, కరిమద్దుల మురళీకృష్ణ, పేరా శ్రీధర్ రెడ్డి,గడ్డం అమర్నాథ్ రెడ్డి జనసేన నాయకులు మీడియాతో మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదం లడ్డు కల్తీ జరిగిందని ఒక దర్యాప్తు సంస్థ ఇచ్చిన నివేదిక ఆధారంగా సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కల్తీ లడ్డు వ్యవహారాన్ని సిట్ విచారణకు ఆదేశించడంతో సిట్ తాజాగా తిరుమల లడ్డులో కల్తీ జరిగిందని నివేదిక ఇచ్చిందని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వానికి సిట్ ఎటువంటి క్లియరెన్స్ ఇవ్వలేదని కల్తీ జరిగిందని నివేదిక ఇచ్చిందని విమర్శించారు. వైసీపీ పాలనలో 1.61 కోట్ల కిలోల నెయ్యి కొనుగోలు చేసి 60 లక్షల కిలోల కల్తీ నెయ్యితో 20 కోట్ల శ్రీవారి లడ్డు ఇతర ప్రసాదాలు తయారుచేసి మహా పాపం చేశారని అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం తిరుమల ప్రతిష్టకు కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్ మోహన్ రెడ్డి, కొమ్ము రాజు, పూజారి బాలరాజు, రొక్క ఏసయ్య,కోవెలకుంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చెన్న కృష్ణుడు, రహమతుల్లా, ఉమాకాంత్, వాసగిరి జములయ్య, వాసగిరి అమర్నాథ్, అరుణ్ కుమార్, మధుబాబు, నడిపెన్న, వెంకటేష్ టిడిపి కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# రాష్ట్రంలో పెరుగుతున్న వంధ్యత్వ సమస్యలకు ఆధునిక చికిత్స

**రాజమండ్రిలో నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ కేంద్రం ప్రారంభం**

**రాజమండ్రి, నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్‌లో పెరుగుతున్న వంధ్యత్వ సమస్యలకు పరిష్కారం చూపే దిశగా నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ రాజమండ్రిలో తన తొలి కేంద్రాన్ని ప్రారంభించింది. ఇప్పటికే గుంటూరు, విజయవాడ, విశాఖపట్నంలో సేవలు అందిస్తున్న నోవా ఐవీఎఫ్, ఈ కేంద్రంతో రాష్ట్రంలో తన సేవలను మరింత విస్తరించింది.ఈ కొత్త కేంద్రంలో ఎలక్ట్రానిక్ విట్‌నెస్సింగ్ సిస్టమ్ అనే అత్యాధునిక విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ సిస్టమ్ ద్వారా ఐవీఎఫ్ ప్రక్రియలో దంపతుల అండాలు, వీర్యకణాలు కలిసిపోయే అవకాశాన్ని పూర్తిగా తగ్గించవచ్చని వైద్యులు తెలిపారు.రాజమండ్రి కేంద్రంలోని ఫెర్టిలిటీ నిపుణులు గమనించిన ప్రకారం, ఇటీవల మహిళల్లో అండాల నాణ్యత, పరిమాణం తగ్గుతోంది. ఆశ్చర్యకరంగా 2530 ఏళ్ల యువతుల్లో కూడా ఈ సమస్య కనిపిస్తోందని తెలిపారు. అలాగే మొత్తం వంధ్యత్వ కేసుల్లో దాదాపు 40 శాతం వరకు పురుషుల్లోని సమస్యలే కారణమవుతున్నాయని వెల్లడించారు. కీటకనాశకాలు కలిసిన కూరగాయలు, పండ్లు వినియోగించడం, అనారోగ్యకర జీవనశైలి ఇందుకు ప్రధాన కారణాలుగా భావిస్తున్నారు. నోవా ఐవీఎఫ్‌లో జరుగుతున్న ఐవీఎఫ్ చికిత్సల్లో కనీసం 80 శాతం వరకు దంపతుల స్వంత అండాలు, వీర్యకణాలతోనే చికిత్స (సెల్ఫ్ సైకిల్) నిర్వహిస్తున్నట్లు నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ సీఈవో శోభిత్ అగర్వాల్ తెలిపారు.ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, విజయవాడ, విశాఖపట్నంతో పాటు ఇప్పుడు రాజమండ్రిలోనూ సేవలు అందిస్తున్నాం. దేశవ్యాప్తంగా నోవా ఐవీఎఫ్‌కు 68కి పైగా నగరాల్లో 120కు పైగా కేంద్రాలు ఉన్నాయి. రాజమండ్రి, పరిసర గ్రామాల దంపతులకు పారదర్శకమైన, నైతిక విలువలతో కూడిన ఫెర్టిలిటీ చికిత్స అందించడమే మా లక్ష్యం. ప్రతి జంట సమస్య వేరు కాబట్టి చికిత్స కూడా వారి వారి అవసరాలకు అనుగుణంగా ఉండాలి" అని ఆయన చెప్పారు.ఇర్రెగ్యులర్ పీరియడ్స్ ని నిర్లక్ష్యం చేయకూడదని, ఇవి పీసీఓఎస్ వంటి హార్మోన్ల అసమతుల్యతకు సంకేతంగా ఉండవచ్చని వైద్యులు హెచ్చరిస్తున్నారు. కీటకనాశకాలు, రసాయన ఎరువులకు దీర్ఘకాలంగా గురికావడం వల్ల పురుషుల్లో వీర్యకణాల నాణ్యత, మహిళల్లో ఎగ్స్ ఆరోగ్యం దెబ్బతింటోందని తెలిపారు. అంతేకాకుండా 1015 శాతం వంధ్యత్వ సమస్యలకు అధిక బరువు (ఊబకాయం), మరో 10 శాతం కేసులకు మధుమేహం కారణమవుతున్నాయని చెప్పారు. పోషకాహార లోపాలు కూడా ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ రాజమండ్రి కేంద్రంలోని ఫెర్టిలిటీ నిపుణురాలు డాక్టర్ శ్రీ విద్య మాట్లాడుతూ, "35 ఏళ్లలోపు మహిళలు సంవత్సరం పాటు ప్రయత్నించినా గర్భం దాల్చకపోతే, అదే 35 ఏళ్లు దాటిన మహిళలు అయితే ఆరు నెలల్లోనే ఫెర్టిలిటీ నిపుణులను సంప్రదించాలి. చాలా మంది దంపతులు 1012 ఏళ్ల పాటు ప్రయత్నించి, చివరకు ఆలస్యంగా మా వద్దకు వస్తున్నారు. వయస్సు పెరిగే కొద్దీ చికిత్స సక్సెస్ తగ్గే అవకాశం ఉంటుంది" అని చెప్పారు.కేవలం




వంధ్యత్వమే కాకుండా, వరుసగా గర్భస్రావాలు, పలు ఐవీఎఫ్ వైఫల్యాలు ఎదుర్కొంటున్న దంపతులు కూడా సంప్రదించవచ్చని తెలిపారు. అవసరం ఉన్నప్పుడే ఐవీఎఫ్ సూచిస్తామని, ప్రతి ఒక్కరికీ ఒకే విధమైన చికిత్స ఇవ్వమని స్పష్టం చేశారు.పురుషుల్లోనూ సమానంగా వంధ్యత్వ సమస్యలు ఉంటాయి. అందుకే భార్యాభర్తలు ఇద్దరూ కలిసి పరీక్షలు చేయించుకోవాలి. వంధ్యత్వం కూడా గుండె, మూత్రపిండాల సమస్యల మాదిరిగానే ఒక వైద్య సమస్య. దీనిపై సంకోచం అవసరం లేదు. సమయానికి చికిత్స తీసుకుంటే మంచి ఫలితాలు సాధ్యమవుతాయి" అని ఆమె అన్నారు.రాజ మండ్రిలోని నోవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ కేంద్రం అత్యాధునిక ఐవీఎఫ్ ల్యాబ్, ఆధునిక సాంకేతికతలు, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వైద్య విధానాలతో సమగ్ర ఫెర్టిలిటీ సేవలు అందించేందుకు సిద్ధంగా ఉందని సంస్థ తెలిపింది.

## జగన్ హయాంలో ఫిష్ ఆంధ్ర పేరుతో కోట్ల దోపిడీ

**మత్స్యకారులను పూర్తిగా మోసం చేశారు**

**వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

జగన్ హయాంలో ఫిష్ ఆంధ్ర పేరుతో కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహించారు. జగన్ హయాంలో చాలా బకాయిలు పెట్టడంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని ఆయన తెలిపారు. ఈమేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లల్లో మత్స్యకారులకు తీరని అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. వారికి కేటాయించిన డబ్బులు ఇతర వాటికి ఉపయోగించారని మండిపడ్డారు. వైసీపీ హయాంలో వల, తెప్ప ఏవీ ఇవ్వలేదని దుయ్యబట్టారు. చిరిగిన వలను కుట్టుకోవడానికి కూడా నిధులు ఇవ్వలేదని విమర్శించారు. విజయవాడలో గురువారం ఏపీ ఫిషరీస్ చైర్మన్, డైరెక్టర్‌ల ప్రమాణ స్వీకార సభ జరిగింది. ఏపీ ఆఫ్కాఫ్ చైర్మన్‌గా యాటగిరి రాంప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సభలో మంత్రులు అచ్చెన్నాయుడు, సవిత, ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఇతర రాష్ట్రాల్లో ఫిషరీస్ సొసైటీ వృద్ధి చెందిన తీరుపై అధ్యయనం చేస్తామని తెలిపారు. ఏపీలో మంచి ఫలితాలు సాధించేలా శిక్షణ ఇప్పిస్తామని చెప్పుకొచ్చారు. 2019కి ముందు చంద్రబాబు మత్స్యకారుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని ప్రస్తావించారు. కూటమి ప్రభుత్వంలో ఒక్కొక్కటిగా సరిచేస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. పాత బకాయిలను కూడా ఈ ప్రభుత్వం చెల్లిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం అందించే సహకారంతో మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఛైర్మన్, డైరెక్టర్ అని కాకుండా అందరూ కలిసి మత్స్యకారులు అభివృద్ధి కోసం కృషి చేయాలని సూచించారు. బీసీల్లో ఉన్న అన్నికులాల వారు ఆర్థికంగా ఎదగాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వం చేసిన దుర్మార్గాల వల్ల ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు వచ్చాయని తెలిపారు. వైసీపీ హయాంలో మత్స్యకారుడు చనిపోతే వారికి రూ.5లక్షల పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కానీ ప్రస్తుతం ఆర్థిక సాయం అందించామని తెలిపారు. ఈ 18 నెలల్లో మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం ఎంతో సాయం అందించిందని వివరించారు. భవిష్యత్తులో ఈ ప్రభుత్వం మత్స్యకారులకు పూర్తిగా అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు భరోసా కల్పించారు.

# కరివేన సత్రం కట్టడాలను అర్ధాంతరంగా కూల్చి వేసిన ఏసీ చంద్రశేఖర్ రెడ్డి ని సస్పెండ్ చేయాలి

**శ్రీశైలం లోని అఖిల భారతీయ బ్రాహ్మణ కరివేన నిత్యాన్నదాన సత్రానికి 120 ఏళ్ళ చరిత్ర కలిగినది**

**కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలనే ఉద్దేశంతో ఏసీ చంద్రశేఖర్ రెడ్డి కుట్రకు పాల్పడి వుంటాడు**

**ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు కోనూరు సతీష్ శర్మ**



గుంటూరు జనవరి 29 గురువారం,ప్రతి రోజు శ్రీశైలం లో బ్రాహ్మణులకు బ్రహ్మనేతరులకు, వందలదిమంది యాత్రికులకు అన్నదానం చేస్తున్నారు, అన్నపూర్ణ మాత గా వెలిసినది, సత్రం తూర్పు వైపు 70 సంవత్సరాల క్రితం అన్నదాన భవనం, వేదపాఠశాల, శివాలయం, గోశాల నిర్వహిస్తున్నారు, భవనం సిద్ధిలావస్థ లో వున్నందున వేదపాఠశాల, శివాలయం, అన్నదానం భవనం,నిర్మాణం తొలగించడం జరిగినది కొత్త వేదపాఠశాల, శివా లయం, అన్నదానం భవనం నిర్మాణానికి దేవస్థానం అనుమతి కోరడమైనది, వారు నంది సర్కిల్ నందు కరివేన స్థలము లో 20 సెంట్లు తీసుకొని కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అనుమతి ఇవ్వగా, కాంపౌండ్ వాల్ నిర్మించడము జరిగినది, కన్స్ట్రక్షన్ పర్మిషన్ ఇస్తామన్నారు, బుధవారం కమిటీ కోశాధికారి హరిహరరావు, వైస్ ప్రెసిడెంట్ మారుతీ ప్రసన్న, సహా కార్యదర్శి రామకృష్ణ, గారు విజయవాడలో కమీషనర్ ఎండోమెంట్ విజయవాడ వారిని కలిసి రిప్రజెంటేషన్ ఇచ్చి వివరించి చెప్పగా సానుకూలంగా స్పందించారు, ఆకస్మాత్తుగా, గురువారం శ్రీశైలం దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్, చంద్ర శేఖర్ రెడ్డి ఉదయం ప్రొక్లెయిన్ తీసుకొని వచ్చి ఎటువంటి నోటీసు లేకుండా, కనీసం కమిటీ వారికి సమాచారం ఇవ్వకుండా దౌర్జన్యంగా సత్రం కాంపౌండ్ వాల్ ను ధ్వసం చేసి పడగొట్టారు సత్రం సిబ్బంది ఎంత రిక్వెస్ట్ చేసిన దుర్భాషలాడినారు , ఇది యావత్తు బ్రాహ్మణ జాతి ముక్త కంటం తో కండిస్తున్నాము, ఏసీ చంద్ర శేఖర్ రెడ్డి పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి, ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్మాణం కు అనుమతిని మంజూరు చేయాలని కోనూరు సతీష్ శర్మ కోరారు.

# ప్రజాసేవలో వినయం కీలకం

**నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు**



కర్నూలు నంది పత్రిక.... నగరపాలక సంస్థకు వచ్చే ప్రజలతో వినయంగా వ్యవహరించడం, ప్రతి దరఖాస్తును సహనంతో పరిశీలించడం అత్యంత కీలకమని నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు అన్నారు. గురువారం నగరపాలక కార్యాలయంలోని జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీ విభాగాన్ని ఆయన అకస్మికంగా తనిఖీ చేసి, పలు దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడంతో పాటు విధి వేళల్లో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. నగరపాలక సంస్థకు మంచి పేరు తీసుకొచ్చేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు.

# మత సామరస్య చైతన్య వేదిక ఆధ్వర్యంలో శివ మాలాధారులకు భిక్ష.



బేతంచెర్ల జనవరి 29 ( నంది పత్రిక ). బేతంచెర్ల పట్టణ శివారులోని శ్రీ కృష్ణ బృందావనం ఆలయం దగ్గర లో ఉన్న,శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో శివ దీక్షా మాలాధారులకు, బేతంచెర్ల మత సామరస్య వేదిక సభ్యుల ఆధ్వర్యంలో గురువారం నాడు భిక్షా కార్యక్రమం నిర్వహించారు.మత సామరస్య వేదిక సభ్యులను గురు స్వాములు మాదినేని నారాయణస్వామి, నాగరాజు, శివ మాలాధారులు సంతోషం తో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వ మతాల, సర్వ కులాల, సర్వ భాషల సామారస్యమే భారత దేశం. మన మందరమూ భారతీయులమే అని అన్నారు.



# నంద్యాల జిల్లా కలెక్టర్ ఎస్పి చేతుల మీదుగా ప్రశంశా పత్రం.

బేతంచెర్ల జనవరి 29 ( నంది పత్రిక ). స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ ( బేతంచెర్ల ) గా విధులు నిర్వహిస్తున్న సూర్య నారాయణ కు, 77వ గణ తంత్ర దినోత్సవం సందర్భంగా, ఉత్తమ ప్రతిభ ప్రశంశా పత్రమును నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా, ఎస్ పి.సునీల్ షేరాన్ ల చేతుల మీదుగా ప్రశంసా పత్రమును అందుకున్నారు. బేతంచెర్ల పోలీసు వారందరూ స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ సూర్య నారాయణ అభినందించారు.



# కేసముద్రం మున్సిపాలిటీలో 2వ రోజు 58 నామినేషన్లు దాఖలు.

కేసముద్రం, జనవరి 29(నంది పత్రిక): కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు రెండవ రోజు 58 నామినేషన్ దాఖలయ్యాయి. అధికార కాంగ్రెస్ నుండి 24, ప్రతిపక్ష బిఆర్ఎస్ నుండి 23, బిజెపి నుండి 6, స్వతంత్ర అభ్యర్థులు ఐదుగురు నామినేషన్లు దాఖలు చేశారు. ఒకటో వార్డులో కాంగ్రెస్ నుండి ఒకటి, బిఆర్ఎస్ నుండి రెండు, రెండవ వార్డ్ లో కాంగ్రెస్ నుండి ఒకటి, బిఆర్ఎస్ నుండి రెండు, మూడో వార్డులో కాంగ్రెస్ నుండి రెండు, బిఆర్ఎస్ నుండి రెండు, నాల్గవ వార్డుకు కాంగ్రెస్ నుండి ఒకటి, బిఆర్ఎస్ నుండి రెండు, ఏడవ వార్డుకు కాంగ్రెస్ నుండి మూడు, బిఆర్ఎస్ నుండి ఒకటి, ఎనిమిదవ వార్డుకు కాంగ్రెస్ నుండి ఒకటి, బిఆర్ఎస్ నుండి ఒకటి, 9వ వార్డులో బిజెపి ఒకటి, బిఆర్ఎస్ ఒకటి, స్వతంత్ర అభ్యర్థి ఒకటి, పదవ వార్డులో కాంగ్రెస్ నుండి రెండు, బిఆర్ఎస్ నుండి ఒకటి, 11వ వార్డులో బిజెపి 1, కాంగ్రెస్ రెండు, బిఆర్ఎస్ ఒకటి, స్వతంత్రులు ఒకరు, 12వ వార్డులో కాంగ్రెస్ రెండు, బిఆర్ఎస్ రెండు, స్వతంత్రులు ఒకటి, 13వ వార్డులో బిజెపి ఒకటి, కాంగ్రెస్ రెండు, బిఆర్ఎస్ రెండు, స్వతంత్రులు ఒకటి, 14వ వార్డులో బిజెపి రెండు, కాంగ్రెస్ 4, బిఆర్ఎస్ 3, స్వతంత్రులు ఒక్కటి, 15వ వార్డులో బిజెపి ఒకటి, కాంగ్రెస్ రెండు, బిఆర్ఎస్ ఒకటి, 16వ వార్డులో కాంగ్రెస్ ఒకటి, బిఆర్ఎస్ రెండు నామినేషన్లు దాఖలు చేయగా, ఐదు, ఆరవ వార్డులో కనీసం ఒక్క అభ్యర్థి కూడా నామినేషన్ దాఖలు చేయలేదు. నేడు చివరి రోజు కావడంతో భారీగా నామినేషన్లను అభ్యర్థులు దాఖలు చేసే అవకాశం ఉంది.




# బద్వేల్ నియోజకవర్గం లోని అధిక ధరలకు అమ్ముతున్న ఎరువుల డీలర్ల పై చర్యలు తీసుకోవాలి.సిపిఐ డిమాండ్




బద్వేల్ జనవరి 29 (నంది పత్రిక): ఎరువులు అధిక రేట్లతో అమ్ముతున్న దొంగడీలర్లను అరెస్టు చేసి రైతులనుఆదుకోవాలని ,సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బద్వేల్ నియోజకవర్గం లో ఎరువుల డీలర్లు, యూరియా, పాస్పెట్, పురుగు మందులు అధిక రేట్లతో రైతుల వద్ద ముక్కు పిండి వసూలు చేయడం చాలా దారుణమని సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ పోరుమామిళ్ల పట్టణంలో సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో అధికారులపై, ఎరువుల దుకాణ యజమానులపై ఆగ్రహం చెందారు. ఈ సందర్భంగా బద్వేల్ నియోజకవర్గం లో ప్రతి చెరువు నిండుకుండలా ఉండి అన్ని ప్రాంతాలలో ఒకేసారి వర్రీ, చోద్ద, మిరప, పత్తి, అరటి లాంటి పంటలకు ,అవసరమైన యూరియా, పాస్పెట్,, గుళికలు , పురుగు మందులు అవసరం అదునుగా,,అందులో యూరియా 450 రూపాయలు అధిక రేట్లు తో అమ్మడం. ఒకపక్క అయితే,మరోపక్క సచివాలయాల్లో రైతుకు అవసరమైన ఎరువులు పురుగుల మందులు ఎప్పుడు వస్తాయో, ఎప్పుడు అయిపోతాయో, అర్థం కాని అయోమయ పరిస్థితిలో రైతులు ఉన్నారని వారన్నారు. అలాగే సచివాలయాల్లోకి వచ్చిన ఎరువులు కొంతమంది బడా బాబులకు మాత్రం రాత్రికి,రాత్రి టక్టర్లు ఆటోలతో తోలడం, చిన్న చిన్న సన్న కారు రైతులకు ఎప్పుడు సచివాలయం వద్దకు వెళ్లిన స్టాక్ వచ్చింది, అయిపోయినాయి అన్న పదము తప్పవేరొక పదం సచివాలయంలో ఉన్న సిబ్బందికి రావడం లేదు, రబీ పంటలకు అవసరమైన వాటి కోసం రైతులు అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని దుకాణ యజమానులు ప్రభుత్వ రేటు కంటే 266 ప్రభుత్వ రేటు ఉంటే దాదాపు 400 నుండి 450 రూపాయలు రైతుల నుండి దౌర్జన్యంగా లాక్కున్న విధముగా వసూలు చేయడం చాలా బాధాకరం అని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ప్రభుత్వం ఒక వైపు రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు పురుగుమందులు అందుబాటులో ఉన్నాయి ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని చెప్తుంది .

మరి బజారులోకెళితే రైతుల జేబులకు చిల్లులు పడుతున్నాయి దీని వ్యవసాయ అధికారులు పరిశీలన చేసి బ్లాక్ మార్కెట్లో అమ్ముతున్న దుకాణదారుల పైన క్రిమినల్ కేసులు బుక్ చేసి వారి లైసెన్సులను రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా డిమాండ్ చేస్తున్నది. ఇలాగే దుకాణాల దారులు వ్యవహరిస్తే రైతులతో కూడి ఆందోళన బాట పెట్టాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాం తక్షణం ఏడి గారు ఏవో గారు దుకాణదారుల పైన దృష్టి పెట్టి వారి పైన తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ గా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమం లో

సిపిఐ మండల సహాయ కార్యదర్శి కోడూరు కేశవ, సఫా, పీరయ్య, చాంద్ భాష, రాయప్ప, నబి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ట్రైబల్ ఖేలో ఇండియా పోటీలకు ఎంపిక.



కేసముద్రం, జనవరి 29(నంది పత్రిక): ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో నిర్వహించనున్న మొట్టమొదటి ట్రైబల్ ఖేలో ఇండియా పోటీలకు కేసముద్రం మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల విద్యార్థులు ఆరుగురు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ కె హర్షిత, పిఈటి విజయనిర్మల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హన్మకొండలోని జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించిన పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన చేసి జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. జాతీయస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు భవిత శ్రీ, నందిని, అనూష, కృష్ణకుమారి, వి నందిని, మీరాబాయి, పి ఈ టి విజయనిర్మలను జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అభినందించారు.

# జర్నలిస్టు నుంచి ప్రజాసేవకుడిగా పోటీ చేస్తున్న రాజేష్ యాదవ్.



కేసముద్రం, జనవరి 29(నంది పత్రిక):కేసముద్రం మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ 11వ వార్డు అభ్యర్థిగా వేల్పుల రాజేష్ యాదవ్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పలు అంశాలపై స్పందించారు. తాను జర్నలిస్టు వృత్తిలో ఉండి ఎన్నో ప్రజా సమస్యలను దగ్గర నుంచి చూసిన అనుభవంతో ప్రజా ప్రతినిధిగా మారి ప్రత్యక్షంగా సేవ చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ప్రజల కష్టాలను కేవలం వార్తలుగా చెప్పడమే కాకుండా, పరిష్కారాలు తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. తనను గెలిపిస్తే వార్డు అభివృద్ధే మొదటి లక్ష్యంగా ఉంటుందని, తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరిస్తానని తెలిపారు. పేదలు, కార్మికులు, యువతకు అవసరమైన సౌకర్యాల కోసం పోరాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా పనిచేస్తానని, తనకు అవకాశం ఇస్తే నిజాయితీగా, పారదర్శకంగా పాలన అందిస్తానని, ప్రజల నమ్మకమే తన బలం, అదే తనకు విజయాన్ని తీసుకొస్తుందని తెలిపారు.

# నేనుపరలోకం వెళ్లాలంటే ఏమార్గం ఎంచుకోవాలి..?

## -పరలోకం వెళ్లాలని ఏగ్రంథం చెప్తుంది ?

(నందిదినపత్రిక ప్రతినిధి) పరలోకం అంటే ఏది, ఏలోకం?. " జాతస్యహిధృవో మృత్యుః, గీత పుట్టిన వాడు గిట్టక మానడు. మనం వద్దనుకున్నా మరణించడం, పరలోకం వెళ్ళడం తథ్యం. దానికి ప్రత్యేకంగా ఏమీ చేయనక్కర్లేదు. కలికాలంలో ఉన్న మనందరిలో ఎక్కువ భాగం ఎలాగూ నరకలోకాలానికి వెడతాం. సందేహం అక్కరలేదు.ఎప్పటి కెయ్యది ప్రస్తుత మప్పటి కామాటలాడి యన్యుల మనముల్ నొప్పింపక తానొవ్వక తప్పించుక తిరుగువాడె ధన్యుడు సుమతీ అన్నారు సుమతీ శతకకారుడు. ఇలా ఉండగలిగితే కొంతకాలం స్వర్గంలో ఉండవచ్చునేమో.

అలా ఉండనివ్వదు సమాజం మనల్ని. పరీక్షలు పెడుతూనే ఉంటుంది. ఇంక అంతకన్నా ఉత్తమలోకాలు ఇంచుమించు అసాధ్యమే. విష్ణుపురాణం ఇలా తెలియచేస్తూంది. జన్మాంతర సహస్రేషు తపో ధ్యాన సమాధిభిః నరాణాం క్షీణపాపానాం కృష్ణే భక్తి ప్రజాయతే. తపోధ్యాన సమాధులు చేస్తూ ఉంటే వేల జన్మల తరువాత ఆఖరి జన్మలో కృష్ణుడి మీద భక్తి పుడుతుంది అని. అలా ముక్తికి దగ్గరయినవారు,కంచి పరమాచార్య వంటివారు, మనకు తెలిసిపోతూనే ఉంటారు. అందుకని మరీ పెద్ద ఆశలు పెట్టుకోకుండా దైవ ధ్యానంలో గడుపుతూ ఉండడమే.

# దేవతా పుష్పం..

మంత్రాలయం జనవరి29 (నందిదినపత్రిక ప్రతినిధి) అనగనగా ఒక ఊరిలో ఒక వృద్ధుడు ఉండే వాడుఅతనికి వెనకా, ముందు ఎవరు లేరు ప్రతిరోజూ ఉదయమే సమీపంలో ఉన్నఅరణ్యంలోకి వెళ్లి కట్టెలుకొట్టుకుని అవి సమీపంలోని పట్టణంలో అమ్ముకుని వచ్చే డబ్బులతో కాలం గడిపేవాడు. ఒకే రోజు ఉదయం అలవాటుగా అరణ్యంలోకి వెళ్లి ఒకపెద్ద మోడు దగ్గరకు వెళ్లి కట్టెలు కొట్టడానికి ప్రయత్నించాడు అంతలో ఆచెట్టునుంచి మాటలు రావడం గమనించాడు. ఆర్యా నన్ను ఏమి చేయకు నేనింకా కొంత కాలం ఇలానే ఉండాలి శాప వశమున నేను ఇలా చెట్టులా ఉండిపోయాను ప్రతిరోజూ నేనొక పువ్వును పూస్తా ఆపువ్వు చాలా సువాసనా భరితంగా ఉంటుంది కానీ నాఆపువ్వును ఎవరైతే కోసి వాసన చూస్తారో ఆరోజే నాకు శాప విముక్తి అవుతుంది అలా వాసన చూసేవారు పరమ నిష్టా గరిష్టులై ఉండాలి జన్మలో ఒక పాపమైన చేసి ఉండకూడదు అంది.రోజూ పూస్తున్నా వాడి పోతున్నా కాని ఎవరికీ ఈవిషయం తెలియక నన్ను పట్టించు కోవటం లేదు. అని చెప్పి మౌనం వహించింది మాటలు ఆగిపోయాయి వృద్ధుడు ఆరోజుకి కట్టెలు కొట్టే పని ఆపేసి అదే చెట్టు దగ్గర కాపలా కాసాడు ఏటైంలో అది పూవుపూస్తుందో ఒక వేళా అది పువ్వు పూసి కొస్తే ఏమహత్తు జరుగుతుందో అనుకుంటూ ఎదురు చూస్తున్నాడు. సమయం రాత్రి 8.00 అయ్యింది చెట్టునుంచి సువాసన రావడం మొదలయ్యింది చుస్తే ఒకఉజ్వలమైన కాంతితో ఒక పువ్వు మెరుస్తూ కనబడింది అంతే దానిని కోయడానికి ప్రయత్నించాడు.వెంటనే ఆచెట్టు అందమైనదేవతా కన్యలా మారిపోయింది. కానీ అవి చూడటానికి వృద్ధుడి కళ్ళులేవు. వెంటనే ఆదేవతా కన్య తీవ్రస్వరంతో అర్థం అయ్యిందా నేనెవరో గుర్తుకు వచ్చిందా నీగతం.

# అనుభవ పూర్వకంగా తెలుసుకోవాలి.

మంత్రాలయం జనవరి29 (నందిదినపత్రికప్రతినిధి) ఇంత శక్తి ఆమెలోఉండటానికి కారణం ఆమె పురాణాలు చదవలేదు. యజ్ఞ యాగాదులు చెయ్యలేదు. కేవలం తన ధర్మాన్ని తను ఆచరించింది.ఇలాంటి అమ్మలే అందరికీ ఉంటారని నానమ్మకం కూడా.ఆమె ఒకసాధారణ స్త్రీ సగటు ఇల్లాలు. ఏడు అక్షరాలు. ఆమె ఆయుధాలు సరిగమపదనిస. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సంగీతం టీచర్ గా జీవితం నడిపింది. జీవనపోరాటం చేసింది.తన జీతంలో పదోవంతు జీతపు ఉద్యోగం చేసేనాన్నని ఏనాడు తక్కువ చెయ్యలేదు.చులకనగా మాట్లాడలేదు. ఐదుగురు కొడుకులతోపాటు. భర్తను ఆరకొడుకుగా చూసింది. తను చనిపోయినా తన పింఛన్ తో మొగుడి జీవితానికి భద్రత ఇచ్చిందికష్టాలు, బాధలు, సమస్యలుఅన్నిటిని ఎదిరిస్తూ తన బాధ్యతలుగా నడిపింది.సంసారభారం భరించింది.కన్నబిడ్డల్ని గుండెల్లోకట్టుకున్న మొగుడిని కడుపులో మోస్తూ,జీవనం సాగించి. భూమిమీద తన కర్తవ్యాన్ని ముగించి తనుమోసే ఇంకో శరీరభారం వదిలి వెళ్ళి పోయింది. నాకుతెలుసు. ఆమెను తను నమ్మిన వెంకటేశ్వరుడే విశ్రాంతి కోసం తీసుకు పోయాడు. ఆమెనాకుజన్మ నిచ్చిన అమృత మూర్తి అయిన అమ్మేకాదు.రచయితగా నాఆలోచనల్లోఅద్వితీయమైన అద్భుత అమాయక మాతృశిల్పం. భీష్మాష్టమి.మాఅమ్మ పరమపదం చేరిన రోజు గోరుముద్దలు తినిపించిన అమ్మను ఆరాధించి అన్నంపెట్టి. కన్నీటి చుక్కలతో తర్పణం వదిలాం.ఈలోకంలో అమ్మలు అందరినీ స్మరించు కుంటూ ఈఅక్షరాలు అంకితం.

# గృహాల ద్వారబందాలకు మంగళప్రదమైన మామిడి తోరణాలు

## మామిడాకులతోనే తోరణాలు కట్టాలి?

### హిందూసాంప్రదాయంలో మామిడాకులకు ప్రత్యేక స్థానం ఉంది.

మంత్రాలయం జనవరి29 (నందిదినపత్రిక ప్రతినిధి) మామిడాకులతోనే తోరణాలు ఎందుకు కట్టాలన్న ప్రశ్న చాలామంది మదిలో మెదులుతూ ఉంటుంది. హిందూసాంప్రదాయంలో మామిడాకులకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇళ్ళలో ఏశుభకార్యం జరిగినా మామిడాకులతో పని ఉంటుంది. ముఖ్యంగా పండుగలు, పబ్బాలు, శుభకార్యాలు జరుగునపుడు ఇంటి ద్వారాలకు మామిడి ఆకుల తోరణాలు కడతారు. హిందూ సాంప్రదాయంలో మామిడాకులకు ఒక ప్రత్యేక స్థానం ఉంది. సాదారణంగా మామిడాకుల్లో లక్ష్మిదేవి కొలువై ఉంటుందని పెద్దలు చెబుతుంటారు. అందుకే మామిడి ఆకులతో తయారు చేసిన కడితే ఆఇంట్లోకి ధనం వచ్చి చేరుతుందన్నది ఒక నమ్మకం. ఇంటి ప్రధాన గుమ్మానికి, ఇంటి ఆవరణలోని ద్వారానికి మామిడాకుల తోరణాలు కడితే ఆఇంట్లో ఉన్న నెగిటివ్ ఎనర్జీ నశించి పాజిటివ్ ఎనర్జీ ప్రసారమౌతుందట. ఈ కారణంగా అన్ని శుభాలే జరుగుతాయన్నది నమ్మకం. మామిడాకులు శుభానికి చిహ్నాలు, అందుకే వాటి తోరణాలను ఆలయాల్లో కూడా కట్టడం చూస్తునే ఉన్నాం. ఇంట్లొ ఎవైనా దుష్ట శక్తులన్నీ వెళ్ళిపోవడం జరుగుతుయన్నది ఓనమ్మకం. మామిడాకులు శుభానికి చిహ్నాలు. అందుకే వాటి తోరణాలను ఆలయాల్లో కూడా కట్టడం చూస్తూనే ఉన్నాం. ఇంట్లో ఉన్న ఏవైనా దుష్టశక్తులన్నీ వెళ్ళిపోవడం జరుగుతుందని దీంతో దేవతలు అనుగ్రహిస్తారని శాస్త్రాలు చెబుతున్నాయి. మామిడాకులు ప్రశాంతతకు చిహ్నాలని అలాగే మామిడి ఆకుల తోరణాలను చూస్తే ప్రతిఒక్కరికి మనసు ప్రశాంతంగా మారుతుందని పురాణాలు సైతం పేర్కొంటున్నాయి. అంతే కాకుండా మామిడి తోరణాల వల్ల ఇంట్లో ఉండే గాలి శుభ్రమౌతుందట. అదే విధంగా ద్వారబంధాలకు తోరణాలు కట్టిన ఇళ్ళలో ఆక్సిజన్ శాతం పెరిగి స్వచ్ఛమైన గాలి మనకు లభిస్తుందని ప్రకృతి ప్రేమికులు వక్కాణిస్తున్నారు. ఇదండీ మామిడి ఆకుల తోరణాల విశిష్టత.

# అప్పటిదాకా మనిషిలా ఉంటూ. అంతలోనే రోబోలా ఎలా మారిపోయాడో చూడండి.

మంత్రాలయం జనవరి29 (నందిదినపత్రిక ప్రతినిధి) అంతా మనుషులే అయినా కొందరు మిగతా వారికి భిన్నంగా ఉంటారు. మరి కొందరు ఎవరూ చేయలేని విన్యాసాలను అవలీలగా చేసేస్తుంటారు. ఇంకొందరిని చూస్తే. మానవాతశక్తులేమైనా ఉన్నాయాని అనిపిస్తూ ఉంటుంది. ఇలాంటి విచిత్రమైన వ్యక్తులకు సంబంధించిన వీడియోలు. అంతా మనుషులే అయినా కొందరు మిగతా వారికి భిన్నంగా ఉంటారు. మరి కొందరు ఎవరూ చేయలేని విన్యాసాలను అవలీలగా చేసేస్తుంటారు. ఇంకొందరిని చూస్తే.. మానవాతీ శక్తులు ఏమైనా ఉన్నాయా అని అనిపిస్తుంటుంది. ఇలాంటి విచిత్రమైన వ్యక్తులకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతూ ఉంటాయి. తాజాగా, ఇలాంటి వీడియో ఒకటి నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. అప్పటిదాకా మనిషిలా ఉన్న వ్యక్తి.అంతా చూస్తుండగానే రోబోలా మారిపోయాడు. ఈవీడియో చూసిన నెటిజన్లు. వీడు మనిషా లేక రోబోనా అంటూ కామెంట్లు చేస్తున్నారు.సోషల్ మీడియాలో ఓ వీడియో తెగ వైరల్ అవుతోంది. ఓ వ్యక్తి ఎయిర్‌పోర్ట్‌లో అందరికీ షాక్ ఇచ్చాడు. ఎక్సలేటర్‌లో పైనుంచి కిందకు వస్తున్నాడు. ఇంతవరకూ బాగానే ఉంది కానీ ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. ఎక్సలేటర్‌పై నిలబడ్డ అతను ఉన్నట్టుండి నడుమును వంచేసి, కాళ్ల పాదాలను వెనుక్కు తిప్పి నిలబడ్డాడు. దీంతో ఇతన్ని చూసి కింద నిలబడ్డ పోలీస్ కానిస్టేబుల్ అలాగే షాకై చూస్తున్నాడు. తర్వాత యథావిధిగా నడుచుకుంటూ వెళ్లిన అతను కాస్తదూరం వెళ్లాక.. వాటర్ బాటిల్స్ తీసుకునే సమయంలోనూ పూర్తిగా వెనక్కు వంగి కింద ఉన్న బాటిల్‌ను చేతిలోకి తీసుకున్నాడు. ఇలా వెనక్కు వంగే సమయంలో అచ్చం రోబోలాగానే ప్రవర్తించాడు. ఆవెయింటింగ్ హాల్‌లో కూర్చున్న అతను. తన తలను కుర్చీకి వెనక్కు తిప్పి నీళ్లు తాగుతున్నాడు. దీంతో ఇతన్ని చూసి అటూ, ఇటూ వెళ్లూ వారంతా అవాక్కు అయ్యారు. పక్కనదూరంగా కూర్చున్న యువతులు భయంతో అక్కడి నుంచి దూరంగా వెళ్లిపోయారు. అంతటితో ఆగని ఆవ్యక్తి విమానంలోకి ఎక్కే ముందు కూడా వెనక్కు వంగి తన కాళ్ల పాదాలను వెనక్కు పెట్టి నడుస్తూ వెళ్లాడు. ఫ్లైట్‌లోకి వెళ్లాక తన మిత్రులతో కలిసి తన తలను 360 డిగ్రీల కోణంలో వెనక్కు తిప్పి విన్యాసం చేశాడు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగవైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు వివిధ రకాలుగా స్పందిస్తూ ఉన్నారు. వామ్మో. ఇతను మనిషా లేక రోబోనా అంటూ కొందరు, ఇలాంటి సీన్లు సినిమాల్లోనే చూస్తుంటాం అంటూ మరికొందరు, ఇతడి బాడీలో స్ప్రింగ్‌లున్నాయా, ఏంటీ అంటూ ఇంకొందరు కామెంట్లు చేస్తున్నారు. ఈ వీడియో ప్రస్తుతం 4వేలకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

# వయసు పైబడుతున్న కొలదీ భక్తి, ఆలయ దర్శనంఎందుకు ఎక్కువ అవుతుంది?

మంత్రాలయం జనవరి29 (నందిదినపత్రిక ప్రతినిధి) ఇది సాధకుల బుద్ధిమంతుల సహజ ప్రక్రియ. బాల్యావస్థలో ఆటలు, చదువులు ముఖ్యం. యౌవనావస్థలో ఉద్యోగం, వివాహం, పిల్లల భవిష్యత్తు కోసం తపన ముఖ్యం. వృద్ధాప్యంలో బాధ్యతలన్నీ తీరి కొంచెం వీలు చిక్కి నప్పుడు మన ఉన్నతి కోసం ఏదయినా చేసుకోవాలి కదా. నెల తరువాత జరిగే వివాహానికి పిలుపు వస్తేనే రైలు,బస్సు టికెట్ బుక్ చేసేస్తాం, ఏఏ రోజు ఏబట్టలు కట్టుకోవాలో ఆలోచించుకుని సూట్ కేస్ సర్దేస్తాం కదా. మరి మృత్యువు తరుముకు వస్తోందని తెలిసీ మన సూట్ కేస్ సర్దుకోకపోతే ఎలా. మన ఉన్నతి కోసం, తెలిసీ తెలియకుండా చేసిన పాపాల ప్రాయశ్చిత్తం కోసం కొన్ని పుణ్యం కలిగించే పనులు చేసుకోవాలి కదా. అందుకని తెలివైనవాడు ముందే జాగ్రత్త పడతాడు.గుళ్ళూ,గోపురాలు సందర్శిస్తూ, జపాలు,పూజలు చేసుకుంటూ, ప్రవచనాలు అవీ వింటూ, కోరాలో కూడా దేవుడికి సంబంధించిన విషయాలను చదువుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ దేవుని పిలుపు కోసం చూస్తూ అన్నీ సర్దుకుని సిద్ధంగా ఉంటాడు.అజ్ఞానులు భౌతికసుఖాలపై మక్కువతో కాలం గడిపేస్తూ ఉంటారు.

# కెసిఆర్‌కు నోటీసులపై బిఆర్ఎస్ మండిపాటు

## సిఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన మాజీమంత్రి వేముల

బీఆర్ఎస్ అధినేత కేసిఆర్‌కు సిట్ నోటీసు జారీ చేయడంపై మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలను ప్రజలు సహించబోరని ఆయన అన్నారు. సిట్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ తన స్వగ్రామంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను వేల్పూర్‌లో దగ్ధం చేశారు. ఉద్యమ నాయకుడిగా, రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపిన నాయకుడిపై ఇలాంటి చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడమేనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లో తీవ్ర అభద్రతా భావం పెరిగిపోయిందని, తన ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో కప్పిపుచ్చుకునేందు సిట్‌లు, కమిషన్ల పేరుతో డైవర్షన్ పాలిటిక్స్‌కు తెరలేపుతున్నారని మండిపడ్డారు.

# శిథిలావస్థలోతుంబిగనూరు చారిత్రక ఆనకట్ట.





## కాలగర్భంలో కరిగిన రాయలకాలంనాటి జనపథం. పాలకుల దృష్టి పడక పోవడం శోచనీయం. గతవైభవానికి ఓశిథిల స్వప్నం.

మంత్రాలయం జనవరి 29. (నందిదినపత్రికప్రతినిధి) దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందినది విజయనగర సామ్రాజ్యం. శ్రీకృష్ణదేవరాయల కాలంలో చారిత్రక విశిష్టతను సంతరించుకొంది. ప్రజా రక్షణకు శత్రుదుర్భేధ్యమైన కోటలు, ఆధ్యాత్మికల భావనావీచికల ఆలయాలు రూపుదిద్దుకొన్నాయి. అష్టదిగ్గజాల సాహితీ సమరాంగణం విశ్వవిఖ్యాతి నార్జించింది. రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి బావులు, చెరువులు తవ్వబడ్డాయి. విజయనగర వాకిట అంగళ్ళ రతనాలు అమ్మినారట. అదో స్వర్ణయుగం. మంత్రాలయం నియోజకవర్గ పరిధిలోని కోసిగి మండలానికి చెందిన తుంబిగనూరు సమీపంలో 16వ శతాబ్దంనాటి కాలానికి చెరిగిపోని చిహ్నాలంటూ తుంగభద్ర నదిలో ఏట వాలుగా నిర్మించిన ఆనకట్ట శిథిలాలు చాటు తున్నాయి. ఈగ్రామానికీ, విజయనగర సామ్రాజ్యానికీ పొంతన ఏమిటని అనుకుంటున్నారా.. ఉంది 1520వ సంవత్సరంలో శ్రీకృష్ణదేవరాయలు తన చిన్న దేవేరి చిన్నమాదేవితో ఈప్రాంతానికి వచ్చినట్లు చారిత్రక ఆనవాళ్ళు, ఆధారాలు ఉన్నాయి. తుంగభద్ర నదీతీరంలో ఆహ్లాదకరమైన రమణీయ వాతావరణం సంతరించు కొన్న తుంబిగనూరు ఆచక్రవర్తి దంపతులకు వేదిక అయ్యిందట. ఇక్కడి పావన తుంగభద్రానది అలల సోయగాలు, తీరంలో పరచు కొన్న ప్రకృతి రమణీయత, నది అలలను ముద్దాడుతూ మంద గమనంతో కదలాడు పైరగాలులు, కృష్ణరాయల దేవేరి చిన్నమాదేవి మనస్సును దోచుకొన్నాయి.

**తుంగభద్రనదిపై ఆనకట్ట:-** చిన్నమాదేవి ఆలోచనే తుంగాతీర సోయగాలను ఆస్వాదించిన ఆక్షణంలోనే చిన్నమాదేవి మనసులో తుంగభద్రనదిపై ఆనకట్ట నిర్మిస్తే ఈప్రాంతం మరింత శోభాయమానమౌతుందని, భూములకు సాగునీరు అంది పుష్కలమైన పంటలతో రైతులు సుభిక్షంగాఉంటారన్న ఆలోచన నుంచి పుట్టు కొచ్చింది తుంగభద్ర నదిపై. ఆనకట్ట. చిన్నమాదేవి కోరిక మేరకు తుంబిగనూరు సమీపంలో తుంగభద్రనదిపై ఆనకట్ట నిర్మాణానికి అంకురార్పణ జరిగింది. నదికి ఏటవాలుగా ఈవలి తీరం నుంచి ఆవలి తీరం వరకు ఏటవాలుగా నదిలో పటిష్టమైన రాతి కట్టడం ఏర్పాటు చేయబడింది. ఏటవాలుగా ఏర్పాటు చేయబడిన ఆనకట్ట నది దక్షిణ దిశలో వెడల్పు తగ్గి కాల్వగా మారింది. ఇదే నేడు రాంపురం కాల్వగా పిలువ బడుతోంది. తుంబిగనూరు నుంచి మాధవరం వరకు గల గ్రామాలకు చెందిన 600 ఎకరాల భూములకు సాగునీరు అందిస్తూ తీర ప్రాంతాన్ని సస్యశ్యామలం చేతుల ఇంటసిరులు కురుపిస్తోంది. ఆనకట్ట నిర్మించిన వ్యక్తులు ఆనందంతో బండరాతి శిలలతో శ్రీకృష్ణదేవరాయలు, చిన్నమాదేవి విగ్రహాలను తయారుచేశారు. ఆవిగ్రహాలు శిథిలావస్థలో తుంగాతీరంలో నేటికీ దర్శనమిస్తున్నాయి.

**శిథిలావస్తకు చేరిన ఆనకట్ట:-** శ్రీకృష్ణదేవరాయల తర్వాత వచ్చిన రాజులుగానీ, ఆ తర్వాత వచ్చిన బ్రిటిష్ పాలకులుగానీ, వీరి తర్వాత వచ్చిన ప్రాంతీయ పాలకులు గానీ ఈచారిత్రక ఆనకట్ట గురించి పట్టించుకోక పోవడంతో ఆదరణ కరువై బండరాళ్ళు తేలి బీటలు వారి శిథిలావస్థకు చేరింది. 1983లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం శిథిలావస్తకు చేరిన ఈఆనకట్ట మరమ్మత్తులు చేసినమ్ము ఆనవాళ్ళు లేవు. వైఎస్సార్ జలయగ్నం జాబితాలో చారిత్రక తుంబిగనూరు ఆనకట్ట భాగస్వామి కాలేక పోయింది. ఆమహానేత తర్వాత వచ్చిన కిరణ్ కుమార్ రెడ్డిగానీ, ఈయన తర్వాత వచ్చిన చంద్రబాబునాయుడుగానీ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వక పోవడం వల్ల తుంబిగనూరు ఆనకట్ట దయనీయంగా మారింది. జిల్లా అధికారులకైనా తుంబిగనూరు ఆనకట్ట గుర్తుకురాలేదా..? కర్నూలు జిల్లాలో తుంబిగనూరు సమీపంలో తుంగభద్దనదిపై ఓఆనకట్ట ఉందన్న విషయం ఉన్నతాధికారులకైనా తెలియదా అన్నది సమాధానంలేని మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. మంత్రులుగాని, జిల్లా అధికారులెవ్వరూ చారిత్రక తుంబిగనూరు ఆనకట్ట కింద ఉన్న ఆయకట్టు భూముల రైతన్నలు మానసిక వేధనకు గురౌతున్నారు. పాలకుల, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నాడుసిరులు పండిన భూములు నేడు బీళ్ళుగామారి పాలకుల పాలనకు అద్ధం పడు తున్నాయని చెప్పవచ్చు.



**కాలగర్భంలో తుంబిగనూరు:-** ఒకప్పుడు సిరిసంపదలతో తులతూగిన తుంబిగనూరు గ్రామంలో 2009లో తుంగభద్రనదికి వచ్చిన ఉప్పెనలాంటి భయంకర వరదలో శిథిలమైంది. పురాతన గ్రామమైనందున మట్టి మిద్దెల ఇళ్ళు వరదనీటిలో కరిగి పోయి గ్రామస్తుల కళ్ళలో కన్నీరుగా,చెదిరిపోని స్వప్నంలా మిగిలిపోయింది. రాతితో కట్టిన ఆంజనేయ స్వామి ఆలయం మాత్రం అలాగే నిలిచి గత చరిత్రకు సజీవ సాక్ష్యంగా దర్శనం ఇస్తోంది.



# సముద్రం అడుగున ఉన్న టైటానిక్ ఓడను తినేస్తున్న జీవులేవి..?

## ఎన్నాళ్లకు ఇది అదృశ్యమవుతుంది?

మంత్రాలయం జనవరి29 (నందిదినపత్రిక ప్రతినిధి) ఆర్ఎంఎస్ టైటానిక్ ఓడ. 112 సంవత్సరాలకు పైగా ఉత్తర అట్లాంటిక్ సముద్రపు అడుగున పడి ఉంది. 1912 ఏప్రిల్‌లో ఈనౌక మునిగి పోతూ విరిగిపోయి అడుగుకు చేరింది. దీని శిథిలాలు కొన్ని చెల్లాచెదురు అయ్యాయి. సముద్రం అట్టడుగున అంటే ఉపరితలం నుంచి దాదాపు 3.8 కిలోమీటర్ల లోతున శిథిల టైటానిక్ నిలిచి ఉంది. అప్పటి ప్రమాదంలో ఓడలోని 1,500 మందికి పైగా ప్రయాణికులు, సిబ్బంది మరణించారట.అప్పుడప్పుడు జలాంతర్గాములు, టైటానిక్ లోని చిన్నచిన్న వస్తువులను, కళాఖండాలను పైకి తీసుకు వచ్చేందుకు ఆశిథిలాల దగ్గరకు వెళ్లి వస్తుంటాయి.అయితే, టైటానిక్ ఓడ శిథిలాలు నెమ్మదిగా క్షీణించి పోతున్నాయని తాజా పరిశీలనలో తేలింది.ఇటీవల టైటానిక్ దగ్గరకు వెళ్లివచ్చిన ఓప్రయోగ వాహనం తీసిన చిత్రాలు ఆనౌక క్రమంగా శిథిలం అవుతున్న విషయాన్ని వెళ్ళడించింది. 1985లో టైటానిక్ శిథిలాలను గుర్తించినప్పుడు తీసిన ఓడ ముందు భాగం, రెయిలింగ్‌ల ఫోటోలు పాపులరయ్యాయి.కానీ, 2022లో ఆశిథిలాలను స్కాన్ చేసినప్పుడు, ఆరెయిలింగ్ వంగిపోవటాన్ని గమనించారు. 2024 నాటికి టైటానిక్‌లోని ఒకముఖ్యమైన భాగం విరిగిపోయినట్లు దూరంగా గుర్తించారు.సముద్రం అడుగున ఉన్న వాతావరణం టైటానిక్‌పై ప్రభావం చూపుతోందనడానికి, నౌక క్రమంగా విచ్ఛిన్నం అవుతోందనడానికి ఈ మార్పులు ఒక ఉదాహరణ. టైటానిక్ పైనున్న సముద్రపు పీడనం, నీటిఅడుగుభాగంలో ప్రవాహాలు, ఇనుమును తినే బ్యాక్టీరియా, ఇవన్నీటి వల్ల ఓడ క్రమంగా శిథిలమై కనిపించకుండా పోవడానికి కారణం అవుతున్నాయి.టైటానిక్‌పై ఒత్తిడి,టైటానిక్ మునిగిపోతూ, రెండు భాగాలుగా విడిపోయింది. ఆరెండు ముక్కలు సముద్రపు అడుగున ఒకదానికొకటి దాదాపు 600 మీటర్ల దూరంలో పడిపోయాయి. బాగా బలంగా ఉండే ఓడ వెనక భాగం వేగంగా మునిగి పోగా, ముందు భాగం కాస్త ఆలస్యంగా సముద్రం అడుగు భాగానికి చేరిందట. మునిగే సమయంలో నౌకకు సంబంధించి వివిధపరికరాలు, వస్తువులు, అందులో ఉన్న బొగ్గు.. దాదాపు 2 కిలోమీటర్ల విస్తీర్ణంలో చెల్లాచెదురుగా పడ్డాయి. ఓడ మంచుకొండను ఢీకొన్నప్పుడు, దాదాపు 43,000 టన్నుల నీరు ముందు భాగంలోకి వచ్చింది. వెనుక భాగం విడిపోయిన అప్పుడు, దానిలో అప్పటికే గాలి నిండిన కంపార్ట్‌మెంట్‌లు ఉన్నాయి. సముద్రపుఅడుగు భాగానికి చేరుతున్నప్పుడు పెరుగుతున్న నీటి ఒత్తిడి కారణంగా ఆకంపార్ట్‌మెంట్‌లు బద్దలై, లోహపు వస్తువులు, విగ్రహాలు, ప్రయాణికుల సామాన్లు చెల్లాచెదురు అయ్యాయి. అయితే, ఓడ బరువే అది విచ్ఛిన్నం కావడంలో ముఖ్యపాత్రను పోషిస్తోంది. 52,000 టన్నుల ఉక్కు,సముద్రపు అడుగులో స్థిరపడటంతో, ఓడ ఫ్రేమ్ మీద ఒకబలమైన శక్తి (ట్విస్టింగ్ ఫోర్స్) పని చేస్తోంది.ప్రయోగవాహనాన్ని పంపి పలుమార్లు సేకరించిన ఫుటేజీ ద్వారా ఈవిషయం తెలిసింది. దాని స్టీల్ ప్లేట్లలో పెద్దపెద్ద పగుళ్లు కనిపిస్తూ ఉన్నాయట. టైటానిక్ శిథిలాలరూపు క్రమక్రమంగా మారుతోంది. ఇది ఒకరకంగా దుర్వార్త అని శాస్త్రవేత్త గెర్హార్డ్ సీఫెర్ట్ అన్నారు.ఆయన 2022లో డీప్-సీ మ్యాపింగ్ చేసే మాజిలాన్ కంపెనీ తరపున,టైటానిక్ శిథిలాలను హై-రిజల్యూషన్ స్కానింగ్ చేసే ప్రోగ్రామ్‌కు నేతృత్వం వహించారు.ఉక్కు ప్లేట్లు, దూలాలు, ఇతర బరువు మోసే వస్తువులు తుప్పు కారణంగా సన్నబడి పోతున్నాయని, ఓడ నిర్మాణాన్ని ఈతుప్పు క్రమంగాబలహీనపరుస్తోందని సీఫెర్ట్ చెప్పారు.తినేస్తున్న బ్యాక్టీరియా అన్ని ఉక్కు నిర్మాణాలలాగే టైటానిక్ కూడా తుప్పుపట్టింది. కానీ 3.8 కిలోమీటర్ల లోతున, ఐరన్ ఆక్సైడ్‌ను ఉత్పత్తి చేసే రసాయన చర్య, భూమి మీద జరిగే ప్రక్రియ కంటే భిన్నంగా ఉంటుంది. టైటానిక్‌లో చాలా తుప్పు బ్యాక్టీరియా వల్ల ఏర్పడుతోంది. టైటానిక్ శిథిలాలపై బ్యాక్టీరియా, సముద్రపు శిలీంధ్రాలు, ఇతర సూక్ష్మజీవులు ఉన్న ఒక బయోఫిల్మ్ ఏర్పడింది. ఈ బయోఫిల్మ్ ఓడ శిథిలాలను ఆహారంగా చేసుకుని పెరుగు తోంది. మొదట్లో సేంద్రియ పదార్థాలైన దిండ్లు,తువ్వాళ్లు, ఫర్నీచర్ లాంటివి సముద్రపు లోతుల్లోని సూక్ష్మజీవులకు సమృద్ధిగా పోషకాలను అందించడంతో అవి ఇక్కడ స్థిరపడ్డాయి. కాలక్రమేణా, ఇతర మైక్రోబ్స్ కూడా దీనిపై ఆధారపడడం మొదలు పెట్టాయి. యాసిడ్‌ను ఉత్పత్తి చేసే ఇతర బ్యాక్టీరియాతో పాటు, ఇనుమును ఆక్సీ కరణం చేసే బ్యాక్టీరియా లోహంతో తయారైన ఓడ ఉపరితలాలను తినేస్తోంది. పరిశోధకులు శిథిలాల మీద ఒక కొత్త జాతి బ్యాక్టీరియాను కూడా గుర్తించారు. 'హాలోమోనాస్ టైటానికే' అని ఈబ్యాక్టీరియాకు పేరు పెట్టారు.ఇందులో ఇనుమును విచ్ఛిన్నంచేసే జీన్స్ ఉన్నాయి అని పరిశోధకులు చెప్పారు. సల్ఫర్‌ను పరివర్తనం చేసే బ్యాక్టీరియా కూడా ఆక్సిజన్ లేని ప్రాంతాలలోకి చొర బడింది. దీనికారణంగా ఓడ ఫ్రేమ్‌లో పగుళ్లు వచ్చాయి. ఇవి సల్ఫర్‌ను ఉత్పత్తి చేస్తే, అది సముద్రపు నీటిలో సల్ఫ్యూరిక్ యాసిడ్‌గామారి, ఓడలోని లోహాన్ని తినేస్తోంది. దీనివల్ల ఇతర సూక్ష్మజీవులు తినదగిన ఇనుము బయట పడుతోంది. ఓడ పడి పోవడంలో వెనుక భాగం ఎక్కువ నష్టపోయిందని, ఇది ముందుభాగం కంటే 40 సంవత్సరాలు వేగంగా క్షీణించిందని ఈస్టన్ ఫ్లోరిడా స్టేట్ కాలేజీలో మైక్రో బయాలజిస్ట్‌గా పని చేస్తున్న ఆంథోనీ ఎల్-ఖౌరీ అన్నారు. ఆయన టైటానిక్ చిత్ర దర్శకుడు, డీప్-ఓషన్ ఎక్స్‌ప్లోరర్ జేమ్స్ కామెరాన్‌తో కలిసి 'టైటానిక్ క్షీణతకు సూక్ష్మజీవులు ఎలా దోహదం చేస్తున్నాయి' అన్న అంశంపై పరిశోధన చేస్తున్నారు. కామెరాన్ 2005లో టైటానిక్ శిథిలాల దగ్గరకు వెళ్లినప్పుడు టైటానిక్‌లోని టర్కిష్ బాత్ టబ్‌లలో రస్ట్‌ఫ్లవర్స్ అనే పేరుతో తీగల రూపంలో ఉన్న తుప్పును గుర్తించారు. అలాగే టేకు, మహోగనీ( దేవదారు) కలపతో చేసిన వస్తువులు ఏమాత్రం చెదిరిపోకుండా ఉన్నాయని కూడా వారు గుర్తించారు. ఇది అసాధారణమైన విషయం. దీనికి కారణం ఆస్నానపు తొట్లు ఓడ లోపలి భాగంలో, ఆక్సిజన్ అందని ప్రాంతంలో ఉన్నాయి. అందువల్ల కలపను దెబ్బతీసే బ్యాక్టీరియా, ఇతర సూక్ష్మజీవులు అక్కడికి చేరలేకపోయాయి. కానీ, దానికి బదులుగా 5అడుగుల మేర చెట్లకొమ్మల మాదిరిగా బాత్‌టబ్‌లపై తుప్పు ఏర్పడింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఈ రస్ట్‌ఫ్లవర్లు భూఅయస్కాంత రేఖలను అనుసరించి ఒకే దిశలో ఉన్నట్లు కూడా గుర్తించారు. ఇవి తుప్పును ఉత్పత్తి చేసే బ్యాక్టీరియా, శిథిలాలపై నివసించే 'మాగ్నెటోటాక్టిక్' బ్యాక్టీరియా కాలనీల ద్వారా ఏర్పడినట్లు సూచించే ఆధారాలను ఎల్-ఖౌరీ, కామెరాన్ టీమ్ కనుగొంది. ఈబ్యాక్టీరియా కాలనీలు టైటానిక్ ఉక్కును తినుకుంటూ వెళుతూ, భూ అయస్కాంత క్షేత్ర రేఖల దిశలో నిలబడి కనిపించే తుప్పును ఏర్పరుస్తాయని ఎల్-ఖౌరీ వివరించారు.

**అపారమైన ఉక్కు భోజనం** టైటానిక్ కారణంగాసముద్రపు అడుగుభాగంలో విస్తారమైన ఇనుముతో కూడిన అసాధారణ పర్యావరణ వ్యవస్థ ఏర్పడింది. ఇది క్షీణించినప్పుడు, ఇనుప కణాలు నీళ్లలో కరిగి, కీలకమైన పోషకాలతో దానిని నింపుతాయి. సాధారణంగా సముద్రగర్భంలోనిఅగ్నిపర్వత హైడ్రోథర్మల్ కుహరాలు ఇనుముకు ముఖ్యమైన సోర్స్. అది అనేక జీవులకు పోషకం. ఇక్కడ ఇతర జీవులకు ఇనుమును అందించడంలో బ్యాక్టీరియా ముఖ్యపాత్ర పోషిస్తుంది. టైటానిక్ శిథిలాలు సముద్రపు అడుగు భాగంలో ఒక ఇనుప ఒయాసిస్‌లా పని చేస్తూ ఉన్నాయి అని ఎల్-ఖౌరీ చెప్పారు. ఈ ఒయాసిస్ కీలకమైన పోషకాన్ని అందిస్తూ, స్టార్ ఫిష్, ఎనిమోన్స్, గ్లాస్ స్పాంజ్‌లు, బెంథిక్ పగడాలకు నిలయమైన సముద్రపు దిబ్బకు ఉపయోగపడుతోంది. అలాగే ఇది ఐరన్ బ్యాక్టీరియాకు నిలయంగా ఉందని ఆయన వివరించారు. టైటానిక్ ఇనుము సముద్రపు అడుగుభాగంపైనా ప్రభావం చూపుతోంది. దీని శిథిలాల నుంచి సంవత్సరానికి 10 సెంటీమీటర్ల చొప్పున తుప్పు వ్యాపిస్తోంది. మొత్తంగా, టైటానిక్ ప్రతిరోజూ 0.13 నుంచి 0.2 టన్నుల ఇనుమును కోల్పోతోందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన 280 నుంచి 420 సంవత్సరాలలో ఓడ ముందుభాగంలోని ఇనుము పూర్తిగా కరిగి పోతుందని భావిస్తున్నారు. సముద్రపు అడుగుభాగంలో ప్రవాహాలు.సముద్ర పైభాగంలో నీటి ప్రవాహాలు (కరెంట్స్) ఉన్నట్లే, సముద్రం లోపలా అలాంటి ప్రవాహాలు ఉంటాయి. ఉపరితల గాలులు, లోతైన నీటిఅలలు లేదా ఉష్ణోగ్రత, లవణీయత వల్ల నీటి సాంద్రతలో కలిగే వ్యత్యాసాలు వీటిపై ప్రభావం చూపుతాయి. వీటిని థర్మోహాలైన్ ప్రవాహాలు అంటారు. టైటానిక్ చుట్టూ సముద్రగర్భంలో ఉన్న అవక్షేప నమూనాలపై పరిశోధనలో, సముద్రగర్భ ప్రవాహాలు ఓడను ఢీకొంటూ ఎలా దెబ్బతీస్తున్నాయో వెల్లడైంది.

# మామునూరు ఎయిర్‌పోర్ట్ కు భూమి అప్పగింత

### చరిత్రలో నిలిచిపోయే రోజ అన్న డిప్యూటి సిఎం

### ఆదిలాబాద్, కొత్తగూడెం ఎయిర్ పోర్టులను త్వరితగతన పూర్తి చేయాలి

### బేగంపేట సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే మామునూరు ఎయిర్‌పోర్ట్ కు అవసరమైన భూమిని సేకరించి గురువారం కేంద్ర విమానయాన శాఖకు అప్పగించడం చరిత్రలో నిలిచిపోయే రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్‌పోర్ట్ కు అవసరమైన 300 ఎకరాల భూమిని కేంద్ర వైమానిక శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు అప్పగించడం చరిత్రలో నిలిచిపోయే రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం బేగంపేట విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. మామునూరు తరహాలోనే ఆదిలాబాద్, కొత్తగూడెం పట్టణాల్లో ఏర్పాటు చేయదలచిన ఎయిర్‌పోర్ట్ ల నిర్మాణం పనిని వేగవంతం చేయాలని కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. తెలుగు గడ్డపై పుట్టిన వ్యక్తి కేంద్రంలో వైమానిక శాఖ మంత్రిగా ఉండడం అభినందనీయమని వారు తెలంగాణ రాష్ట్ర అవసరాలను గుర్తిస్తూ సహకారం అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. 2007లోనే ఎయిర్‌పోర్ట్ అథారిటీతో మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి ఒప్పందం చేసుకున్నప్పటికీ గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు పట్టించుకోక పోవడంతో వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం ఆలస్యమైందని డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని టూ టైర్ సిటీలు అయినా కొత్తగూడెం ఆదిలాబాద్ లో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేయాలని కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టగానే రామ్మోహన్ నాయుడును రాష్ట్ర క్యాబినెట్ మొత్తం కోరగా వారు సానుకూలంగా స్పందించి ముందుకు వెళ్లడం శుభసూచకం అని తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ 1930లో నిజాం కాలంలోనే పనులు మొదలుపెట్టారని ఇది ఆనాడు దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఎయిర్‌పోర్ట్ అని డిప్యూటీ సీఎం తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ భూ సేకరణకు 300 కోట్లు అవసరమని గుర్తించి వాటిని వెంటనే విడుదల చేసి వడివడిగా అడుగులు వేసి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు.

# మామునూరు ఎయిర్‌పోర్ట్ కల సాకారంకాబోతోంది

### కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు

రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి చొరవ వల్లే మమునూరు ఎయిర్‌పోర్ట్ కల నెరవేరుతోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. స్వాతంత్ర్యం రాకముందు మమునూరు అతిపెద్ద ఎయిర్‌పోర్ట్‌గా ఉండేదని అన్నారు. మమునూరు ఎయిర్‌పోర్ట్‌కు 696 ఎకరాలు మాత్రమే ఉందని, అయితే 180 సీట్ల విమానం దిగాలి అంటే రన్ వే పొడవు 2500 మీటర్లు ఉండాలని మంత్రి తెలిపారు. మునూరు ఎయిర్‌పోర్ట్ కల నెరవేరాలంటే మరో 259ఎకరాలు అవసరమని మంత్రి తెలిపారు. గతంలో ఎవరూ ఆ భూమిని సేకరించలేదని, అయితే రేవంత్ రెడ్డి ప్రభుత్వం రికార్డ్ టైమ్‌లో రైతులను ఒప్పించి భూమి సేకరించిందని ప్రశంసించారు. ఏవియేషన్ మంత్రిగా ఎక్కువ ఎయిర్‌పోర్ట్‌లు నిర్మించాలనేది తన లక్ష్యమని, రాష్ట్రాలు సహకరించి భూములు ఇస్తే కొత్త ఎయిర్‌పోర్టులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. హైదరాబాద్ తర్వాత గొప్ప వారసత్వ నగరమైన వరంగల్‌లో ఎయిర్‌పోర్ట్ డిమాండ్ ఎప్పటి నుంచో ఉన్నా.. నిర్మాణం చేసుకోలేక పోయామని, ఇప్పుడు ఆ కల నెరవేరుతోందని అన్నారు

శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ 5వేల ఎకరాల్లో నిర్మిస్తామంటే అందరూ నవ్వారని, అన్ని వేల ఎకరాలు ఉండటం వల్లే నేడు ఆపరేషన్, మెయింటెనెన్స్, రిపేర్ కేంద్రాలకు వీలు అవుతోందని మంత్రి పేర్కొన్నారు. అందువల్లే హైదరాబాద్ ఏవియేషన్ హబ్‌గా ఎదిగిందన్నారు. పోటీపడి రాజకీయాలు చేయడం కాదు.. అభివృద్ధి చేయాలని తమ గురువు చంద్రబాబు నేర్పించారని అన్నారు. తెలంగాణను కూడా అభివృద్ధి చేయాలని తమ గురువు చంద్రబాబు చెప్పారని మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# మోమో గోదాం ప్రమాదంలో 21కి చేరిన మృతుల సంఖ్య

### మరో 28 మంది ఆచూకీ తెలియకుండా పోవడంతో ఆందోళన

కోల్‌కతా దక్షిణ 24 పరగణాల జిల్లాలోని మోమో ఆహార పదార్థాల గోదాంలో సోమవారం అగ్నిప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య 21కి చేరుకుంది. మరో 28 మంది ఆచూకీ తెలియాల్సి ఉంది. దీంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. అక్కడి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, అలాగే రాజకీయ నాయకుల పర్యటన నేపథ్యంలో.. బుధవారం అర్ధరాత్రి నుంచి ఆ ప్రాంతంలో నిషేధాజ్ఞలు విధించామని పోలీసులు తెలిపారు. జనవరి 26(సోమవారం) గణతంత్ర దినోత్సవం వేళ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర రాజధాని కోల్‌కతాలో జరిగిన భారీ అగ్నిప్రమాదం ఘోర విషాదాన్ని మిగిల్చింది. సోమవారం ఉదయం 3 గంటలకు ఆనంద్‌పూర్ ప్రాంతంలోని రెండు ఆహార గోదాంలలో మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న వెంటనే అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది.. మంటలను ఆర్పేందుకు తీవ్రంగా శ్రమించారు. అయితే గోదాం లోపల పొడి ఆహార పదార్థాలతో పాటూ మండే వస్తువులు అధికంగా ఉండడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. గంటల తరబడ్గి ÷ర్ సిబ్బంది ప్రయత్నం చేసినా మంటలు అదుపులోకి రాలేదు. చాలా సమయం తర్వాత అగ్నిమాపక సిబ్బంది అందులో చిక్కుకున్న వారి కోసం గాలింపులు చేపట్టగా తొలి రోజు 16 మంది మృతదేహాలు లభ్యమయ్యాయి. తాజాగా గురువారం మరో ఐదు మృతదేహాలను గుర్తించారు. దీంతో మృతుల సంఖ్య 21కి చేరింది. మిగతా వారి కోసం గాలింపు చేపడుతున్నారు. అయితే మృతదేహాలను గుర్తించడం కష్టంగా ఉన్నందున.. డీఎన్ఏ ఆధారంగా మృతదేహాల గుర్తింపు చేపడుతున్నామని అధికారులు చెబుతున్నారు. ఇక ప్రమాదంలో మృతిచెందిన వారి కుటుంబాలకు మోమో కంపెనీ రూ. 10 లక్షల పరిహారం ప్రకటించింది. అంతేకాకుండా వారి కుటుంబాలకు ప్రతి నెలా ఆర్థిక సహాయం, వారి పిల్లల చదువు బాధ్యతలు భరిస్తామని వెల్లడించింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది.

# జగన్‌కు కౌంటర్ ఇచ్చిన లేడీ గెటప్ శాంతిస్వరూప్...

రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ మహిళతో అశ్లీల నృత్యాలు చేశారంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై జబర్దస్త్ కళాకారుడు, 'లేడీ గెటప్' శాంతి స్వరూప్ తీవ్రంగా స్పందించారు. మంత్రి సుభాష్‌తో డ్యాన్స్ చేసింది తానే అని, తానేమీ మహిళను కాదని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఒక వీడియో విడుదల చేస్తూ, "లేడీకి, లేడీ గెటప్‌కి తేడా తెలియకుండా నువ్వెలా సీఎం అయ్యావు అంటూ మిమ్మల్ని సోషల్ మీడియా కామెంట్స్‌లో అడుగుతున్నారు. జగన్ గారూ, మీరంటే నాకు అభిమానం. మీ నేతలకు నేను తెలుసు కదా! మాట్లాడేటప్పుడు మీకు తెలియకపోతే కనీసం మీ వాళ్లనైనా అడిగి తెలుసుకోండి. అక్కడ మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో డ్యాన్స్ చేసింది నేనే... అమ్మాయి కాదు" అని పేర్కొన్నారు జనవరి 15న సంక్రాంతి సంబరాల్లో భాగంగా హైపర్ ఆది టీమ్‌ను మంత్రి సుభాష్ పిలిచారని, అందులో భాగంగానే తాము ప్రదర్శన ఇచ్చామని వివరించారు. కళాకారుల కోరిక మేరకే మంత్రి వేదికపైకి వచ్చి రెండు స్టెప్పులు వేశారని, ఆయన తన వద్దకు వచ్చి డ్యాన్స్ చేయలేదని, తానే ఆయన వద్దకు వెళ్లి డ్యాన్స్ చేశానని తెలిపారు. అది రికార్డింగ్ డ్యాన్స్ కాదని, వేలమంది ప్రేక్షకుల సమక్షంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమం అని శాంతి స్వరూప్ అన్నారు. "ప్రజలను ఎంటర్‌టైన్ చేయడానికి మంత్రి రెండు స్టెప్పులు వేస్తే, మీరు ఆయన్నీ, మమ్మల్నీ ఇబ్బంది పెడుతున్నారు. మీరు మాట్లాడిన వీడియో చూసి చాలా బాధ కలిగింది.

# మామునూరు విమానాశ్రయ అభివృద్ధికి భూసేకరణ పూర్తి

### విమానాశ్రయాల అథారిటీకి భూముల అధికారిక అప్పగింత

### కాకతీయ కళ ఉట్టిపడేలా విమానాశ్రయం నిర్మిస్తామన్న రామ్మోహన్ నాయుడు

వరంగల్ మామునూరు విమానాశ్రయ అభివృద్ధి కోసం చేపట్టిన భూసేకరణ ప్రక్రియను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసింది. సేకరించిన భూములను నేడు బేగంపేట్ విమానాశ్రయంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి రామ్ మోహన్ నాయుడుకు అధికారికంగా అప్పగించారు. ఈ భూముల అప్పగింత కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, ఎమ్మెల్సీ బండా ప్రకాష్, ప్రభుత్వ సలహాదారు వేమ్ నరేందర్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వ విమానయాన విభాగం డైరెక్టర్ భరత్ రెడ్డి హాజరయ్యారు. అలాగే రవాణా, రోడ్లు / భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రోడ్లు / భవనాలు మరియు రవాణా శాఖల సీనియర్ అధికారులు, భారత విమానాశ్రయాల అథారిటీ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి రామ్ మోహన్ నాయుడు మాట్లాడుతూ, దేశంలో ప్రాంతీయ వైమానిక అనుసంధానాన్ని విస్తృతంగా పెంచుతూ సామాన్య ప్రజలకు విమాన ప్రయాణాన్ని సులభతరం చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. మామునూరు విమానాశ్రయాన్ని త్వరితగతిన కార్యాచరణలోకి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. భూసేకరణను సమయపాలనతో, సమర్థవంతంగా పూర్తి చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన అభినందించారు. భూముల అప్పగింత అనంతరం మామునూరు విమానాశ్రయ అభివృద్ధి వ్యయం మొత్తాన్ని భారత విమానాశ్రయాల అథారిటీ భరిస్తుందని తెలిపారు. ప్రతిపాదిత ప్రాజెక్టులో 2,500 మీటర్ల రన్‌వే, టెర్మినల్ భవనం, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ టవర్, అగ్నిమాపక మరియు భద్రతా సదుపాయాలు, అనుబంధ మౌలిక వసతుల నిర్మాణం ఉంటుందని పేర్కొన్నారు. నిర్మాణ పనులు ప్రారంభమైన నాటి నుంచి 2 నుండి 2.5 సంవత్సరాలలో విమానాశ్రయాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మామునూరు విమానాశ్రయ టెర్మినల్ భవనాన్ని కాకతీయుల శిల్పకళా, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా రూపకల్పన చేస్తామని కేంద్ర మంత్రి తెలిపారు. ఇది కేవలం రవాణా సదుపాయంగా కాకుండా, ప్రాంతీయ గుర్తింపును ప్రతిబింబించే ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. శంషాబాద్ విమానాశ్రయాన్ని ఉదాహరణగా ప్రస్తావిస్తూ, ఒక విమానాశ్రయం ఎలా ఆర్థిక కార్యకలాపాలు, ఉపాధి అవకాశాలు, పెట్టుబడులు మరియు పట్టణాభివృద్ధికి దోహదపడుతుందో వివరించారు. అదే విధంగా మామునూరు విమానాశ్రయం వరంగల్‌తో పాటు ఉత్తర తెలంగాణ ప్రాంత అభివృద్ధికి దిశానిర్దేశర చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ, మామునూరు విమానాశ్రయానికి ఉన్న చారిత్రక ప్రాధాన్యతను గుర్తు చేశారు. నిజాం పాలన కాలంలో 1930లో నిర్మితమైన ఈ విమానాశ్రయం స్వాతంత్ర్యానికి ముందు దక్షిణ భారతదేశంలో అతిపెద్ద విమానాశ్రయంగా గుర్తింపు పొందిందని తెలిపారు. ఒకప్పుడు ప్రధాన వైమానిక కేంద్రంగా ఉన్న మామునూరు విమానాశ్రయాన్ని పునరుద్ధరించడం ద్వారా వరంగల్ చారిత్రక ప్రాధాన్యతను తిరిగి తీసుకురావడంతో పాటు ఆధునిక మౌలిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. భూసేకరణను పారదర్శకంగా, సమయపాలనతో పూర్తి చేయడం రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనమని అన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, వరంగల్ (మామునూరు) విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి భూసేకరణతో పాటు అవసరమైన అన్ని అనుమతుల ప్రక్రియ పూర్తిచేసి, వాటి క్లియరెన్స్ సర్టిఫికెట్లను కేంద్ర పౌర విమానయాన శాఖకు అందజేయడం గర్వకారణమని తెలిపారు. దశాబ్దాల పాటు నిర్లక్ష్యానికి గురైన ఈ చారిత్రక విమానాశ్రయానికి, ప్రస్తుత ముఖ్యమంత్రి వరంగల్‌ను అభివృద్ధి కేంద్రంగా, రెండవ రాజధానిగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రాధాన్యం కల్పించారని పేర్కొన్నారు. రైతులను ఒప్పించి, వారికి న్యాయం చేస్తూ భూసేకరణ పూర్తిచేయడం రాష్ట్ర ప్రభుత్వ సమిష్టి కృషి ఫలితమని అన్నారు. ఈ విమానాశ్రయం ద్వారా పరిశ్రమలు, టెక్స్టైల్ పార్కులు, కార్గో రవాణా, పర్యాటకం విస్తరించి వరంగల్–?కరీంనగర్, వరంగల్–ఖమ్మం, వరంగల్–హైదరాబాద్ కారిడార్ల అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రానికి ప్రస్తుతం ఒక్కటే విమానాశ్రయం ఉండటం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ విమానాశ్రయాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకొని ముందుకు తీసుకెళ్లినందుకు కేంద్ర పౌర విమానయాన శాఖకు రాష్ట్ర ప్రభుత్వ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు, రైతుల సహకారంతో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వరంగల్ ప్రజల కలను నెరవేర్చడంలో కీలక ముందడుగు పడిందన్నారు. ఇదే విధంగా కొత్తగూడెం, ఆదిలాబాద్ విమానాశ్రయాల ప్రతిపాదనలు ఇప్పటికే సమర్పించామని, కేంద్రం నుంచి సాధ్యాసాధ్యత అనుమతులు లభించిన వెంటనే భూసేకరణ పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వం భూమిని అప్పగిస్తుందని స్పష్టం చేశారు. మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణ మరియు అభివృద్ధి ద్వారా ఉత్తర తెలంగాణలో వైమానిక అనుసంధానం బలోపేతం కావడంతో పాటు వాణిజ్యం, పర్యాటకం మరియు సమగ్ర సామాజిక?ఆర్థిక అభివృద్ధికి గణనీయమైన దోహదం చేకూరనుంది. రాష్ట్రంలోని ఒక చారిత్రక వైమానిక వారసత్వ కేంద్రం తిరిగి పునరుజ్జీవనం పొందనుంది.

# తెలంగాణలో పట్టణ పోరుకు రంగం సిద్ధం !

ఎన్నికలంటే రాజకీయ పార్టీలకు పండగ. సవాళ్లు, ప్రతి సవాళ్లతో కాలం గడిపేయవచ్చు. అనుయాయులను గెలిపించుకునేందుకు ఆరాటపడం తప్ప మరోటి ఉండదు. మొన్నటికి మొన్న తెలంగాణలో గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల సందడి ముగిసింది. ఇప్పుడు మున్సిపల ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ పార్టీల్లో హడావిడి జోరందుకుంది. పార్టీ పరంగానే ఎన్నికలు జరగనున్న కారణంగా అధికార, విపక్ష పార్టీలు రాజకీయంగా పట్టు సాధించాలంటే మున్సిపాలిటీల్లో పదవులను గెల్చుకోవాల్సి ఉంటుంది. తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టడం, గెలిపించుకోవడం కోసం గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. దీంతో పట్టణాలు, గ్రేటర్ హైదరాబాద్ ఇప్పుడు రాజకీయ రణక్షేత్రాలు కానున్నాయి. మొత్తంగా మున్సిపల్ పోరు మొదలైంది. తాజాగా ఎన్నికల కమిషన్ మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. మంగళవారం సాయంత్రం నుంచే కోడ్ అమల్లోకి వచ్చింది. బుధవారం నుంచి నామినేషన్ల ఘట్టం మొదలయ్యింది. పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయడంతోపాటు ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధమైంది. మొత్తంగా పంచాయితీ తరవాత ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల ప్రక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈనెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం అయ్యింది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగా ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో 53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు. షెడ్యూల్ విడుదలతో పార్టీలు తమ అభ్యర్థులను గెలిపించుకొని పట్టణాలపై పట్టు సాధించేందుకు ఆయా పార్టీలు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. షెడ్యూల్ రావడంతో తమ ప్రయత్నాల్లో అభ్యర్థులు తలమునకల య్యారు. సాధారణంగా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత మాత్రమే అభ్యర్థులు ఖర్చుకు మొగ్గ చూపుతారు. పురపోరులో పాల్గొనదల్చిన అభ్యర్థులు ఇప్పటికే భారీగా ఖర్చు పెట్టారు. ఇప్పుడు నోటిఫికేషన్ రావడంతో మళ్లీ ఖర్చులకు తెరలేవనున్నది. ఇదిలా ఉంటే పట్టు నిరూపించుకోవాలని ప్రధాన పార్టీలు తహతహ లాడుతున్నాయి. పార్టీ గుర్తింపు ఎన్నికలే అయినా తమ అభ్యర్థులను గెలిపించు కునేందుకు ప్రయత్నాలు అప్పుడే మొదలు పెట్టాయి. ఇకపోతే రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను ప్రకటించడంతో నామినేషన్ల పర్వం కూడా మొదలయ్యింది. ఒకే రోజు పోలింగ్, ఓట్ల లెక్కింపు, అదే రోజు ఫలితాల వెల్లడి చేపట్టబోతున్నారు. పట్టణాలు, వార్డుల్లో మళ్లీ దావత్‌ల జోరు అందుకోనుంది. ఎన్నికల్లో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు కాంగ్రెస్ పార్టీ తన చేతులో ఉన్న అధికారాన్ని అడ్డంగా వాడుకుంటుం డటంపై బిఆర్ఎస్, బిజెపిల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో పోటీ చేయాలనుకొనే ఆశావహులు మద్దతు కూడగట్టు కునేందుకు ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించారు. తమ వర్గాలు, గ్రూపులను పోగేసుకోవడంతో పాటు తమ ప్రాతినిధ్యాన్ని బలపర్చాలని ముఖ్య కార్యకర్తలు, అనుచరులను కోరుతున్నారు. రిజర్వేషన్లు ఖరారు కావడంతో కొందరు అభ్యర్థులు తమ భార్యలను రంగంలోకి దింపే ప్రయత్నాలు చేస్తున్నారు. ఆయా పార్టీల పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులను ప్రసన్నం చేసుకొని ఎలాగైనా పోటీలో నిలిచేందుకు యత్నిస్తున్నారు. ఓటర్లను కూడా ప్రసన్నం చేసుకొనే పనిలో పడ్డారు. అభ్యర్థులకు కేవలం రెండు వారాలు మాత్రమే ప్రచారానికి సమయం దొరుకుతోంది. ఒకింత మంచిదే అయినప్పటికీ ఎన్నికల ఖర్చు తడిసి మోపెడు అవుతుందనే బాధ కూడా అభ్యర్థుల్లో ఉంది. మొత్తంగా పట్టణాల్లో హడావిడి కొనసాగుతోంది.

# హెచ్-1బీ వీసాల దుర్వినియోగం

### విచారణకు దిగిన టెక్సాస్

హెచ్–1బీ వీసాల దుర్వినియోగం ఆరోపణలపై టెక్సాస్ చర్యలు చేపట్టింది. స్థానికంగా ఉన్న కొన్ని సంస్థలను లక్ష్యంగా చేసుకొని దర్యాప్తు మొదలుపెట్టింది. ఈ మేరకు టెక్సాస్ ఆఫీస్ ఆఫ్ అటార్నీ జనరల్ తాజాగా ఓ ప్రకటనను విడుదల చేసింది. ఉత్తర టెక్సాస్‌కు చెందిన మూడు సంస్థలకు సివిల్ ఇన్వెస్టిగేషన్ డిమాండ్స్ జారీ చేసినట్లు అటార్నీ జనరల్ కెన్ పాక్స్‌టన్ ఆ ప్రకటనలో వెల్లడించారు. దీంతో ఆ కంపెనీలు తమ వ్యాపార కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, నియామక విధానాలకు సంబంధించిన పత్రాలను తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ కంపెనీలు 'ఘోస్ట్' సంస్థలను సృష్టించి హెచ్–1బీ వీసాలను పొందేందుకు మోసపూరిత విధానాలను అనుసరించి ఉంటారని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. అయితే, ఆ కంపెనీలు ఏంటనే వివరాలను మాత్రం అటార్నీ జనరల్ కార్యాలయం వెల్లడించలేదు. హెచ్–1బీ వీసా కార్యక్రమం దుర్వినియోగంపై పెద్దఎత్తున ఆందోళనలు వ్యక్తమవుతోన్న వేళ.. టెక్సాస్ ఈ దర్యాప్తు చేపట్టడం స్థానికంగా ప్రాధాన్యం సంతరించు కుంది. ఇప్పటికే కొత్త హెచ్–1బీ వీసా దరఖాస్తులను తక్షణం నిలిపివేయాలని టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంస్థలు, విశ్వవిద్యాలయాలకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. హెచ్–1బీ వీసాల జారీ దుర్వినియోగం అవుతోందని, స్థానిక ఉద్యోగాలు అమెరికన్ కార్మికులకే చెందాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రెగ్ అబాట్ ప్రకటించారు. 2027 మే 31 వరకు ఈ నిర్ణయం అమలులో ఉంటుందన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

### బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు సిట్ నోటీసులు

### నేటి మధ్యాహ్నం విచారణ చేపడతామని వెల్లడి

ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత రాష్ట్ర సమితి అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. నందినగర్‌లోని ఆయన నివాసానికి వెళ్లి అందజేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణ చేస్తామని నోటీసుల్లో పేర్కొన్నారు. వయసు దృష్ట్యా పీఎస్‌కు రావాల్సిన అవసరం లేదని సిట్ పేర్కొంది. ఈ కేసులో ఇటీవల మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌తో పాటు మాజీ ఎంపీ సంతోష్‌రావును సిట్ విచారించిన విషయం తెలిసిందే. ప్రధానంగా ఇప్పటివరకు ఈ కేసుకు సంబంధించి మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ రావులను సిట్ విచారించిన విషయం తెలిసిందే. తాజాగా.. కేసీఆర్‌నూ విచారించాలని సిట్ నిర్ణయించింది. ఇందులో భాగంగానే విచారణ చేపట్టేందుకు సిట్ అధికారులు సన్నద్ధమైనట్టు సమాచారం. రెండేళ్లుగా సాగుతున్న ఫోన్ ట్యాపింగ్ కేసు తుది అంకానికి చేరుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే సిట్‌ను పూర్తిగా ప్రక్షాళన చేసి.. సీపీ సజ్జనార్ నేతృత్వంలో మార్పులు చేర్పులు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన పోలీస్ అధికారులను విచారించి, వారిని రిమాండ్‌కు తరలించారు. ఆ తరువాత ఫోన్ ట్యాపింగ్‌లో బాధ్యులుగా ఉన్నవారిని విచారించి వారి నుంచి వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ఈ కేసులో భాగంగా.. మాజీ ముఖ్యమంత్రిని సిట్ అధికారులు విచారించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అయితే కేసీఆర్ ఈ విచారణకు హాజరవుతారా? లేదా? అనేది ఉత్కంఠగా మారింది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com